UNIVERSAL
LIBRARY
OU_204514
UNIVERSAL
LIBRARY

T81.6/L19A G.T 251
లక్ష్మీనరసింహాచార్య
అచ్చ తెనుగు కుబ్జా కృష్ణవిలాసము

**OSMANIA UNIVERSITY LIBRARY**

Call No. T81.6/L19A Accession No. G.T 251

Author లక్ష్మీనరసింహాచార్య

Title అచ్చ తెనుగు కుబ్జా కృష్ణ విలాసము

This book should be returned on or before the date last marked below.

శ్రీమతేరామానుజాయనమః

# అచ్చతెనుఁగు కుబ్జాకృష్ణవిలాసము,

## తృతీయాశ్వాస పద్యకావ్యము

గ్రంథకర్తలు
నల్లంతిఘళ్ చక్రవర్తుల
ఠంయాల లక్ష్మీనృసింహాచార్యులవారు

31·6
19 A

ప్రకాశకులు
కటకం నరసయ్యా, వీరన్నగార్లు

కాపీరైటు] [దీనివెల రు ౧

శ్రీమతేరామానుజాయనమః

# (అచ్చ తెనుఁగు కుబ్జాకృష్ణవిలాసము)

(మూఁడాశ్వాసముల ప్రబంధము)

గ్రంథకర్తలు

నల్లంతిఘళ్ చక్రవర్తుల తంయూరు లక్ష్మీనృసింహాచార్యులు.

ప్రకాశకులు

అ

జ్ఞాతా

సనేంద్రలోకః

సుమహార్హ్యతోక్ష్మాం ప్రాప్య

స్వశ్రీకుబ్జాచి స్వహారాంఘ్రి

యుగ్మకజభృంగుళ్ నారసింహాఖ్య

వైశ్య బ్జుంహుస్మక్షేపియా

హార్యయుహంప్రఖ్యాతాధినస్మై

సాగరుళ్ కుబ్జాకృష్ణ

విలాసము దృష్ట్వా

పడగా గూర్చెం

చిరిత్వ్య

స్తుతిన్

శ్రీ

మొదటి కూర్పు కాపీలు 1000

రాజమండ్రి

౧౯౩౨

కాపీరైటు ] [ వెల రు ౧

శ్రీ గద్దెపల్లి లక్ష్మణస్వామి నాయుడుగారి

రాజమహేంద్రి సరస్వతీ పవర్ ప్రెస్ వారిచే

ముద్రింపఁబడియె. 7085- 1933.



నల్లంతిఘళ్ చక్రవర్తుల
తంయాల లక్ష్మీనృసింహాచార్యులవారు
గ్రంథకర్త.

# తొలి పలుకు

అభినవరూపశేఖరులారా!

ఈ ప్రబంధమిప్పటి కిరువదైదు వత్సరముల క్రిందటనే నెరవేరెను. కావ్యరచన కిదియే నూతనప్రవృత్త్యగుటచే, (ప్రమాదోధీమతామపి) యను న్యాయానుసారము, ప్రమాదములుండు ననుసంశయంబున ప్రచురింప నిచ్చబొడమకుండెను. క్రమక్రమముగా ఇంక కొన్ని గ్రంథములు విరచింపగలిగినందులకు మిత్రులెందరో యీ గ్రంథముద్రణకై ప్రోత్సాహమొనరించిరి. సవరింపులు కానందున గ్రంథముద్రాణానుకూల ద్రవ్యాభావంబున కాలవిళంబమయ్యెను. నా కాలంబున పండితపుంగవులీ పొత్తమును వీక్షించి ముద్రణప్రయత్న ప్రోత్సాహమొనరించిరి. వారి వాగ్రమ తప్పనిదై అట్టి తరుణంబుననే ముద్రణద్రవ్యం బొసంగెదమని కటకం నృసింహ వీరనశెట్టులు, నాగ్దానమొసర్చిరికాని నాగృహపరిస్థితులచే వత్సరద్వయకాలంబతీతమైనది. అది మొదలీవరకు మరలి కావ్యమును ముద్రణస్థితిలోనికిఁ దెచ్చి ముద్రింపగలిగితిమి.

ముద్రణసమయమున మేము స్థానాంతరస్థితులమగుటచే సవరణ బహుళమైనను ముద్రణస్ఖాలిత్యము లుండునగాన పాఠకులు యథామతిగ సంప్రతించు కొనప్రార్థితులు.

ఇట్లు విన్నవించునది
గ్రంథకర్త, నివాసస్థానము
ఓరుఁగల్లు.

# పీ ఠి క

శ్లో॥ అపారేకావ్యసంసారే । కవిరేకః ప్రజాపతిః ।
యథాస్మై రోచతే విశ్వం । తథేదంపరికల్ప్యతే ॥

రసికవతంసులారా,

కావ్యప్రపంచము నిరవధికమైనది. కవి తనమనశ్శక్తి ననుసరించి కవితాశిల్పకళ నుపదేశించును. కవీంద్రుఁడు తన మనోరథము ననుసరించి విధాతవలెఁ గావ్యప్రపంచము నిర్మించును. కవులకల్పనాశక్తి ప్రతిభాతరంగముల నూగులాడుచుండును.

శ్లో॥ శృంగారీ చేత్కవిః కావ్యే । జాతం రసమయంజగత్ ।
సచేత్కవిర్వీతరాగో । నీరసంవ్యక్తమేనతత్ ॥

కవి శృంగారరస పరతంత్రుఁడైన కావ్యములుగూడ శృంగార స్రవంతి నవగాహన మొనర్చుచుండును. కవి విరాగియైనచోఁ గావ్యములుగూడ నీరసముగా నుండును. నీరసముగా నుండు కావ్యములు సహృదయహృదయరంజకములు కానేరవు. చమత్కృతిరహితములగు కావ్యములు తృణపురుషసదృశములు.

పాఠకులకు హృదయానందము నొసంగి నీతిని బోధించునవియే యుత్తమకావ్యములు. ఏ విధముగ నైనను సుకుమారమతులకు నీతిని బోధించుటయే కావ్యరచనా ప్రయోజనము.

దృశ్యములనియు, శ్రవ్యములనియు, కావ్యములు రెండువిధములు. నటకులచేత రంగస్థలమునందు ప్రదర్శింపఁదగినవి దృశ్యములు. వినఁదగినవై ప్రదర్శనానర్హములై వెలయు పురాణములు, ప్రబంధములు, శ్రవ్యకావ్యములు ఇవి పండితుల పాండితీచాతురికి నికషోపలములు. అష్టాదశవర్ణనా సహితములగు కావ్యములు మహాకావ్యకక్ష్య నధిరోహించును.

ఆంధ్రభాషాయోషకు భాషాంతరీకరణమున నిరుపమానసామ
ర్థ్యము గలిగిన కవిత్రయము పెట్టినదే యాదిభిక్ష. ప్రబంధపరమేశ్వ
రబిరుదంబు ధరించిన ఎఱ్ఱాప్రెగ్గడవంటి కవు లనేకు లదిమొదలుకొని
తమ కవితాకన్యకకు ప్రబంధడోలికలఁ గూడా నయ్యాలలూపుటకై
గల చూపసాగిరి. కూచిమంచి తిమ్మకవి మొదలగు కవీంద్రులు మిశ్ర
ప్రబంధములనే గాక యచ్చతెనుఁగు ప్రబంధముల సహితము రచించి
యశశ్శాలురైరి. పురాతన కవి తిలకుల యాశీర్వాదమే, వారిదయా
రసమే, యధునాతన కవిశేఖరుల కాలంబనము; ఆంధ్రభాషాలలా
మకు జీవగఱ్ఱ.

మిశ్రబంధరచనకన్న, నచ్చతెనుగు పలుకుబడులచే చిత్రిత
మగు కావ్యరచన, మిక్కిలి కష్టము. కావుననే నంతర్వాణీంద్రులకది
సరస్వతీ పీఠము.

## గ్రంథకర్తృ ప్రశంస.

అచ్చతెలుఁగు ప్రబంధమగు నీకుబ్జాకృష్ణవిలాసమును రచించిన
కవినాథులు శ్రీమాన్ స్నల్లింతిఘుల్ చక్రవర్తుల, తంయ్యాల, లక్ష్మీ
నృసింహాచార్యులవారు, వీరికి, తంయ్యాలయని, బిరుదనామము. వీరి
నివాసము, వరంగల్లు. గోత్రము, హారితసగోత్రము. జనకుఁడు రంగా
చార్యులవారు. వీరు వేల్పుగొండ లక్ష్మీనృశింహస్వామి కరుణాకటాక్ష
లబ్ధవాగ్విభవానుభావులు, ఆంధ్రభాషాప్రవీణులు, చతుర్విధకవితా
ప్రబంధరచనా నిర్మాణధురీణులు. ఈ విషయమంతయు నాశ్వాసాంత
గద్యవలన స్ఫుటమగుచున్నది. వీరీ యచ్చతెనుఁగు ప్రబంధమునే కాక
నిరోష్ట్యాద్యేతర గ్రంథములనుగూడా కొన్ని రచించిరి. వీరి కవితా
శైలి సులభశైలి. పండిత పామరజనమున కానంద మొసఁచుఁను. పురా
తనకవీశ్వరుల పోకడలు వీరి గ్రంథంబున గన్పించుచున్నవి.

ఈ కుబ్జాకృష్ణవిలాసమునందలి ద్వితీయాశ్వాసము నందలి వర్ణనాంశములు, తృతీయాశ్వాసము నందలి కూర్మబంధము, మర్దళబంధము, ఖడ్గబంధము, మొదలగు బంధవిశేషములును, గర్భితమైన చతుర్విధకందములును, కందగర్భ చంపకమాలావృత్తము మున్నగు వృత్తవిశేషములును వీరి పాండితీవైభవమును జాటుచున్నది.

(కుబ్జా వృత్తాంతము)

మధురాపట్టనమును నుగ్రసేనుడు పరిపాలించు చుండెను. ఆతని పెద్దకొమారుడు కంసుడు. అతనికి నూడిగముసేయు దాసి కమల. దీనిభర్త కోమలుడు. ఈ దంపతులు సంతానములేక తపోవనంబున నున్న గర్గమహర్షి చెంతకుం జని, యాతనివలన తనకొక కుమార్తెగలుగు ననియు, శ్రీకృష్ణుడు వరించుననియు, విని సంతసించి తిరిగి గృహంబునకు జనుదెంచి యంతం గొన్ని దినంబులకుం గమలగర్భవతియై సుముహూర్తమున నొకకూతును గనెను. ఆబాలికామణిపేరు కుబ్జా.

(కుబ్జా పూర్వ వృత్తాంతము)

కుబ్జా మూన్వంకలు గల శరీరముకలది, ఈ బాలిక పూర్వజన్మమున, రావణుని చెల్లెలగు శూర్పణఖ. శూర్పణఖ పంచవటియందు శ్రీరామచంద్రుని మోహించి తనను వరింపుమని యనేకవిధంబుల వేడుకొనెను. కాని యప్పుడాతం డంగీకరింపలేదు.

శూర్పణఖ పతివ్రతాలలామయగు సీతాదేవిని మ్రింగబోవంగా లక్ష్మణుడు, శూర్పణఖ ముక్కు చెవులు ఖండించెను. అంతశూర్పణఖ విచారపడి, దుఃఖించుచు రావణుని చెంతకుం జని, తనవృత్తాంతమును, విన్నవించి, జానకీసౌందర్యముల వర్ణించి. వైదేహియందు, దశముఖుని కనురాగము కల్పించి తాను తపంబున కేగెను.

పుష్కరతీర్థమున శూర్పణఖ పదివేల వత్సరములు, శివునిగూర్చి ఘోరతపం బొనరించెను. ఈమె తపంబునకు మెచ్చి, శివుడు

ప్రత్యక్షమయ్యెను. శూర్పణఖ లోకాభిరాముఁడగు శ్రీరామమూర్తిని నాకు భర్తగా నొసంగుమని వరం బడిగెను.

శివుండా యువతినిజూచి, శూర్పణఖా, ద్వాపరాంతంబున నీ రాముఁడే కృష్ణుఁడుగా నవతరించి నిన్ను చేపట్టగలఁడు. విచారపడకుమని వరంబిచ్చి అంతర్హితుఁడయ్యెను. ఇది కుబ్జాపూర్వవృత్తాంతము.

ఆ కారణముననే శ్రీరాముని యవతారమగు శ్రీకృష్ణుఁడు, మధురాపట్టణమున దేవకీవసుదేవులకు, జన్మించి, యశోదాదేవి ప్రేమ సర్వస్వమై, మనోహరములగు లీలలచే, నా బాలగోపాలము నానందాబ్ధిలోమునుఁగ జేసెను.

ఒకనాఁడు కుబ్జ కంసునికి సుగంధద్రవ్యములు తీసుకొని వెళ్లుచుండెను. అప్పుడే రాజమార్గంబున కంసునిచే నాహూయమానుండై శ్రీకృష్ణుఁ డక్రూరసహితుండై గోకులమునుండి విచ్చేయుచుండెను. కుబ్జ తన యపాంగప్రసారమును కృష్ణునిపై బఱపె నాతనిని పరిమళద్రవ్యముల గైకొనుమనెను. అతఁడు గ్రహించెను. శ్రీకృష్ణుఁడు, మువ్వంకలుగల కుబ్జయొడలు, చక్కఁగ నొత్తదలంచి, తత్పదంబులమీఁద తన పదంబులనునిచి హస్తాంగుళిద్వయమాత్రమా యబల సముద్ధరించి నిడి మీఁదికి లేవనెత్తగా కుబ్జ వక్రత్వము వీడి సుందరమూర్తియై నిలిచెను. కుబ్జకు కృష్ణునిపై మోహమది మొదలతిశయించెను. గృహమునకు వచ్చి విరాళిగొని మదనబాధ సహింపజాలక పద్మినియను దూతికను కృష్ణునిచెంతకు బంపించెను. కృష్ణుఁడే తెంచి, కుబ్జమనోరథము తీర్చెను. ఇది యీ గ్రంథమందలి కథ.

## కవితాశైలి.

ఈ కుబ్జాకృష్ణవిలాసము భగవద్భక్తుఁడగు బమ్మెరపోతరాజుచే రచియింపబడిన భాగవతము నందును, గర్గభాగవతమునందును గలదు. పదిపద్యములతో పై గ్రంథములయందు నుడువఁబడిన, యీ కథ, యీ

ప్రబంధమునందు మూఁడాశ్వాసములలో ముచ్చటగా నభివర్ణింపఁబడినది.

కమలాకోమలులు, గర్గమహర్షి చెంతకు జని, తనపూర్వవృత్తాంతము, నడిగి తెలుసుకొను సందర్భమున, కుబ్జాకృష్ణులపూర్వవృత్తాంతమును, మధురములగు కృష్ణలీలలను వర్ణించుటజూడ గ్రంథకర్తృసమయోచితకల్పనా చాతుర్యము వ్యక్తమగుచున్నది.

మఱియు నాయాసందర్భములందు దశావతారములను, సుకుమారపద గుంభనముచే నుతించుటయు, మూలగ్రంథములలో లేని దూతికాకల్పనము గల్పించుటయు, నాలోచింపఁ బెవిషయమునే ధృవపఱచుచున్నది.

కవితాశైలి పండితపామరహృదయంగమమై కవియొక్క రచనానైపుణ్యమును, భావగంభీరతను, బోధించుచున్నది. ప్రాచీనకవితల్లజులత్రోవ ననుసరించి యిందు పురవర్ణనము, స్త్రీవర్ణనము, వనవిహారము, జలక్రీడ, మన్మథోపాలంభనాది వర్ణనములు, సరసులహృదయమును నాకర్షించునటుల రచింపఁబడినవి.

ఇందలి రసము, శృంగారరసము, అది కుబ్జామనోగతరత్యుపాధకమై గోపీలోలుఁడగు శ్రీకృష్ణుని యాలంబనము గలిగి కుబ్జాకటాక్షాద్యను భావసమ్మిళితమై జాత్సుక్యాది వ్యభిచారి భావపరిపోషితమై వనవిహారాద్యుద్దీపన విభావసముజ్జృంభితమై సమగ్రముగ నిందు సాధింపఁబడినది.

ఇట్టి యత్యుత్తమమగు యచ్చతెనుఁగు ప్రబంధమును రచించిన గ్రంథకర్తృ కవితా ప్రాశస్త్యము దెలియుటకై, మచ్చునకొకటి రెండుదాహరణము లొసంగెద.

క. చెందొవలఁ దూఱుకన్నులు
కెందమ్ములఁ గ్రేణిసేయు కేరెడడుగులున్

చందురు బురణించెడు మో
మందముగల చెలినిజూడ ౹ నబ్బురమయ్యెన్.

క. విండ్లాబొమ్మలు తమ్ముల
తూండ్లా కేల్ దోయి మిసిమి ౹ తోరంబగు పూ
చెండ్లా గుబ్బలు మొత్తని
దిండ్లాలలి పిరుదులలరు ౹ తెలివగు దలపన్.

తే. గీ. చెలువలిగ్గిరు పువ్వుల ౹ చెండులాడు
తరినొకటి నొక్కరిపైట ౹ దవిలిజిక్కు
మూడుపాలిండ్లు గలిగిన ౹ ముగుదయనుచు
పొలతులందరు నవ్విరి ౹ పొలుపులెసగ.

క. డాలాపిక్కలు క్రొంబన
డాలా కెమ్మోవి ౹ తమ్మిడాలాయుస్గుల్
డాలాచూడ్కులు నునసవ
రాలాజడతీవి బొంగ ౹ రాలా చన్నుల్.

ఈ విధము రసవంతముగ, నీప్రబంధమును రచియించిరి. మరియు నిందలి (73) పేజీయందలి, గద్య, ప్రాచీనులగు, నచ్చతెనుఁగు ప్రబంధకర్తల, ధోరణి నతిశయించు చున్నదా యను విభ్రాంతిని, పాఠకులకుఁ గల్గించుచు, గమ్మెచ్చున దీసినబల సుకుమారములగు నచ్చతెనుఁగు జానుపలుకుఁ బడుఁగుబాళించుచు, మనోరంజకమై యొప్పారుచున్నది. ఇటులే (100) వ పేజీయందు వచనరచనయు, (109) వ పేజీయందలి దండకము, కుడియెడమగా దీని ననుకరించు చున్నవి.

ఈ కాలమున నచ్చతెనుఁగు ప్రబంధముల రచించువారలే యరిదిగా గన్పట్టెడిని, అందున నీ యాచార్యులవారు మిక్కిలి శ్రమపడి ఇట్టి యుత్తమగ్రంథమును, నచ్చతెనుఁగున రచించి, యాంధ్రభా

షానధూటీ పాదపద్మముల నొక సువర్ణాభరణము, నొసంగి యమూల్యసేవఁజేసి సందులకాంధ్రమహాజనుల కెల్లరకు శ్లాఘనీయులు. వేల్పుగొండయందు భక్తుల నుద్ధరించుటకై, యవతరించిన లక్ష్మీనృసింహస్వామి, వీరి కాయురారోగ్యైశ్వర్యముల నొసంగి, వీరికి గ్రంధరచనాకౌశలమును, నిత్యాభివృద్ధిగా నొనర్చుగాత.

28-11-32
సంస్కృతవిద్యాశాల
ఓరుగల్లు

ఇట్లు
బుధజనవిధేయుడు
విద్వాన్ ముదిగొండ వీరేశలింగశాస్త్రి

# పీఠిక

(దాతృ ప్రశంసా)

క. శ్రీకినికాపురమై వి
ప్రాకలితంబై యనేక ♦ హరిహరభవన
స్తోకంబై సంతతశుచి
కాకరమై యోరుగల్లు ♦ హావణించె భువిన్.

గీ. సరగను ప్రతాపరుద్రభూ ♦ జాని భుజబ
లావనత నొందియుండు మ ♦ హాప్రశస్త
సంపదల కాలవాలమై ♦ సంస్మరింప
దిట్టయైయున్న యోరుఁగ ♦ ల్పట్టణంబు.

గీ. వైశ్యకులమణులు కటకంపు ♦ వంశము క్త
లఖిల సద్గుణవేదు ల ♦ త్యంతసుఖులు
గొంటకులగోత్రు లీశ్వర ♦ కోమలారు
ణాంఘ్రిసంస్మరులయ్యు పెం ♦ పందిరచట.

ఉ. ఆ పరమాన్వయంబున మ ♦ హాంబుధిగన్న సుధాంశుపోలికన్
పాపము తాపదైన్యముల ♦ బాపినకల్పక చంద్రగంగలన్
రూపునుమాపి సజ్జనుల ♦ రూఢివదార్వ్యల సంతసింపుచున్
జూపడె ధర్మమూర్తియయి ♦ జొక్కనుబాలయసెట్టి యొక్కఁడున్.

ఉ. బాలయసెట్టి ధర్మనయ ♦ భావముల న్వెలుగొంది నొక్క క
న్యాలలితాంగి బెండ్లియయి ♦ న్యాయముదప్పక పుత్రరత్నమున్
దాలిమితోడఁ గాంచెలలి ♦ తంబుగ వీరనసెట్టిపేరునన్
గ్రాలిచరించె బేరములఁ ♦ గాదిలినేసి యశంబుజొప్పడన్.

క. రతికినిసమమై శ్రీ భా
రతిపతుల గుణాదికముల ♦ రంజిలి భువి సం
స్మృతిఁగల్గి యల్లమాంబను
హితమతితో బెండ్లియాడె ♦ హితులు బొగడఁగన్.

సీ. ఆవీరసశ్రేష్ఠి ♦ యాత్మపత్నినిఁ గూడి
పుణ్యావగ క్షేత్ర ♦ ములనుఁ దిరిగి
సత్యవాఙ్నియతులఁ ♦ జాలబేరము లాడి
పిన్నపెద్దలలోన ♦ పేరువడసి
దశరధ నృపువలె ♦ తనయుల నల్వుర
గనియెను పెద్ద వెం ♦ కన్న యనఁగ
చిన్నవెంకన్న నా ♦ చెలఁగి మంగయయన
తుదకు శివ్వయ యనఁ ♦ దుల్లఁదూగి

గీ. రతులవిభవ సుభోగభా ♦ గ్యముల నెల్ల
ననుభవింపుచు మిక్కిలి ♦ యార్యసభల
త్యాగరాగవిరాగ సం ♦ యోగభోగ
ములకు తావలమైరి స ♦ మ్మానముఁ గలుఁగ.

గీ. పెద్ద వెంకయ్యశెట్టి తా ♦ ముద్దియ నొక
రితను పెండ్లాడి గేస్తుబా ♦ డి తొలఁగకను
ధర్మముల ధనము వ్రయపెట్టి ♦ ధరణివెలసె
సంతతులనిల్పె నేలపై ♦ సంతుకొరకు.

వ. అందు చిన్నవెంకయ్యశెట్టి తెరంగు వినుపించెద.

సీ. ఆయతభోగ భా ♦ గ్యములకు బేరుతో
సాటిరే యనుచుండ ♦ సాగెనెవఁడు
అడ్డిబేరము లంచు ♦ నన్నిదిక్కుల కెల్ల
దనపేర సాగించి ♦ దనరె నెవఁడు
ఆర్జించు ద్రవ్యమం ♦ దర్ధభాగము దీసి
యర్థిసంతృప్తికై ♦ యునిపె నెవఁడు
తనయిల్లు దామర ♦ దంపమై ధనముల
జట్టాలఁదమ్ముల ♦ దనిపె నెవఁడు

గీ. వదలకీశ్వర భక్తితో ♦ వరలె నెవఁడు
అట్టి వెంకయ్యసెట్టి గు ♦ ణాఢ్యు డయ్యె
వెలసె యూరఁగలున సిరుల్ ♦ విఱ్ఱవీఁగ
నొక్కకొమరితతోడ దా ♦ నుల్ల సిల్లె.

క. ఆనాగరికుడు మగసం
తానములే కునికి సప్త ♦ ధర్మసుతులపై
పూనిక సేయుచు ♦ తమ్ముని
సూనుని వీరననుఁగొనియె ♦ సూనుని గాఁగన్.

సీ. అగ్రిజునాజ్ఞచే ♦ నల్లారు ముద్దుగా
కార్యక్రమంబు మం ♦ గయ నడుచుచు
సత్యంబుఁ దప్పక ♦ సాగినబేరముల్
జరుపుచు ధర్మవ ♦ ర్జనము లేక
నార్జించు ద్రవ్యంబు ♦ లాఱుభాగములుఁగా
పంచి వెచ్చించుచు ♦ వరమవిధిని
పెద్దలఁబొడగన్న ♦ భృత్యుని కైవడి
వినయవిధేయత ♦ విధిగ నడిపి

గీ. సిద్ధముగుకీర్తి నలుదెస ♦ సీమలందు
వ్యాపకంబునుఁ గావించి ♦ వర్ణసముచి
తాంగనను పెండ్లియాడె ర ♦ త్యాంగనాశ
దృశవిలాసిని వెంకమ ♦ స్థిరమతిని.

వ. అట్టి సతీలలామంబు.

ఉ. పీడదుభర్తపై బగితి ♦ విన్న దనంబుగ మాటలాడ మా
టాడదు పెద్దలంగని జో ♦ హారులు సల్పకయున్న వారితో
గూడదు పేదసాదులకు ♦ కోరిక లిచ్చుచునన్న పూర్ణమై
యాడదు యెగ్గుమాటలుప ♦ రాథఽముకై మదితృష్ణలేక తా.

గీ. అట్టిసతియందు మంగయ ♦ సెట్టి సకల
సుగుణగణఖను లిరువురి ♦ సుదఁతిదుగను
గనియె పరమేశు పాదపం ♦ కజ మరంద
బిందుసందోహపాన మి ♦ ళిందు డగుచు.

క. నరసింహసెట్టి మదిసం
బరముం బెంపొంద కటక ♦ వంశజలధికిన్
పరమవిలక్షణకౌస్తుభ
ము రహించెడు వరుస జన్మ ♦ మును జెందెభువిన్.

క. ఆ వెనుక వీరనార్యుఁడు
భావిఫలప్రాప్తి కందె ♦ భవము కళావి
ర్భావముఁగ పెద్దతండ్రికి
శావిరి దత్తకుడునయ్యె ♦ వచ్చెను పిదపన్.

క. ఆయిరువురేక పక్షిగ
పాయక బేరంబులాడి ♦ బహువిధ ధర్మ
స్థాయికులై కనికరమును
దాయలయెడ నైనఁజూపి ♦ దర్పించిరి తగన్.

సీ. సిరులలరఁగ నర ♦ సింహసెట్టియు వీర
సెట్టియుదారభా ♦ సిత ఘనముల
భూవసతుల నెల్ల ♦ బొందించి వర్తక
శాలల తనపేర ♦ సంస్కరించి
జలదానమున తృప్తి ♦ జరుగు యాతాయాత
జనుల కటంచుపై ♦ త్తనముఁ గదుర
స్థాపించి ధర్మముల్ ♦ జరుపుచు హరికథా
శ్రవణ నైపుణముల ♦ సంస్మరించి

గీ. మరియనేకధనీక శ ♦ ర్మదముఁ గలుగ
ద్రవ్యమార్జన జేసి ♦ విద్యావిశేష
మున గడించి సమగ్ర స ♦ మున్నతాతి
శయయశోభాగ్య భోగ్య వి ♦ స్తారములుఁగ.

మ. వలనున్మిక్కిలి కీర్తినిండ కటకం ♦ వంశాబ్ధిరాకాబ్జులై
నలసద్వీరనృసింహ సెట్టులు మముం ♦ నల్లంతిఘల్ చక్రవ
ర్తుల తంయాలమహాన్వయోద్భవుల దో ♦ డ్తోబిల్చి తోడ్తెచ్చి రా
గిలుకావ్యంబున గల్గుప్రేమనను ల ♦ క్ష్మీనారసింహార్యులన్.

క. మీకవితా కన్యాకు
బ్జాకృష్ణవిలాస మచ్చు ♦ పడఁగా ధనమున్
జేకొనుడిచ్చెదనని మఱి
వాక్రుచ్చి యశో విభూతి ♦ వర్ధిల్లగ భువిన్.

గీ. సంతసించి నేను ♦ సంతత శుభదాయ
కావ్య మచ్చునకును ♦ కావలయు ధ
నమును గొంచుకొని వి ♦ ధంబుగ ముద్రించ
గలిగితిని మనోజ్ఞ ♦ కమున సతము.

## దాతృప్రశంసలో

| పుట. | ప. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|
| ౧ | ౨ | భవన | భవనా |
| ౩ | ౮ | జుట్టాలనమ్ముల | నమ్ముల జుట్టాల |
| ౫ | ౪ | తన | తమ |
| ౫ | ౧౬ | ప్రేమనను | ప్రేమగను |
| ౫ | ౨౦ | వాక్రుచ్చి | వాక్రుచ్చి |
| ౫ | ౨౩ | ధంబుగ | ధముగను |

## ప్రథమాశ్వాసములో

| పు. | ప. | పం. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|---|
| ౫ | ౨౩ | [illegible] | లచ్చికిసరుదు | లచ్చికినిసరుదు |
| ౧౨ | ౪౭ | ౭ | మెలు | మేలు |
| ౧౩ | ౫౩ | ౧౨ | పరియంకము | పరియంకము |
| | | | సతముం | సతము |
| ,, | ౫౭ | ౨౬ | కతఁ | కతనీ |
| ౧౫ | ౬౬ | ౨౧-౨౨-౨౩ | కాండృ | కాండ్రు |
| ౧౬ | ౬౮ | ౧౪ | నేటితెడి | నేటితేడి |
| ,, | ౭౦ | ౨౦ | మన్నిమా | మన్నియ్యుమా |
| ౧౮ | ౭౭ | ౨ | రించగఁ | రింపగఁ |

| | | | | |
|---|---|---|---|---|
| ౧౯ | ౮౫ | ౧౩ | కాంచనసౌరు లొప్పు | కాంచనముల నొప్పు |
| ౨౧ | ౮౯ | ౪ | రించగ | రింపగ |
| ౨౨ | ౯౫ | ౮ | కాండృ | కాంద్రు |
| ,, | ౯౪ | ౧౬ | విస్రుష్టు | విసృష్టు |
| ,, | | ౨౧ | కాండృ | కాండ్రు |
| ౨౩ | ౯౭ | ౧౨ | స తమి | సతమి |
| ౨౪ | ౧౦౧ | ౫ | నాలు | యాలు |
| ,, | ౧౦౪ | ౧౪ | మొలిక | ఎలుక |
| ,, | | ౧౯ | కోల్బుల్లే | కోల్బులుల్లో |
| ,, | | ౨౫ | బోడు | జోడు |
| ౨౬ | ౧౧౪ | ౨౨ | మాకును మెఱుంగగు నాయనియొ | మాకనయ మోయని యి స్థిరము |
| ౩౦ | ౧౩౨ | ౧౦ | రాయునికి | రాయినికి |
| ౩౧ | ౧౩౬ | ౪ | ఆని | అని |
| ౩౨ | ౧౪౨ | ౭ | మనసీనేక | మననసేక |
| ౩౪ | ౧౫౫ | ౧౦ | అకూౄరు | అక్రూరు |
| ౩౯ | ౧౭౮ | ౨౩ | గావె | గావే |
| ౪౦ | ౧౮౨ | ౧౫ | ప్రమాకు | ప్రమాను |
| ౫౩ | ౨౪౩ | ౪ | వారీ | వార |
| | ౨౪౪ | ౮ | చిత్తరము | బిత్తరము |

## ద్వితీయాశ్వాసములో

| ౮౫-౬ ౦-౬ ౨-౬ ౪ | | | ప్రథమా | ద్వితీయ |
|---|---|---|---|---|
| ౭౨ | ౭౯ | ౧౭ | వేరుల | వైరుల |
| ౭౬ | ౯౪ | ౨ | కొల్పునుడు | కొల్పునుండు |
| ౫౧ | ౧ ౨౪ | ౧౩ | మున్నల్ | మిన్నల్ |
| ,, | ౧౨౬ | ౨౪ | తెఱవాయు | తెఱవాయి |
| ,, | ,, | ౨౪ | మెల్లను | మేల్లడు |
| ౫౨ | ౧౩౧ | ౨౨-౨౩ | నెగ్గ | నెడ్డ |
| ౫౩ | ౧౩౭ | ౨౪ | చెక్క | చెక్కు |
| ౫౪ | ౧౩౫ | ౮ | గవాళింపు | గరాళింపు |
| ,, | ౧౪౨ | ౨౧ | వాకల | కైకడు |
| | | ౨౧ | వదలని | కదలని |
| ,, | ౧౪౩ | ౨౨ | మంచు | మించు |

## తృతీయాశ్వాసములో

| | | | | |
|---|---|---|---|---|
| ౫౭ | ౮ | ౩ | దొడ్డగా | దొడ్డగా |
| ,, | ,, | ౮ | బల్లి | బల్ల |
| ,, | ౬ | ౬ | చందవ | చెందొవ |
| ,, | ౭ | ౧౨ | మేన | మేలా |
| ,, | ౧౧ | ౨౪ | పద్యోద | పద్యోర |
| ,, | ,, | ౨౬ | నేమ | నేమి |

| | | | | |
|---|---|---|---|---|
| ౮౯ | ౧౯ | ౬ | దోది. | దోచి |
| ౯౧ | ౩౪ | ౧౯ | యట్టను | యిట్టను |
| ,, | ౩౫ | ౨౧ | మను | మాను |
| ౯౩ | ౪౧ | ౪ | నిలువ | నిలుప |
| ౯౮ | ౯౨ | ౨౩ | చేయ | చేయి |
| ౧౦౧ | ౧౦౩ | ౩ | పీత | పీడ |
| ,, | ౧౦౪ | ౧౬ | చదుగ | చెదుగ |
| ౧౦౨ | ౧౦౬ | ౫ | జిల్లేడదూదిచ | జిల్లేడుదూదిచే |
| ,, | ,, | ౧౮ | ద్రోచ్చిన | ద్రోబ్బిన |
| ,, | ,, | ౨౩ | నత్తం | నంత |
| ౧౦౭ | ౧౨౬ | ౨౧ | పదుకో | పదుకా |
| ౧౦౮ | ౧౨౮ | ౧౮ | తేలురున్ | తేరులున్ |
| ౧౦౯ | ౧౨౮ | ౨౫ | మెల్నాటి | మేల్నాటి |
| ౧౧౦ | ౧౩౧ | ౧౫ | గాక | గాగ |
| ౧౨౦ | ౧౫౫ | ౨౫ | దూలి | దూలిన |
| ౧౨౪ | ౧౭౨ | ౧౭ | నలరా | వలరా |
| ౧౨౭ | ౧౮౭ | ౯ | బాయు | చాయు |
| ౧౨౯ | ౧౯౪ | ౯ | మెల్నాడు | మేల్నాడు |

(శ్రీమతే రామానుజాయనమః)

(శ్రీలక్ష్మీనృసింహ పరబ్రహ్మణేనమః)

శ్రీ విష్వక్సేనాయనమః॥

# అచ్చతెనుఁగు కుబ్జాకృష్ణవిలాసము

(ప్రథమాశ్వాసము)

శ్రీలఁదొఱంగి జాలిమెయి ♦ జేజెలుకుయ్యిడ నాలకించి తా
మేలుగఁ గంబమందు పొల ♦ మేకరియక్కునఁ జీరఁబుట్టి పై
డాలము మానివేల్పుల బి ♦ డారు లొసంగి జగమ్ముఁగాచి యు
న్వేలుపుఁ గొండతావుఁగొని ♦ వెల్గెడు సింగని నేదలంచెదన్. ౧

చం. కసటుఁదొలంగి పోవఁగను ♦ క్రన్నన నెమ్మది నేదలంతునీ
రసనెడఁబాసి పక్కిదొర ♦ రా తెదయే చిగురాకుబోఁడి మే
ల్పసకడకంటి చూడ్కులకు ♦ వాలెములోఁబడి కూర్మితోడ బా
నిసికులఁబ్రోచు నాకలిమి ♦ నెల్తు కహజ్జగవస్నతంబుగన్. ౨

ఉ. క్రొంచకబత్తిమీర బలుఁ ♦ గొమ్ముల మేటిమొకంబుబ్రోవ ర
మ్మంచును సల్లమేనిదొర ♦ కంజలిఁ జేసిన పూనవొంది మే
లెంచఁగవచ్చి యమ్మొసలి ♦ యేపణఁగించి వలన్వెలంగు వేఁ
యంచులకైదువుల్ దలఁతు ♦ హాసుఁజెలంగఁగ బాములాంగన్. ౩

గీ. పొలసుమేతరి వెలఁదులఁ ♦ బొట్టనున్న
గ్రుడ్డుల వియంగ వేల్పుల ♦ యొడ్డలుబ్బి
సొంపుమీరంగ రొదనేసి ♦ సోకుగొంగ
దాకయుని వెల్గువలమురీ ♦ దలఁతు సతము. ౪

ఆ. కావలప్పుడాయు తెంపరి ♦ కావలకును
కనలుకారగ్గి మెయొప్పి ♦ గట్టుఁదాల్పు
కై పిసాళింపఁగల నంకి ♦ కమును బత్తి
మీర మదిలోనఁ గోరిక ♦ లూరఁదలఁతు. ౫

ఉ. మేలిమినారి నాదుఱుము ♦ మేఁకురువాణము మెప్పుదానిచే
వ్రాలులకోరి వానయు జ ♦ వంబున జేజెలవాన కోయిలల్
గ్రాలఁగ వేల్పుదాయులవ ♦ గన్మడియింపుచు లచ్చిరేనికై
వాలెమునిల్పు శార్ఙ్గమను ♦ బాజు మొగుడ్డలకట్టు నెంచెదన్. ౬

ఆ. బానవాళ్ళనెల్ల ♦ బాములనొందగ
నేయుతుంట రక్కు ♦ సీఁడుమూక
లడరనీల్గఁ దిరిగి ♦ సాలచ్చి చెలికాని
కేలసలరు గుదియఁ ♦ గేరిదలఁతు. ౭

ఆ. పడుకటిల్లు గొడుగు ♦ పాపాలు పదియూరు
వన్నెపళిడిసాలు ♦ చిన్నిపీట
మొదలు పలువితాల ♦ మదిమది మెలఁగిన
పుడమి తాల్పు నెపుడు ♦ కడుదలంతు. ౮

కం. నెమ్మని కటిదేవరకను
బొమ్మంగల సన్న యూనముజ్జగముల బె
త్తమ్మును చేకొని బ్రోచుచు
దిమ్మరు సూత్రవతి మగని తిరముగఁ గొలుతున్. ౯

ఉ. గ్రక్కున వేల్పు రేని తొలి ♦ కంటుతనమ్మును చూపులాగునన్
తెక్కులులేని మెట్టులమ ♦ తిన్నెను గ్రద్దల గొండ్లి తీరుగన్
జక్కపడంగ సేయుదగు ♦ సత్తువ రెక్కల గాలివీచు నా
పక్కులసామి యంజలను, బల్మరు వేడెద నిచ్చతీరఁగన్. ౧౦

గీ. పుడమిపుట్టువు సందర ♦ మునుచు మున్ని
కూలుచున్నట్టి ప్రజలకు ♦ మేలు తెలివి
తెప్పచేలేపి కడుముఁగి ♦ తిని నొసంగు
కారిమారి కొమారుని ♦ కలఁగఁదలతు. ౧౧

చం. ముసిముసి నవ్వు మున్నతిలు ♦ మోముదువాణము కొదుమబ్బుపెం
పెనగిన కీలుగంటునన ♦ కీడగుమోవి పసిండివిగ్గులన్
బొసగిన మేనునిబ్బరిక ♦ ముగ్గలకన్గవమేల్ గొనాలకున్
బసయయి పోల్చుకాంతిమతి ♦ పట్టిని నెన్నఁడ బుద్ధితామరన్. ౧౨

కం. మూటిఁగల కుమ్మఁ దెలిసియు
మూటిని విడనాడి యెడఁద ♦ మురయుచు వేము
మ్మూటి మసహూపు తామయి
పాటిలు మణవాళరుసిని ♦ వాలెముగొల్తున్. ౧౩

ఉ. ఉల్లములోన నెంతుమది ♦ నొక్కెడసేసియు బత్తిసప్పకే
తొల్లిటి బాములంబొడము ♦ దోసములంగడజిమ్మ బైజక
ప్పెల్లదలిర్పనున్నయిడీ ♦ యెక్కుడు కోర్కులుఁదీసి ముత్తిరం
పిల్లఁగఁజేసి యగ్గలిక ♦ పిక్కటిలన్ గల రంగభట్టునన్. ౧౪

గీ. బుసుతచెయ్యులగడుకడ ♦ బుచ్చిపగ్గ
నెఱిపి తిలకింపజేసియు ♦ నీటుకైత
లక్కనము నేరిపినయొజ్జ ♦ లసుదరూరి
లక్ష్మణార్యుల మదిలోఁ ద ♦ లంతునెపుడు. ౧౫

ఉ. తుంటతనంబునం గనటు ♦ తుందుడుకుల్గల కొరివ్వాదంబులన్
కంటువు మట్టుపుంగలుగఁ ♦ గం దిరుగాడుచునున్న నన్ను నా
వంటి మొకంబులన్మలిపి ♦ వాలెము మంతనమెల్లఁజెప్పి మే
లంటగసేయు బత్తిగను ♦ లైదగు బెద్దలనెంతు నెమ్మదిన్. ౧౬

కం. చనువున సీరాముని కత
లను వేలుపుఁ బాసలోన ♦ లలిఁ గుల్కఁగ జే
సిన పుట్టఁబుట్టు గుఱుసిని
గొనియాడెద గబ్బమునకు ♦ కోలెక్కనగసిరుల్. ౧౭

కం. పెఱుమినుకులఁ గలిగిన చి
క్కనుఁ బోకడఁ జేసి నాలు ♦ గు తెఱఁగుల నే
ర్పున నేరుపఱచు వ్యాసుని
జఱవిగురొత్తంగఁ దలఁతు ♦ జక్కని నుతులన్. ౧౮

కం. గుబ్బకొను లక్కనంబుల
జబ్బనుపడ నీక మేలు, సతవితములచే
గబ్బములు నుడువ గలిగిన
కబ్బపుఁగూర్పరులఁ దలఁతు ♦ కలికి నుడువులన్. ౧౯

ఆ. మంచియొడలి విడచి ♦ మఱిపుంటిచోటున
నీఁగ వ్రాలుతీరు ♦ బాగమైన
యొప్పులెల్ల విడచి ♦ తప్పులచేకొను
కూళగమిని దలఁప ♦ నేల మదిని. ౨౦

వ. ఇట్లు నిచ్చవేలుపుల గొనియాడి కబ్బముఁ జేయు పెద్దలం బత్తిజేసి కూళల నీసడించి వెండియు నావంగడంబు దెలియఁజేయుదు. ౨౧

సీ. హరికీతుఁడను జడ ♦ దారి కొలంబున
బుట్టి సింగర గురుడట్టె నెగడి
తొలుఁదోయ్నల్లంతి ♦ ఘుళుచక్రవర్తుల
యను నింటిపేర పె ♦ త్తనముఁ గదుర
మనివేల్పు గొండయం ♦ డను గలమానిసి
సింగనిఁ దాపునఁ ♦ జేరితబము

గావించి పగ్గెలుఁ ♦ గలిగి రచ్చలయందు
విద్దెలచే మెప్పు ♦ వెలసి యెన్న
గీ. నెక్కురాదారి విచ్చేయు ♦ నేలికయగు
ధంసతేమన కెమర నె ♦ త్తగవు నిలచి
తెలుఁగు మొదలైన యెమబా ♦ సలను కబ్బ
మల్లికంయూల బిరుదంబు ♦ నందుకొనియె. ౧౨
గీ. అట్టి కంయూల బిరుదంది ♦ యతివ్వయైన
లచ్చికి సరుదుఁ గలిగిన ♦ లక్ష్మియందు
పాల మున్నీరుగన్న జే ♦ జేలబువ్వ
వలె నృసింహార్యుగనియె జె ♦ ల్వంబుగులుక. ౧౩
ఉ. ఆ నరసింహదేసికుడు ♦ నబ్రవు విద్దెలయందు దిట్టయై
మానిసి సింగనిన్మదిని ♦ మానక రేడుల రచ్చలందు వి
న్నాణెపు దొల్లిపొత్తముల ♦ నమ్మకమున్ వెలయించి పెద్దయై
దానెద గేస్తు పాడిని స ♦ తంబుగఁ జేకొననెంచి పేర్మితోన్. ౧౪
కం. చిసిలక్ష్మినాంచారమ
యను చెలువను పెండ్లియాడి, హాసము గులుకన్
గనునాఁడియాడు నలుగురిఁ
గనియెఁ గొమాళ్ళను కొఅంత ♦ కడఁగనువారిఁ ౧౫
కం. సింగరదేసికు డనఁగను
రంగాచార్యుండనంగ, రాణ నృసింహా
ర్యుంగడు రామాచార్యుఁ డ
నఁగను దశరథుని బోల్కి, నల్వుర గనియెన్. ౧౬
సీ. తొలుత సింగరదేసి ♦ కులపేరు పెంపొంది
కబ్బములందలి ♦ నిబ్బతికము

తెలుపుచు మఱక్కువ ♦ గలుఁగఁగ నెనిమిది
యక్కరాలను గల ♦ దంతయెల్ల
పజలకుఁ దెలియంగఁ ♦ బలికి మత్తికిఁ ద్రోవ
గానుపింపఁగఁజేయు ♦ కలికియతఁడు
రెండవ కొమరుండు ♦ ?ండి రాయలతోడి
చెలిమిఁ బెద్దగఁజేసి ♦ చెప్పి తెలివి

గీ. మల్లమన్నంబు లెల్లను ♦ మంచిగలుఁగ
పలుకులవలంతితనమున ♦ వచ్చిపోవు
పెద్దలకు మన్ననలఁజేసి ♦ పేర్మి యలర
బువ్వ తేగంబు గావించి ♦ పొలుపుగాంచె. ౨౮

గీ. నాలుగవ కొడుకు రామామాత్యు ♦ డోలగమున
వీనె మీటుచు పాటల ♦ వీను లలర
జేసి రాజుల మెప్పించి ♦ బేసి కనుల
చెల్మికానినిమించె ప ♦ సిఁడిసిఁ దెచ్చి. ౨౯

సీ. మూడవ కొమరుండు ♦ ముత్తి చేడియదారి
తెలిపెడు పెద్దల ♦ తేజుఁగాంచి
బ్రామినుకులలోన ♦ బలసిన మసగులు
బయలుబెట్టిన యట్టి ♦ బల్లిదుండు
వేల్పుబాసను నాల్గు ♦ విద్దెలయందును
పేరు కెక్కినవేల ♦ వేల్పు పెద్ద
వలనుగా జేదుపులు ♦ వలసిన వారికి
నరలేక నేర్పిన ♦ యట్టి ప్రోడ

గీ. రచ్చలను పెంపువడయుచు ♦ రాణ (జెంది)
రొక్కమునుఁగూర్చి దెసలను ♦ బెక్కుయసము

కలయఁ జెలువంబు బెంపొంది ♦ పలువితముల
వేఁపుతేరి సుగంబు ♦ల వెలసె మఱియు. ౨౯

సీ. ఎవ్వానియసము మి ♦ న్నేటికి సరిమించి
కలికంఠునికి మచ్చఁ ♦ గలుగఁజేయు
నేవాని యీవిమ్ర ♦ బ్బెపారగబికాసి
వానకోయిలతోఁగ ♦ వరలుచుండు
యేవాని విద్దె నె ♦ గ్గేర్పడగా మేటి
బాబులమనినట్లు ♦ బాపుచుండు
నేవాని సైరణ ♦ లెన్న పల్వితముల
పాలికాపుల మది ♦ బందెనూన్చు

గీ. నట్టి చదురుని నేరుపు ♦ లారడంబు
నీటుకీరితి యోగుపు ♦ నిబ్బరంబు
లలర రంయాల కొలముక ♦ డలికి చలువ
రాయఁడనఁగ నృసింహకృ ♦ డాయితపడి. ౩౦

సీ. గోవిందనగరిఁ నా ♦ కొట్టికలోఁ గొప్ప
కోవెలఁగట్టి ని ♦ గ్గులుఁ జెలంగ
సీతను రాముల ♦ చెంత లక్ష్మణ వేల్పు
నిలిపి వారికిముందు ♦ నేర్పుఁ గలుఁగ
కట్టుగ పదియూరు ♦ కంబాలచవికెను
గట్టించి నెలకు ప ♦ క్కమున కేట
వేడుకలెన్నొఁ గా ♦ వించుచు బెండిలి
తిరుణాళ్ళ సలుపుచు ♦ పెవిలాతి

గీ. వలన నేతెంచు పెద్దల ♦ వావుడమ్ముల్
నేయుచును బువ్వ నొసఁగుచు ♦ నేమమరసి

తేగముల నెన్నియోఁ జేసి ♦ తిరఁము గలుగ
నన్నిట వలంతియై తిరి ♦ గెన్నరుఁగ. ౩౧

కం. దురుసులుఁ బలుకనిదై పె
న్నెరుసులు కలనైనఁ గాన ♦ ని కఱపగలదా
నరుసమయును కన్నెను ము
న్నగుసంబున చెట్టబట్టి ♦ యలరె కలిమిగన్. ౩౨

గీ. కడలికూతురు కలివేల్పు ♦ కై మెలంగు
కరణి క్రొత్తడియగు నాపె ♦ కలసి మెలసి
బత్తి సేయుచునుండ న ♦ బ్బుర మెలర్ప
కనియె నిద్దరు కొమరుల ♦ కలికియందు. ౩౩

గీ. కన్నకాన్పున పెద్ద సిం ♦ గరగురుండు
నాఁజెలంగి వలంతియై ♦ నాయముగను
తండ్రి నిలిపిన జెజెకుఁ ♦ దగిన కొలఁది
పక్కమున నెల యేడాది ♦ వఱకుఁ జరుగు
మేలు తిరుణాళ్ళఁ జరుపుచు మేటియయ్యె. ౩౪

ఉ. దక్కినపుం విలాతిగల ♦ తామరపాక్కలి తానకంబులన్
మిక్కిలి గాసి రంగమున ♦ మిన్నగ మార్గళిలోని వేడుకల్
చక్కఁగఁ జూచి రాగవుల ♦ చక్కని కోవెలలోని పందిరిన్
రక్కనగోదనోము లల ♦ రం దిరునాళ్ళను జర్పెమక్కువన్. ౩౫

ఉ. వచ్చెను పెద్దలందఱకు ♦ వంటకముంగుడిపింపఁ జేసి తా
హెచ్చిన బత్తితోఁగొలచి ♦ యింపుగ సీతమునాబడంతినిన్
చెచ్చెరగేస్తుబాడికిని ♦ చేకొని సింగనపేర నొక్కనిన్
లచ్చి కొమారునట్లఁగని ♦ లక్కినినాయుని బత్తుఁడైమనెన్. ౩౬

సీ. రెండవకొడుకు మేల్ ♦ రేకలు గలిగియు
రంగార్యుఁడనగను ♦ రాణకెక్కి

తనయన్న యట్టులఁ ♦ దామరపాక్కిలి
బత్తుఁడై యన్న ని ♦ బ్బరికమునకు
తగినవాఁడై చాల ♦ దాపరించినకల్మి
పెద్దలకిడుచును ♦ నిద్దమైన
తొలుతటి కోవెల ♦ కలరారఁ దాఁకట
గుడిగట్టి యందులోఁ ♦ గోదనిల్పి

గీ. యూరిలోఁ గల్మిగలవారి ♦ కోడబడికను
సిరులఁ జేకొని తిరునాళ్ళ ♦ కరయువలయు
పలువితంబుల పనిముట్లు ♦ వార్వమనుము
డరదమును గరుడిమొగలుఁగఁ ♦ గలుఁగఁజేసె ౩౨

సీ. పితరులు తనిసన ♦ ప్రేముడిగా గేస్తు
బాడిని మన్నించి ♦ పాంకునివలె
వేడుకరంగమ ♦ వేంకటమ యనెడి
యతివెలు ని ♦ రువు రిల్లాండ్రుగాఁగ
గైకొనఁ బెద్దాపె ♦ కడుపున నైదుగు
రుప్పతిల్లిరి కొడుకు ♦ లొప్పఁ గలుఁగ
ముద్దులుఁగా విద్దె ♦ లొద్దికఁగా నేర్చి
కడువెల్గిరొగిని వెం ♦ కటనృసింహులు

గీ. డనఁగ సింగరదేసికుం ♦ డన చదువు జ
గముజగన్నాథుడని బిల్వ ♦ గణుతి సీత
రాముడనగను వెండి శ్రీ ♦ రంగఁడనఁగ
పాండవులవలె మంచిలో ♦ పాటుబడిరి. ౩౩

సీ. పుత్తి వెంకటమపేరి ♦ మగువ చిన్నమయందు
గలిగిరి కొమరులు కలుములలర

దమ్మిలకలువలఁ ♦ దలయెత్తఁగా నేయు
దొరలయట్టుల వేడ్క ♦ దుల్లఁదూఁగ
చెలగి యీ లక్ష్మన్న ♦ సింహార్య కృష్ణార్య
లను పేరుతో జంట ♦ నునుపుగలిగి
పైవారు వీరు నై ♦ ప్పగులైరి యాసతి
కొమరులలో పెద్ద ♦ కొమరుఁడనుక

గీ. లంతఁదీరఁగ తండ్రి యు ♦ ల్లమున కెలమిఁ
గలుఁగఁదిరుఁగుచు బుడుత చె ♦ య్యూలదొలంగ
నతము పెద్దలదాపున ♦ సంతసంబు
సంపతిల్లఁగ తెలివి తె ♦ స్సయుని తెలిసి. ౩౯

గీ. కైతఁగలిగిన బ్రాఁతి ల ♦ క్కనముఁ దెలిసి
కబ్బములుకొన్నిఁ జేసి యా ♦ కారునందు
నచ్చతెనుఁగున నొక కత ♦ విచ్చలవిడి
జెప్పఁగా బుద్ధి తామరఁ ♦ జేర్చియుంటి. ౪౦

ఉ. నేనొకనాటి వేకువను ♦ నిద్దురలేచి గురుందలంచి చె
ల్వ్వానఁగ తానమాడి లలి ♦ యొప్పఁగ వేబది రెండు చోటులన్
దాసగగీఋ, నామము లో ♦ యారముగానిడి కన్నయన్మొదల్
బూసిక కారికేశవుల ♦ బుట్టువులే మణవాళజోగిమేల్. ౪౧

కరి. ఏకతమున మంతరముల
జోకనుఁగొని మూడిమూడి ♦ జుట్టునకలఁతల్
బోకార్చిబత్తి పెనఁగొన
నాకొమరులు తములు నేను ♦ నాతలిదండ్రుల్. ౪౨

గీ. కలసి గోవిందనగరిలోఁ ♦ గలుఁగుగుడిని
గోదనోచిన పూటల ♦ లోఁ దలంప

మేటిముక్కోటి తిరునాళ్ళ ♦ నాటనుపెరు
మాళ్ళచవికెకు విచ్చేయు ♦ మాపుతుదను. ౪౩

సీ. కొందరు తిరుమడుల్ ♦ గొడుగులజంటయు
రాణించు వింజామ ♦ రాలుపీవ
పీణియపాటల ♦ వివరించిదాసగుల్
కుత్తికలెత్తి ప్రమొ ♦ క్కుచునుబాడ
వెనుకను ముందర ♦ విరివిగా సౌరమెత్తి
బ్రామిన్కులజివముల్ ♦ బావలాడ
వేలకొలంది ది ♦ వ్వెలుబట్టియిరుదట్టు
సామలుబొగడ విచ్చలవిడిగను

గీ. తళుకువలమురిగుడుసువాల్ ♦ దలలమెలుఁగు
దుడ్డుకట్టలచేబూని ♦ తొలుఁగుఁడని బ
రాబరులుసల్పి సాతాని ♦ రాయులుండ
సిరులుఁజెలువార సామివేం ♦ చేసెనంత. ౪౪

గీ. ఇంతయని చెప్పరాక న ♦ న్నేలుతండ్రి
కనులపండుగాగన ♦ గంగికల్మి
మీరచవికను రతనాల ♦ మేల్మిపీట
పైనసలిపిన తపువాతి ♦ బత్తిఁగలిగి ౪౫

గీ. కేలుఁదుగనొక్క చోఁజేర్చి ♦ కేరిసల్పి
యున్నతటి నేనుబోవుట ♦ కన్న మొదలు
నున్నపెద్దలు కొందఱు ♦ చిన్నినుడుల
మన్ననలఁజేసి రమ్మన ♦ మరుపుపడక. ౪౬

వ. నట్లు వారి యానకు సంతసము మన్మతిల్ల నేల నంటుఁ ట్లొడలిం జేర్చి కేల్ జంటచాచిపడి లేవకున్న పెద్ద లందఱిలో లక్ష్మణ రుసికిన్మారు రూపుగల మరింగంటి లక్ష్మణదేసికుం డక్కటికము

బూని కేలు దమ్ములం గీలించి లేవనెత్తి తమ దాపున గూరు
చుండ సన్నజేసిన వారి యిచ్చ నోడగూడునట్లు నడచినంత
కొంతవడికి యా రచ్చను గలవారంద రాలించి వినుచుండ నమ్మా
ళ్వారు సాదించిన తిరువాయ మొడ్రిలో రాములను బాడిన (కర్పారి
రామబిరానై) యనుపాశురంబుఁ జదివి దానఁగల మరుఁగు విప్పి
చెప్పుచు నడుమ కన్నయ్య కుబ్జకుంజేసిన మెలుతారక్కణ గావిం
చినపక్కణంబు నా పెదతండ్రి యగు సింగరాచార్యుం డాలిం
చుచు కబ్బమందుఁగల యిచ్చలలమిగొన. ౪౭

ఉ. హెచ్చినకూర్మి నాదరికి ♦ హెచ్చరికన్మిగులంగవచ్చి తా
జెచ్చెరనుండికీరితికిఁ ♦ జెల్వగుపల్కుల గొంతప్రొద్దుబో
బుచ్చికొమాళ్లు బందుగులు ♦ పొందులు తమ్ములు పెద్దలున్వినన్
మచ్చికమీఱ తియ్యనగు ♦ మాటలవేవిన బల్కెవేడుకన్. ౪౮

ఆ. బావిచెరువుతోట ♦ బాపసికివడుగు
కైతకోవెలయును ♦ కాసులెలమి
బాతిపెట్టుటయును ♦ బాడియైయలరారు
సతవితములఁ గలఁగి ♦ సంతులహాహా ౪౯

ఆ. బాడియలరనిల్పు ♦ బ్రాఁతియా సంతులు
సతమునుండుటకును ♦ చాలకూడు
కబ్బమట్లుఁగాక ♦ కారులెన్నో యుండి
వరలఁజేయు సతని ♦ వంగడంబు ౫౦

క. సరిమునఁ జేసిన కలుచము
తరతరముల పితరులెల్ల ♦ దప్పకపునెముం
దొరకొ నెడరంచు పెద్దలు
విరివిగ వాకొసరికైత ♦ వివరించినచోన్ ౫౧

వ. కావునసీవు పొచ్చంబులేని మచ్చికతో నచ్చతెనుఁగున కుబ్జాకృష్ణ విలాసంబను పేరట నొక్కకబ్బంబు కొలపుదేవరయగు వేలుపుగొండలచ్చిమి నరసింగని పేర యంకితముఁ జేయుమని మక్కువ చెక్కలొత్తి నక్కటి వేల్పు నొడ్డోలగంబున్న తఱి నక్కాణించిన నరియని కొలువు పెద్దలుఁబలికిన వల్లెయని యుల్లంబున సంతసంబు వెల్లిఁగొన నల్ల దేవరకు నీ కబ్బంబు నొప్పింపంబూని. ౯౨

( షష్ఠ్యంతములు )

క. సిరిచన్నొట్టులఁగల క
స్తూరిక ప్రపుటసటి చిన్నె ♦ తులకింపగ ప
య్యెగమే పరిరాముసివిరి
పరియఁకముపైన సతతముం ♦ బండెడువాఁడకున్. ౯౩

క. నలమేని దొరకుఁ జల్లో
మ్ముల మొకముల మీఱి గొనవబో ♦ కడచిన వే
ల్పుల రాయమూసికమునకు
కలువల చెలిదెగడు మొగముఁ ♦ గల దేవరకున్. ౯౪

క. దిట్టరికఁ బాలకడలిన్
బుట్టువుమగనికని లచ్చి ♦ పున్నెంబులకున్
నట్టువఁగలిగిన వానికి
దట్టపుగొలచీకువాలు తామర చెలికిన్. ౯౫

క. మగటిమి కంబముననిలిచి
జగజెట్టన కనకకసిపుఁ ♦ జంపిబుడుతనిన్
దగఁజదలు కాపురుసులె
న్నఁగఁ బ్రోచిన వేల్పుగొండ ♦ నరసింగనికిన్. ౯౬

క. అప్పనముఁ జేసినా నే
ర్పుప్పతిలం గుబ్జయనెడు ♦ యుగ్మలికతన్

టొప్పఁగ నచ్చతెనుఁగున
జెప్పెదసింగారమెల్లఁ ♦ జిప్పిలఁగన్. ౫౭

క. మున్ను పరీక్షిత్తను దొర
వెన్నుని లలిగోనము లనెడి ♦ వేల్పులఁబువ్వన్
బన్నుఁగవీనులఁ గ్రోలుచుఁ
గ్రన్నన శుకుఁడనెడు జోగి ♦ రాయని కనియెన్. ౫౮

క. కన్నయ్య మంచికతలె
న్నెన్నియొ వినియుంటిఁగాని ♦ యిఁకఁ గుబ్జయనన్
వన్నెఁగల వలఁతిఁ గూడిన
పున్నెపుఁ గతవింతముఁ దెల్పు ♦ మోయన యనియెన్ ౫౯

( పు ర వ ర్ణ న )

గీ. ముగిలిని ద్చెడు వీఁడులు ♦ మూఁడునాలు
గంటుకన్నాకు విఱుప్రోలు ♦ చంకములను
మించి సిరికాటపట్టయి ♦ మిన్నువ్రాయు
మాలెలుఁజెలంగి మధురనా ♦ ప్రోలు వెలయు. ౬౦

క. ఆప్రోలు కోటకొమ్మలు
చూపరులకుఁ గానబడక ♦ చుక్కలతెఱువుగ్
రాపిడిసేయుచు పైదా
దాపునఁ జదలేటి తమ్మిదాఁటును డాసెన్. ౬౧

సీ. బంగారుగోడల ♦ బొంగారు మేడలు
రంగులెసంగి హారా ♦ రంగుజూప,
రవళింపుగుచ్చులు ♦ రతనంపురచ్చలు
నిచ్చలోమచ్చిక ♦ హెచ్చుఁగూర్చ
మిన్నుదన్నెడువెన్ను ♦ వన్నెతిన్నెలచెన్ను
లరుదుగాజూపరు ♦ లలరసేయ

పొలుపగుకోటలు ♦ పొందైనతోటలు
మినుపీను నెల్లెత ♦ చ్చనములాడ

గీ. ముత్తియంబుల చేరుల ♦ హొత్తుమూరు
లలరఁగస్తురిఁజల్లిన ♦ యంగణులును
కలువతామరకెందొగల్ ♦ గలుగు చెఱువు
లాటపట్టుగులకిమి కా ♦ వీటియందు. ౬౨

గీ. మచ్చకంటులమేడల ♦ మచ్చికలర
లలిఁగఁగూర్చున్నతఱి మక్కు ♦ వఁలుఁదలిర్ప
నచ్చరలఁగూడివీణియ ♦ లంటికోర్కె
తీరవాయించుచుందురు ♦ గారవమున. ౬౩

చ. నలనగువేల్పురాయరతి ♦ నంబుగు తిన్నెలమీఁద రాచక
న్నెలు దెలిముత్తియంబులను ♦ నీటుఁగ ముగ్గులుబెట్టి ముగ్గులన్
గలఁ దమనీడజూచి యలు ♦ కందుల కన్నెలటంచుదన్న ము
గ్గులుఁజెడఁదెల్పనవ్వులను ♦ కూఁతులఁగాంచియు నవ్వుచుందురా. ౬౪

గీ. నెలకలుల దాపుగోడల ♦ నెలవెలుగుల
తేఁపు తేరులకలులనీ ♦ డానఁజూచి
రింగుబిళ్ళలటంచును ♦ బొంగి కేలుల
బోరొనర్తురు తెమ్మని ♦ బుడుతలచట. ౬౫

సీ. పాఱులు చెలికాండ్రు ♦ పసలారుముద్దెండ్లు
వాయించుండెడి ♦ వన్నెకాండ్రు
గాణకత్తెలగొండ్లు ♦ కమ్మనఁగలపండ్లు
పొల్పగు జవరాండ్రు ♦ బొజుగుకాంద్రు
యులరులబొదరిండ్లు ♦ కొలఁకుఁ దామరతూండ్లు
మెక్కనంచలపిండ్లు ♦ మేల్మిదిండ్లు

కటికపుపాలిండ్లు ♦ గలిగినవిరిబోండ్లు
సొగసైనవాకిండ్లు ♦ సోర్నగండ్లు

గీ. పోడిమింగలకమ్మని ♦ పూలచెండ్లు
పలుకులలరఁగ కొణిగల ♦ బట్టికాండ్లు
బిడ్డలల్లుండ్రుబంగరు ♦ పెంకుటిండ్లు
కొడుకుకోడండ్లు బబలిన ♦ గునుపుచేండ్లు ౧౬

ఉ. పచ్చలకంబముల్ పసిఁడి ♦ బన్నిన గుంబములొప్పు నంగడుల్
రచ్చలకొత్తడంబులును ♦ రానగరుల్ రతనంపుమూళిగల్
మచ్చులపావటీలువిసు ♦ మానములొ హురుముంజిముత్తెముల్
గ్రుచ్చినచూరులొప్పుకల ♦ కుల్కొలకుల్ వెలుఁగొందువింతగన్. ౧౭

ఆ. తొల్లికుండబాము ♦ దోసిటిలోనేల
బిడ్డమగఁడుకోల ♦ బిచ్చతత్తిని
యెవరుఁబ్రోవకునికి ♦ నేటిజాడిప్వేడు
జేరెనన నగత్త ♦ చెన్నుమీరె. ౧౮

ఉ. పచ్చలకుందనంపుఁపని ♦ పన్నినమేడల నెచ్చెలులుక్కుసల్
విచ్చియుచేమ యార్పనట ♦ వేసినసోరన గండ్లవెంబడిన్
వచ్చినకప్రపున్ బాగల ♦ వన్నెలమబ్బు లటంచునెమ్మికల్
మచ్చికచిందుద్రొక్కుచును ♦ మాటికిమాటికి విచ్చుపించెముల్. ౧౯

ఉ. వెన్నెలగుత్తికల్లులను ♦ వేల్పులమన్ని మానికంబులె
న్నెన్నియొ దాపికొప్పరము ♦ లెత్తుగ వేల్పుల దారినంటగా
బన్నిన దద్దళంబులను ♦ వాలెముజోతులు కప్రిపున్ బాగల్
పన్నుగఁ బర్వవేలుపుల ♦ బావలుఁబూజలు సేతురెప్పుడున్. ౨౦

క. వన్నెఁగల పీటనేనుఁగు
గున్నలలరు నెనిమిదివలఁ ♦ కులనేనుఁగులున్

మున్నుదల ప్రమోయు ననిమది
నెన్నుచు తలలూపితిరిగి ♦ హెచ్చరికలతోన్. ౨౧

తే. గీ. లగ్గులక్కనముల ♦ లలిరూపులావును
గలిఁగిజింకరాతు ♦ కత్తళమును
మూలనుండనేయు ♦ జాలినప్రోలిర
వాల్నడల్ జెలంగు ♦ వారువములు. ౨౨

ఆ. వె. పసిఁడికొండబోలి ♦ పగటువేల్పులతేని
బేసికంటిపొందు ♦ బెళుకులొదవు
నరదములనుమించి ♦ యందగించెనుచాల
తేరులరయువీటఁ ♦ దెప్పలుగను. ౨౩

ఉ. ఒక్కటి రెండుపల్లియల ♦ నుబ్బణగించుచు ముజ్జగంబులో
నెక్కుడు కీరితింగనిన ♦ యేనుఁగు రక్కసితోలుఁ దాల్పదిన్
లెక్కలుఁబెట్టకేఁ గడిఁది ♦ తేఁకలుసవ్వచు నీసడించి పే
రుక్కుచలంబు మచ్చరము ♦ లొప్పగనుందురు ప్రోలిలోపలన్. ౨౪

ఉ. పేరిమితో మొగంబొకట ♦ విద్దెలనన్నిటి నేర్చిదిట్టలై
వారకనాల్గుమోముల రు ♦ వాణపు మిన్కులనేర్చియడ్డ పా
టోరగిలెన్ గదాయనుచు ♦ నడ్డమొగంబులవేల్పు మెచ్చర
యూర్యరను ద్రిమ్మరిల్లుదురు ♦ నొప్పుగ నెప్పుడు నేలవేలుపుల్. ౨౫

ఉ. మువ్వురువేల్పు లొక్కమొగి ♦ బోరన ముంగలనిల్చియుద్దడిన్
జివ్వనుమారొక్కనన్ గడఁగి ♦ నేదలునొందకఁ గొవ్వజాలియున్
గ్రొవ్వఁజెలంగబావలకు ♦ కోరినకోరికలిచ్చి వీటిలో
మవ్వఁగసుంద్రుతమ్మిచెలి ♦ మామకొలంబుల రాచబెబ్బులున్. ౨౬

ఉ. లెక్కలుఁగల్గియున్న తన ♦ లిబ్బులఁగన్గొని నిక్కుచున్నయా
జక్కులరేనిబింక మెక ♦ సక్కెముచేయుచు పీకుబంతిలో

మక్కువసోములక్కిమియు ♦ మన్ననసైరణ మమ్మరించగన్
దక్కరికోమటుల్మిగులఁ ♦ దామరదంపరలయ్యె నిచ్చలున్. ౨౨

ఉ. కౌనున తెల్ల దువ్వలువఁ ♦ గట్టక నెప్పుడు వెట్టిసీళ్ల కై
పూనికఁ జేసినాగలిని ♦ పొల్పుగ వెన్నునఁ దాల్చియున్న కే
నేనొక మేటినంచు మది ♦ నిక్కుచునుండెడు నొంటిపోగురా
నానగు బాటు సేయుదురు ♦ నాలవవారి కొలంబు లెచ్చుగన్. ౨౩

సీ. చేదమ్మి కొనరుచు ♦ చెలువచేరితియిమ్మ
చేదమ్మి యిచ్చిన ♦ చెల్వ దేమి
చనుబంతు లిచ్చిన చనెదన్న ♦ చనుబంతు
లెలమిఁ గోరుటకంటె ♦ కలువఁ గోరు
కలువఁ గోరిన నీవు ♦ విలువఁ జూపవు గదా
విలువఁ దప్పించిన ♦ విరివిరేమి
మగువ కెమ్మోవిమ్మ ♦ మాటిమాటికి నన్న
మోవి నిచ్చెదగాని ♦ మొదల నీవు

ఆ. వె. మొగల దెలియుమన్న ♦ మొగలను దెలియఁగా
నెంతయూనటంచు ♦ వింతలొప్ప
కుమ్మసుద్దులాడు ♦ చిమ్మయినవ్వీట
పువ్వులమ్ముచుంద్రు ♦ పుష్పబోండ్లు. ౨౪

ఉ. చయ్యన మేల్కడాసి పని ♦ సాగిన చందురురాల మేడలో
తొయ్యలులెల్ల చన్నులను ♦ దోగిన కప్పురమున్ జవాదులన్
బయ్యెదఁ జాఱతూఁటి విరి ♦ బంతుల కమ్మన మోచియొయ్యనన్
నెయ్యము మీరబట్టుమున ♦ నీటుగఁ ద్రిమ్మరుకూన గాడుపుల్. ౨౫

ఉ. నెమ్మికనివ్వటిల్లఁగను ♦ నిద్దపుబంగరు తూగులాలులన్
బమ్మినతల్పడల్ నునుపు ♦ పాన్పుల సంపెఁగిమల్లి మొల్లలన్

కమ్మకసంబుగాఁబరచి ♦ గాణియలెప్పుడు కోడెకాండ్రతో
యమ్ములగుర్తుచేయుదురు ♦ హాసగుపాటల వీనెమీటుచున్. ౧౧

ఆ. వె. వీటిబోటులఁగులెల్ల ♦ వెలయూండ్ర వేనలి
కనులచనులఁగాంచి ♦ కాంచివలచి
వారి బొమ్మసన్న ♦ వలయు వానినిఁదెచ్చి
యిచ్చికలయుచుందు ♦ రిచ్చఁగలుగ ౧౨

సీ. పల్కాలుదాళిమ్మ ♦ పాలిండ్లుగజనిమ్మ
మైతావిపూరెమ్మ ♦ మప్పితముగ
చిగురులద్దులనిక్కు ♦ జిలుఁగుగమ్మలసుక్కు
తమ్మిమోమునఁజిక్కు ♦ దాపగుక్కు
తొడలనంటునగేరు ♦ నుడులుచిల్కలతీరు
యొడలుకాంచనసౌరు ♦ లొప్పుమీర
సారముకోగిలమించు ♦ చూపులేళ్లనువంచు
కురులుచీకటిమ్రానును ♦ గొనబుద్రెంచు

తే. గీ. మోవిమోవికిపాటిరై ♦ బోలెకోడము
తేంట్లకన్నాపసురపొన్న ♦ తీరుపొక్కి
లఱరజవ్వనముంగల ♦ యతివలవలె
యాటఁదోటలుసవ్వీట ♦ యలరుచుందు. ౧౩

(రా జ వ ర్ణ న)

క. అప్పట్నం బొడికారం
బొప్పంగను నుగ్రసేను ♦ డొనరఁగ నేలున్
నెప్పరిగవచ్చి కడలన్
జిప్పిరిలిన నోగియసంబు ♦ సిరులుజెలంగన్. ౧౪

ఉ. చన్నులగ్రక్క సంబుపరు ♦ సంబుల కోరుల నొక్కవాతెఱన్
కన్నులజంకువే నలిని ♦ కొడునుపెన్నడలందు జాగులన్

బన్నముదాయలన్నుడులు ♦ బాటిలు పొక్కిలిలేమి కౌనునన్
బన్నుగ బంచిపెట్టుచును ♦ పట్నముఁ బ్రోచెను రాయఁడెప్పుడున్.

సీ. తనలోతుగోనమున ♦ కునుపాలకుస్సీరు
కదలక నొకచోట ♦ నొదిగియుండ
తననేలఁ దాల్చుట ♦ కును దచ్చికడలగా
రులఁ దలలలుకనై ♦ మెలఁగుచుండ
తనయీా విజలకంబు ♦ లును బలపేఱునై
మిన్నేటితోడను ♦ మేలమాడ
తనయసం బుట్టిప ♦ డీన వెండికొండపై
పసగల ముక్కంటి ♦ బఱుచబసుప

గీ. పైడిచూలాఱు తేడులె ♦ వ్వటికి వెంబ
డించి కొలువఁగ పాడియై ♦ మించిగోనము
లలరుచుండఁగ పజలనె ♦ ల్లపుడు బ్రోచి
వెలయునవ్వీటిలో రాచ ♦ వేఱ్పుతేడు. ౮౬

క. ఆరాయునిచే ♦ దాయలు
పోవునఁ దెగటాఱివేఱ్చు ♦ బోగము చెలులన్
గారవమునఁ ♦ గూడుచునా
రారాయుని కొసరుచంద్రు ♦ హారుసమెలర్పన్. ౮౭

ఆ. పిఱికితనము కొలము ♦ కొఱ కొఱయీా లేని
గోనము తుఱుగుకల్ల ♦ లునుబిగియును
కఱువు గొడ్డువారు ♦ కలనైన బొంకులు
లేకరాయఁడేలె ♦ జోకమీార. ౮౮

సీ. పగ్గగోనంబులు పరిఢవిల్లఁగ వేల్పు
టొజ్జజన్నపుదిండ్ల ♦ పజ్జఁకేరె

చక్కదనాలకు ♦ చక్కెరవిల్తుండు
　　మేయిని విడనాడి ♦ మెలఁగనేల
మగటిమి కెడబీతు ♦ మమ్మరించగనోడి
　　సింగపు కదుపులు ♦ చేరె దోనల
మొగము చెల్వమునకు ♦ తొగలరాయుం డోడి
　　కోడెరాతునుఁ జేరెఁ ♦ గొల్చుచుండె

గీ. ననఁగ నేరుపు సైరణ ♦ లారడంబు
లరుసమును గట్టితన ముక్కు ♦ నక్కటికయు
గలిఁగి మోట ముదెగడుచు ♦ కలఁతవిడచి
పబలె వీటను రహిమీర ♦ పాదుసాహి ౮౯

సీ. పసఁగల మిన్నేటి ♦ పాలసంద్రంబున
　　మేలుమేలని చాల ♦ నోలలాడి
మల్లెల మొల్లల మఱి ♦ తెలిసుత్తియుం
　　బుల పేసులక్కున ♦ పెలుచ దాల్చి
తెలిదీవి వెండి కొం ♦ డల కేగి సుగరాల
　　నెలరాల దిన్నెల ♦ నీటుఁ జూచి
యలరారు పండువెన్నెల ♦ బాజుదెగడుచు
　　తెలిదామరల ♦ తెగద్రిమ్మరిల్లి

గీ. నలువచెలువ కలువతేని ♦ వలపుతేని
నూడులకు కొప్పునెద నట్టు ♦ జూపి వెలిఁగి
కీరితనిమొను వెలఁదుక ♦ కేరుచుండి
వచ్చి యీరాచచందురు ♦ పజ్జఁ జేరె. ౯౦

ఉ. మొదలిటిదాసరయ్య తొలి ♦ పుట్టి మొకంబును కొండ లేమనె
న్మదికడ లేనుఁగుల్ చిలువ ♦ మేటి మొదలొకని మూడుచెత్రులా

ముదుకలుజేరి బ్రోచిరని ♦ పొందికగానడిబెట్టి నొక్కచే
నదటుగ నేలదాల్చి కల ♦ యంగసువారలఁ బస్పుఁదీరఁగన్ ౬౧

గీ. కడలఁగల రాచమూకల ♦ తలలవెలుఁగు
పసిఁడి బొమిడికముల రవ ♦ లెసగుబాజు
లలరిజోహారుసేయఁగ ♦ తొలకుహజ్జ
తామరలుగల్గి దొంసుర ♦ తాణి వెలుఁగు. ౬౨

క. తెఱవాటుకాండ్ర పీరడి
పిఱికియు గొండీడు తులువ ♦ పేదయు మొకలౌ
కఱటివజలే కరాయం
డఱి ముఱిగాపీడుబ్రోచె ♦ నబ్బురమెసఁగన్. ౬౩

సీ. ఆరావు తనరాణి ♦ తో రాణనుండఁగ
గొడుకులు తొమ్మండు ♦ గుడు గలిగిరి
అరయఁగ కంసు ♦ డన్య క్రోధుడనునాము
కుండుకవాల్వుండు శం ♦ కుండుసుభువు
డనరాష్ట్రిపాలుడు ♦ ననవిస్రుష్టుండన
తుష్టిమంతుండన ♦ తుల్లఁదూగి
కంసయనంగను ♦ కంసవతియనంగ
రాభువుననగను ♦ రాష్ట్రిపాలి

గీ. కయనకూఁతులు కలుగురు ♦ గలిగి మిగుల
కలుములలరార నంగడి ♦ కాండ్ర బాదు
గులును బిరుదులు మంతిరి ♦ కొలముఁ గొలుప
పీటబబలెనురా రాచ ♦ వేఁప్ర తేకు ౬౪

గీ. అపుడమితేరి కెప్పుడొ ♦ యప్పురమెసఁగ
కప్రముజవాది కస్తురి ♦ గందములను

దెచ్చియిచ్చెను బానిస ♦ యుచ్చకంటి
కమలియనఁ బ్రోలఁ జెలువందె ♦ గారవమున. ౯౫

వ. అంత నక్కలికి చొక్కమగు చక్కఁగనంబుల నుక్కుమిగిలి నక్కజం బగు కలిమిచేఁబుత్తిని సొక్కుచు నొక్కనాఁడు మంతనంబున హాయిమీఱ తేఁకుం దానుపడకగదిం విరిసెజ్జం బరుండి తెలివి యుప్పతిలఁ దనడెందంబున సంతులేని కొఱంతగల కలంత బలవంతంబై నఁ దనమగనిం జూచి సొగసులాడి యిట్లనియె. ౯౬

చ. పితరులు నెల్లఁ దన్విసన ♦ ప్రేముడిఁగొందురు నాల్గుదిక్కులన్
సతిమయసంబుఁ బిక్కటిలు చాల్మనవంగడ మందుబుట్టువు
ల్జతనపు గొప్పఁగాంచెదము సంతుఁజెలంగిన నంతసంబుఁగా
నఁ దమినిబిడ్డలం గనిన నాఁకొలమంతట మేలుఁగల్గదే. ౯౭

గీ. బిడ్డలేనట్టివారలు ♦ బెట్టుకూడు
గుడువఁదగదని రుసులెల్ల ♦ నుడివివారి
వారివక్కణమంతయు ♦ వరుసఁదెలసి
మెసవుదురు నీరువంటక ♦ మసలుఁ గలుఁగ. ౯౮

ఉ. తమ్ములులేని కేళకుళి ♦ తావులులేని కడిందిపూలు కెం
దమ్ముల దాయలేని నిసి ♦ తప్పక దిబ్బములేనియిల్లు ద
య్యమ్ములులేని దద్దళము ♦ హాయిగ రాయఁడులేని రచ్చవా
యమ్మగునట్లుసంతువహా ♦ హో మొలతెంచని బాముపమ్మగున్. ౯౯

ఆ. సంతులేని వాని ♦ చాలుదలంచిన
బ్రతికినంతవరకుఁ ♦ బబలుసుగము
కల్మియున్ననేమి ♦ కానరెప్పుడు ముత్తి
యిండ్లకెల్ల సొమ్ము ♦ లేకొడుకులు. ౧౦౦

వ. కావున మనపుట్టుగుగిట్టుట పట్టిదియె కాని మంచిగానేరదు నా డెందంబునం గల తలంపొడఁ గూడుటకై యడవికేగి బత్తులమై

పొక్కిలిచూలి ముక్కంటి మొదలగు చక్కటివేల్పుల కెక్కుడు
దేవరయగు రక్కసిగొంగ పాజ్జదమ్ముల మక్కువచే తలంచి
మిక్కిలి మ్రొక్కులు మ్రొక్కి కోర్కె లొడఁగూర్చుకొనెదమని
నాలు మగలు తమయిల్లు నూడిగపుచెలియల కంకియఁ జేసి. ౧౦౧

ఆ. పులిసివంగి దువ్వి ♦ బొబ్బమెకంబును
కడఁలిఱొంటికాడు ♦ కటికమెకము
పుట్టకూడుతిండి ♦ పొడల మెకంబుల
బారుఁదిరుఁగు లోంకఁ ♦ జేరనరగి. ౧౦౨

క. కట్టెదురంగనుఁ గానెపూఁ
జెట్టులుఁ బొదరిండ్లుఁ బలుకు ♦ చిలుకలగమియున్
నట్టువపులుఁగులుఁ దిరివెడు
పట్టగునొక తపసితోటఁ ♦ బడఁతియుఁ దానున్ ౧౦౩

సీ. ఎలికఁపిల్లలఁ బిల్లు ♦ తెలమితో నాడించు
వాలుగలను కొంగ ♦ వరుసగాచు
పాలుపొందఁ గువ్వలఁ ♦ బ్రోచు డేగకొలంబు
సింగంబు లేనుఁగుల్ ♦ చెలిమి సేయు
కాచెను బోతులు ♦ కత్తళంబులుఁ గూడు
కోల్పులేడులుఁ ♦ గూడి యాడు
చాఁగంటి మెకములుఁ ♦ జడల మెకంబులు
సయ్యాటలాడుచు ♦ సారిఁదిరుఁగు

గీ. చెట్టునట్టులు మేకలు ♦ చెల్మి సేయు
నిటుల మెకములు పులుఁగులు ♦ నీడుఁబోడు
గలిఁగియారస బాసియుఁ ♦ గలసిమెలసి
ద్రిమ్మరిల్లును తోటలో ♦ మమ్మరముగ. ౧౦౪

ఆ. ఔరయిచటి పున్నె ♦ మబ్బురం బయ్యెడు
జన్నిగట్టువెపుడు ♦ జన్నములకు
నెయ్యి వ్రేల్చుచుండు ♦ నేటగు ప్రాబల్కు
సారమువీను లలర ♦ సొంపుసేసె ౧౦౫

సీ. పూవుఁగుత్తుల నొప్పు ♦ దీవెలపై జుమ్ము
జుమ్మని మ్రోగెడు ♦ తుమ్మెదలును
కమ్మనిమావులఁ ♦ గలసలనుఁ దిని
కూకలేయుచునున్న ♦ కోఁగిలములు
చీఁకటిమ్రానులఁ ♦ జేరి మ్రబ్బులటంచు
నట్టాడుచుండెడు ♦ నమిలిగములు
దెసలనెక్కడనైన ♦ మిసమిసలాడెడు
కస్తురిపిల్లుల ♦ కమ్మతావి

ఆ. చదలనంటుచున్న ♦ జన్నంపుక్రొంబొగ
తొరదారినేగు ♦ వారియుల్ల
మలరఁజేసె నిచట ♦ నవ్వారి పనులైన
చక్కబడునటంచు ♦ చనువుగలిఁగి. ౧౦౬

ఆ. పోయిపోయి యెదుట ♦ బులితోలుఁబఱచిన
గద్దెపై నిరుసుల ♦ గమిఁగొలువఁగ
గూరుచుండి తెలివి ♦ గుర్తులుఁ దెలుపుచు
హారుసపెద్దలోన ♦ నగ్గలింప. ౧౦౭

చ. బసునుసుము మేనఁబూసి చెలు ♦ వంబగు దామెరపూసలక్కునన్
మిసిమిజెలంగవేసి యుఱ ♦ మించుజడల్ జిగికావిపుట్టముల్
మసలఁగ కక్కపాలయును ♦ మచ్చికమీఱఁగ దాల్చియున్న పె
న్రుసియగు గర్గునొక్కరుని ♦ నోములుబండగ జూచిరిమ్ముగన్.

చ. కనుఁగొని యంజడమ్ములకు ♦ గాదిలి మ్రొక్కులు మ్రొక్కుగుండెబ
ల్తిని పొనకాడ నెన్నదురఁ ♦ దిన్నగ చేతుల జంట మోడ్చి మె
ల్లన రసివేఁన్పు రాయనికి ♦ లక్కన మొప్పెదు సుద్ది వాకొనెఁ
దనఁదగు పోలుపొందువిని ♦ తమ్ముగ లిర్వఁగ సేయునట్లుగన్. ౧౦౯

ఉ. ఓజడదారి రాయవిను ♦ మూరట లేకయు కక్కసంపురా
లోజ చెలంగు దాపులకు ♦ నోడక నాజవరాలిఁ గూడి రా
దేజుగ తొల్లి పున్నమను ♦ దొచుటచేఁ గడగండ్ల బాసి మే
మీజతనంపుఁ దోఁటహరు ♦ వింపెసఁగన్ గనవయ్యెనియ్యెడన్.

ఉ. వచ్చినతోడనే నిటకు ♦ వచ్చితినాదు తలంపునీకు వా
క్రుచ్చితినన్న నత్తవసి ♦ కోమలునింగని వల్కె నెమ్మితో
నెచ్చటికేగెదో యిచటి ♦ కేలను దొచితి వేది ప్రోలు నీ
కిచ్చటఁ గోరు గోర్కులున ♦ వేవియొ దెల్పుము పేర్మితోననన్. ౧౧౧

గీ. మధురనాప్రోలి లోపల ♦ మనికినాది
వేడుకను తేని కెప్పుడు ♦ వీఁక మీర
పునుఁగుజవ్వాది గందముఁ ♦ బూయనిచ్చి
వచ్చెదు వలంతికమలినా ♦ పలపు రాణి. ౧౧౨

వ. నా పేరు కోమలుండ మే మిగుపురము. ౧౧౩

ఉ. దొడ్డతనంబు కల్మిఁగని ♦ తొల్లిటి కావల మువ్వతిల్లఁగన్
బిడ్డలు లేక బెంగగొని ♦ బెగ్గిలికంబును చిప్పిరిల్లఁగా
నుడ్డముగంబు వేల్పునెడ ♦ నొప్పకము త్తికిఁ ద్రోవలేని కా
ఱొడ్డెమ్ము వ్రాసె మాకును మొ ♦ ఱుంగగు నాయని యొక్క వేకువన్.

క. కలువరపడి రోసియు నా
యిలు చెలువలకంకెఁ జేసి ♦ యిటు రాఁగనుమా
తొలిమేన నేయు పున్నెం
బులుఁగలుఁగుటవలన మిమ్ము ♦ బొడగంటి మొగిన్. ౧౧౫

క. కారానిపనులు మీఁచే
గారాబమ్మునను దీర్పఁ ♦ గానగునంచున్
గోరిక నుడివితిమినిరా
బారికఅందతమ్మివిప్పు ♦ పఱిటిదొరయునన్. ౧౧౬

గీ. ఆలకించుచు జోగితా ♦ నబ్బురమున
కోమలుముబల్కు సుద్దుల ♦ కుమ్మఁ దెలిసి
జరుఁగబోయెడుఁ జరిగిన ♦ జరుగుచున్న
వైనములఁజూచి మాలిమిఁ ♦ బూనిపలికె. ౧౧౭

మ. వినువీడుంగలమేల్ సుగంబులను ♦ వేవేపొంకగా సంతువున్
గనినఁగాని పునెంబుఁగల్గదని యీఁ ♦ గ్రాల్గంటితో వచ్చి మె
త్తనినైమితోఁదబయుండుఁ గాసిలఁగనెం ♦ తంజేసి ముప్పోకలా
డొనరింపంగల మేలునొందెదసిమో ♦ హాతల్చి తేఁ జూడఁగన్.

ఉ. నీవుదలంచి వచ్చినప ♦ నిన్నెరవేర్పగలందు ముబ్బునై
దేవరయిల్లుఁ జేసుమనఁ ♦ దెల్లమిక్కి పుత్తిబల్కెయోగసీ
తావరమందు నుండిపలు ♦ దారులనోములు నోచియుండఁగా
యోవగనైన సంతుగలి ♦ గించుటలేమికి గీము వెళ్లితిన్. ౧౧౯

వ. వెండియు జగమ్మున నల్వయు. ౧౨౦

ఉ. సంతువటంచు మొఱ్ఱలిడి ♦ సారెకుమ్రొక్కఁగరాని వేల్పుమేల్
చెంతకుఁజేరి సేతగని ♦ సేతలుసేసినఁగాని వారికిన్
పంతముఁ గట్టినట్లు మరి ♦ పంబునుఁజూపిడు సంతుగూర్పకే
వంతల పాలుఁజేసియది ♦ వద్దనువారికి నిచ్చుపెక్కుగన్. ౧౨౧

సీ. సిరిగలవారినిఁ ♦ జేయుతెగుల్లల
పేదలకాకలి ♦ బెట్టుపెక్కు
సమకూర్చుముదు కని ♦ జవ్వనికిని జాణ
తకుఁగూర్చు తులువను ♦ తగుగోనములు

గలమేటికిచ్చు ని ♦ చ్చలు నఱబ్రతుకును
బ్రల్లదునకు నిచ్చు ♦ బ్రదుకునిడుద
తేగముల్ గలవారి ♦ తెగకులేమి యొసంగు
నీలేనివారల ♦ కిచ్చుకలిమి

గీ. గానఁదగనట్టి చెయ్దుల ♦ బూనిసేయు
నలు మొగంబుల వేల్పు కే ♦ కలవరంబొ
ముప్పుదప్పిన ముదుసలి ♦ యెప్పుడైన
సేయఁదగినట్టి పనులను ♦ సేయఁగలఁడె. ౧౨౨

వ. అయినను తొల్లింటి బాముసఁ జేసికున్న కసటునన్నాకు కొడుకులు లేనిది కొఱంతగలదియై మిగిలిసుగంబు దప్పించినది గావున మీరు వివరించు వివరంబు తేటతెల్లముఁ జేసి బిడ్డలుఁగలుఁగు తెఱంగు లెట్టులనో యేర్పరించుటకు మీయట్టి పెద్దలవలనం గదా కొంకులు విడుచుట యనుటయు రుసిచందురుఁడు. ౧౨౩

ఉ. జవ్వనిమిన్న కోమలిఱా ♦ సారెకు సారెకు మీతలంపులో
నెవ్వఁగ నొందనేల తొలి ♦ నిండిన దోసము మూడువంకలుఁ
నివ్వటిలంగ కన్నకయు ♦ నెప్పరియొక్కటె బుట్టుదానిచే
మవ్వపుముత్తిగల్గు విసు ♦ మానపువంకలడంగు బిమ్మటన్. ౧౨౪

గీ. వెలయముప్పొక లెటిగిన ♦ వేల్పుతేని
చెలిమిఁగావించు మగలాగు ♦ సేతతోన
తనివిసనఁ గొల్చికొడుకు నో ♦ క్కనిని గనును
గానయిలుఁగూర్చి పొమ్ము మ ♦ క్కసగు తలఁపు. ౧౨౫

క. నావినిరుసి మీసరకున
కా వెలఁదుక బలికెముగిలి ♦ నందించెడిదా
వావిరి మువ్వంకలు దిగి
బోవుటెటుల చక్కఁజేయు ♦ ప్రోడయెవండో ౧౨౬

సీ. అదిగాక కలుసాన ♦ నొదవిన దానిని
ముప్పోకలాడేల ♦ ముట్టుకొనును
ముట్టుకున్నను లాఁతి ♦ ముద్దుగుమ్మలఁ జాల
నెనరు నించుటకేల ♦ నెగడుచుండు
నెగడెపోయతఁడేల ♦ నేనున్నతావున
కరుదెంచు నయ్యత ♦ గ్గనకబొమ్మ
గ్రుడ్డులోపలి పజ ♦ కూరిమిఁగాచఁగ
దలఁచియుండెను గాదె ♦ తల్లిదండ్రి
గీ. వాను బత్తులఁబ్రోవఁగ ♦ దలఁచిపుడమి
కరుగుదెంచునో లేకయీ ♦ యన్నుమిన్న
నొక్కరితఁ బ్రోవ నేతెంచు ♦ నోకలంకు
వీడిపోదె ప్రహారసంబు ♦ విట్టపీఁగ. ౧౨౮
మ. అదిగాకింతకు వెన్క బాముసయహా ♦ కూఁకూసచే కొన్నమై
కొమకుల్ నాకుపటారిసుద్దులను వా ♦ క్రుప్వంగమీ కందగున్
ముదితన్ మేమెటుగాంచ గల్గుదుము బె ♦ ప్పుస్మర నీముద్దబె
ల్లిశవా దోసఁకులీఁగు బెట్లగునొ తా ♦ ల్మిన్ దెప్పి పున్నింపవే.
క. సిరిపెనిమిటికే తలలో
దురుసగు నేతలనుఁజేసి ♦ త్రుళ్ళెనొనాకున్
దరవడిగఁ దెలియబలుకుము
పరిపరిడెందంబు చెదరె ♦ బమ్మెరఁగలిఁగెన్. ౧౨౯
వ. అనినవిని రుసినూనికంబు నెట్టన రెట్టించిన సంతసంబుట్టిపడ నా దిట్టరులఁజూచి మీరు తలంకకుడు మీతలంపొడఁగూడు దానిని తేటతెల్లమిఁజేసెదనని యిట్లనియె. ౧౩౦
గీ. మునుపు బహులాశ్వుడను రాచ ♦ పులికివేల్పు
తపసిరాయఁడుఁ దెలిపిన ♦ దానిమీకు

తేట తెల్లమి జేయుదు ♦ తిరిగితొల్లి
బాముననుఁ జేయుదురుసుల ♦ వడఁతికతను ౧౩౧

సీ. మునుపుసీత మగండు ♦ మొనసిత ండిరి యానఁ
కలికితో తమునితో ♦ కానకేగి
పంచవటిని నాకు ♦ పాకసుగట్టించి
సుగముగా నుండఁగ ♦ శూర్పనఖయ
నెడు చెలియే తెంచి ♦ నేలనాయని చక్క
దనమునఁ జూచి త ♦ త్తరముగదుర
వలరాయునకి మాఁడు ♦ వలరాయుఁడగు వీని
పొందులేని పలంతి ♦ పాటుగుపాటు కె

గీ. యనుచు మదినెంచి సంతోస ♦ మగ్గలంప
తాను వలపుమిటారియై ♦ దగ్గరించి
కలికిచూపుల జూచుచు ♦ కలిమిడిగను
బలికెమొత్తని మాటల ♦ బుస్మరించి ౧౩౨

ఉ. రాచకొమార నాకువల ♦ రాయని కన్నను మిన్న వొటచే
దోచెను పెండ్లియాడికల ♦ తోయము తీరు మెలంగవచ్చితిన్
బ్రోచెదవో మతిం వెతల ♦ ద్రోచెదవో విపరింపుమన్న నా
రాచకొమారుఁ డొద్దికను ♦ రావణు చెల్లెలితోడ నిట్లనున్ ౧౩౩

గీ. మెలఁత నాతోడబుట్టువు ♦ మెలఁతలేక
యున్నవాడదె వానితో ♦ నున్ననీకు
జేజెపట్టునఁ గలమంచి ♦ జెందవచ్చు
ననినరక్కసి విని లక్ష్మ ♦ ణుని కదిసియు. ౧౩౪

ఉ. ఓమగనీదు చక్కదన ♦ మువ్విళులూరఁగ సేయవచ్చితిన్
నామదికోర్కె దీర్పుమని ♦ నాతుకబల్కిన నవ్విలక్ష్మణుం

జోమడఁతీన నుంగొనిన ♦ సూడిగ మెప్పుకు సేయువాడనా
తోఁమటికన్న నగాడిగెవు ♦ తొత్తునటంచని బల్కరేపజల్. ౧౩౫

క. ఆనివిని యిద్దరిచెంగటి
కిని యిటునటుతిగ్గితిగ్గి ♦ కేగుచునుండన్
గనియొక్కటాలు బతిమును
గొనుచశరధుకొడుకు వలపుఁ ♦ గొనకయెనుండన్ ౧౩౬

ఉ. చక్కదనాల కుప్పయగు ♦ చానను గ్రమింగిన నన్నుగొందురం
చొక్కమొఱుం దలంచిమఁరి ♦ యుయ్యెలయై జెలువొంద గ్రమింగబో
నక్కటయంచు ముక్కుచెవు ♦ లంటగగోయుమటంచు నన్నబీ
తెక్కఁగ జేయునట్టులోన ♦ రించెను తమ్ముఁడుకాఁకు దొల్గగన్.

గీ. ఇలుముకు చెవులుదరిగిన ♦ యింతియోగి
యన్నయగు రావణునితోటి ♦ యున్నదున్న
యట్లు వివరించి సీతహరా ♦ యలను దెల్పి
తెచ్చుకొననట్లు జేసి య ♦ త్తెఱవకౌగిలి ౧౩౮

గీ. అంతటనుబోక నాక్రేని ♦ కంకియపడి
పుష్కరంబను తీర్థము ♦ బోయియచట
మగపజయు సల్పుతబసు నె ♦ మ్మదిగసేయ
బూనివిరికందువను చాల ♦ పూనిక్కఁ జేసి. ౧౩౯

గీ. సరవివదివేల యేఁడులే ♦ సుమలేక
మిత్తిగొంగను మదిలోన ♦ హత్తుకొనుచు
సేయగా వెండికొండను ♦ సీమగలుఁగు
గిబ్బతత్తడి రాతుతా ♦ కేరినిలిచె. ౧౪౦

ఆ. నిలచిదుగ్గి మగడు ♦ నెలఁతయేమిటి కోరు
కొనెదవేమొ తెలియఁ ♦ గనుపగుచుమ

టంచు బలుకలేను ♦ దవరఁగా నిట్టను
వేఁల్పువేల్పుకొండ ♦ విడిచి చేజె. ౧౪౧

క. నాకోరిక వినుపించెద
చౌకనొనర్పంగవలదు ♦ చక్కని వాఁడా
రాకొమరుఁడు రామునికై
చేకొనుమదికోర్కె బోఁడమె ♦ చేయుమన సనెన్ ౧౪౨

క. ఒకటాలు బత్తెముబట్టిన
పకపకనగు మొగమ్మురాచ ♦ పట్టిసిచే ప
ట్టకటాసాగునె యూఁర్కొ
మ్మ్రకరుంగునె వానిమెడద ♦ ముందగుకోర్కెల్. ౧౪౩

గీ. ద్వాపరములోన తుదకును ♦ తాతతండ్రి
చెలఁగి దేవకికిఁ బుట్టి ♦ చెనఁటిప్రజను
ద్రుంపగావచ్చి నిన్ను చే ♦ నింపుగలుఁగు
కలవమును గొని యేలును ♦ గారవమున. ౧౪౪

గీ. అనుచు కోరినకోర్కెలు ♦ యుగ్గికంటి
యొసఁగియేగిన పిమ్మట ♦ నొక్కపొద్దు
తోడనున్నంత వరకును ♦ తొలఁగనిమెద
రాగవునిపైన మెలఁగఁగ ♦ రానయుండి. ౧౪౫

వ. బాముబామునకు పూవిల్తునకు పూవిల్తుఁడగు రాగవుండు దప్ప మరియొకరి నాకఅదకు తేఁడుఁ గాఁడని తలంచుచు నుసురులను వదిలె అది వెండియు ద్వాపరము తుదకు మధురయనెడు పట్నంబున కంసునికి బానిసెతనంబు నేయు కమలకోమలులకు జగము తల్లియగు చాలుపేరిటి సన్నవలఁతిని చెరబట్టించిన దోసంబీ బామునగల వేసంబునకు మువ్వంకలు గలిగించి కుబ్జ నాపేరట జెలువారుచుండుశని. ౧౪౬

క. ఈరవళితొల్లి తటిలోన్
సీరామునికిం దోసంగు ♦ జేసిన దోసం
బారంగ శూర్పణఖయును
బారుగముచ్చంకలలఁగు ♦ బామును బొందున్. ౧౪౮

ఉ. ఆతటిలోన రామునిక ♦ యూరెయొనర్చ్నసె బ్రబెల్లయున్
దాతదలంచి చూచితిగ ♦ వంకలుగుజ్జుతనంబు నిచ్చియీ
నాతుకశాపలంబు: జన ♦ నల్లసి దేవర కాచునంచు మేల్
వ్రాతలువ్రాసె నీతలఁపు ♦ వాటెము సాగునుబోందు వేడుకన్.

గీ. మంచివారలఁ బ్రోవఁగ ♦ మటియు చెడ్డ
వారిఁద్రుంపఁగ బాసుంది ♦ పాడినిలుప
నేలఁబుట్టును కటివేల్పు ♦ నీకుశూర్ప
ణఖయును నెలంతకలుఁగు వి ♦ న్నాణెముగను. ౧౪౯

సీ. అనితొల్లికతఁ దెల్పి ♦ యుగాగుమించవి బల్క
మరికొక్కఁ దెల్పె నె ♦ మ్మదిగనాకు
బుట్టెడుకొమరిత ♦ ముచ్చంకలలరిన
కటివేల్పుతోడఁ జ ♦ క్కనగుననుచు
నుడిగితిరయ్యయో ♦ పుడమిని దేవర
యెచ్చటఁ బుట్టునిం ♦ కెచట బెరుగు
నెవ్వరెవ్వరిఁ బ్రోచు ♦ నెదిరించుమూర్తుర
నెవ్వరిఁ దెగఁజూచు ♦ నవ్వడిగను

గీ. ఎట్టిపున్నెపువానికిఁ ♦ బుట్టఁగలఁడొ
వారివక్కణమంత య ♦ వ్వారిఁగాఁగ
తెలియఁబలుకుఁడు నాయెడఁ ♦ దిరముఁగలుఁగ
కనికరంబార కన్నయ్య ♦ కతనువినెద. ౧౫౦

వ. అని వేడుకొనిన నక్కమలకోమలులకు తపసిరతనం బిట్లనియె.

క. మీఁపీఁడు జేసికన్నగు
దేవకుఁడను రాజుకూఁతు ♦ దేవకియనఁగా
రావెలఁదుక యందుఁగతి
దేవరయుంబుట్టి జగము ♦ తీరికసేయున్. ౧౫౨

వ. అదెట్లంటిరేని నేలవడంతి గోరిన తీరుగ, నేలకేతెంచి వలుగాకి పజల నెల్లఁ దునిమి, యెవరిచే యెవరు బాగుపడవలయునో, చావు నొందవలయునో, అట్టివివరంబులు, నెరవేర్చి వ్రేపల్లెలో నందుని యింటనుండి కాఁగలచెయ్వుల జరుపుచున్నంత కంసుని పంపునయ క్రూరుండనువాడు మధురయను ప్రోలికిరా రాచదారిఁ గన్నయ్యయే తెంచి నీకుఁబుట్టుగు నొందు మూఁడుపంకలు గలచుగుదకు.

ఉ. చక్కఁదనంబు లిచ్చునని ♦ జగ్గెడునక్కణమంతఁ దెల్పినఁ
జొక్కుచు కోమలిం దన ♦ జోటికతోఁ రుసి చందమామకున్
ప్రెుక్కఁకరంబుగాఁ జెలువుఁ ♦ బొందినుగంబుగఁ బ్రోలుచేరియుఁ
మిక్కుటమైన బుత్తులను ♦ మేలుగనుండిరి నోలలాడుచున్. ౧౫౩

గీ. అనుచు వివరింప ♦ విన్వచ్చు ననుగుకొడుకు
కొమరుడిట్లని బల్కె మ ♦ క్కువ చెలంగ
వెన్నునిను మాళమగు కత ♦ విరివిసేయఁ
దగుదువనరసి తెల్పు సం ♦ తసముతోడ. ౧౫౪

సీ. ముందుపోకులపాలు ♦ నంగిపుట్టిన రాచ
తరటులనెల్లనుఁ ♦ దాల్పలేక
పుడమిబమ్మనుఁ జేరి ♦ యదుగులపై వ్రాలి
తనపాటుదెల్ప ద ♦ త్తరముతోడ
వేలుపు ముక్కంటి ♦ వేలుపు పెద్దయు
పుడమి చేడియఁగూడి ♦ పోయిపోయి

పాలకడలిఁ జేరి ♦ ప్రాఁజదువులతోడి
ముప్పోకలాడెద ♦ మురువఁ బొగడి

ఆ. తాముపచ్చు సుద్ది ♦ తప్పకఁ జెప్పిన
వినితలంపుఁ దీర ♦ వినఁగఁబలికె
వేల్పులార మీరు ♦ వేంచేయుఁడిక్కల
కేదుఁదీర్పఁగలుఁగు ♦ దీకలంత. ౧౫౬

ఆ. మీరలేగి నేం ♦ మీఁద గుపాళులఁ
బుట్టియడు కొలాన ♦ మురుపుఁజూపు
డటులనందమారఁ ♦ నచ్చరలాదరఁ
బూజసేయనాకుఁ ♦ బుట్టుఁడెలమి. ౧౫౭

ఆ. రుసులు నెల్లఁ బోయి ♦ రూపసిమొలఁతలై
గొల్లవారలయ్యు ♦ తెల్లనైన
యాలగుంపులయ్యు ♦ మేలిమిజమునకు
పొంతతిగియలయ్యుఁ ♦ బుట్టుఁడనుచు. ౧౫౮

క. పనిచియు తానుంగలువల
యనుఁగుకొలమునందుఁ బుట్టు ♦ వగువను దేవుం
డను దొరకుఁబుట్టి తోడ్తో
డనె కంసుండనెడు సోకు ♦ డా కలకెదలోన్. ౧౫౯

ఆ. తండ్రిబీతు నొంది ♦ తత్తరమున బావఁ
జేతఁబట్టుకొనుచు ♦ చెలఁగిత్రోవ
నడువతలుపులకును ♦ నాటినబీగముల్
తొలఁగిపోవఁ బోయి ♦ కలఁతదొలఁగి ౧౬౦

చ. జమునను దాటినందుని ప ♦ సందగు మేడనుఁ జేరిలోగిట
న్గొమరితతోఁ బరుండినయ ♦ నుంగుయ శోదవలంతి సెజ్జపై

కొమరునిఁ జేర్చి బిడ్డఁగొని ♦ కుమ్మరితో ల్తటి బందెకానకున్
గిముకిమవచ్చి చేరనది ♦ కేవురు కేవురటంచు నేడ్చినన్. ౧౬౧

గీ. అత్తరిని కంసుడా నాదు ♦ నాలకించి
కత్తిచేఁబూని దేవకి ♦ కైనిఁ జెంగు
బిడ్డపుడమినిఁ బడవేయఁ ♦ బెగడి పైకి
లేచి తనమేను బెంచియు ♦ లెక్కఁగొనక. ౧౬౨

ఉ. ఓరిగరాసనిన్ దునుము ♦ టొప్పునె దొంతకురంగ టంగలం
దూరకనిన్నుఁ జంపఁగలఁ ♦ డొక్కఁడు కారదెదగ్గరించెనా
రారజగంబు కొల్లలన ♦ హాకడుఁబెట్టిన యన్నమొక్కటై
జేరెనటంచు తాను పెను ♦ సిల్గులమాటలుఁ దెల్పిపోయినన్. ౧౬౩

క. తనమంతిరి కొలమును గనుఁ
గొని తలపోఁతలను చాటు ♦ కుందుచుఁ జేయన్
విని పూతనయను రక్కసి
దనగుండెనుఁ గల్గుతీరుఁ ♦ దాగ్గణ జేసెన్. ౧౬౪

మ. వినుమోతేశ తలంకు డెందులకు వే ♦ వేగన్ గొమార్తెల్గొమా
ళ్లను వెల్గొందెడు నూరుమెట్టి యులు ని ♦ ల్లుంజూచి సంతున్ననా
చిని పాపన్ వెసఁజంపి వచ్చెదను మీ ♦ నేమంబుచేకూరుదా
నిని నీమిత్తలుఁ బెగ్గడల్ సరియునన్ ♦ నెగ్గింతు నీ గుట్టులన్. ౧౬౫

గీ. అనుచు చెప్పినమాటల ♦ నాలకించి
తనకు రంగటమెఱఁగెడు ♦ ననుఁగుకాండ్ర
నాల్గుదెసలకు బంపి వి ♦ న్నాణమైన
గుండెతో కంసుఁడుండెను ♦ కూళలంత. ౧౬౬

సీ. పురిటింట బిడ్డల ♦ బొలియజేయు మటంచు
కంసుండు బంచిన ♦ కదలివేక్క

నూరూర నింటింటి ♦ సొరుగదిరిగి వే
సారకమఱియొక ♦ తూరిదిరిగి
విసము చన్నులఁ జొన్పి ♦ పసఁగల మేనితో
పసిఁబాపలను జంప ♦ పాలనిచ్చి
వలపించి పజలను ♦ వాలెమ్ములోఁ గాని
పూతనయను పోకు ♦ పువ్వుఁబోడి

ఆ. నందునన్న గొల్ల ♦ మందకువిచ్చేసి
పాప యున్న జాడ ♦ పట్టిచూచి
రాయశోద యుంట ♦ రాసతోఁ గన్న యా
కేవు కేవురనుచు ♦ కేకవినుచు. ౧౬౭

ఉ. లోపలి కేఁగుదెంచియొక ♦ లోపల మెచ్చుచుఁ దొట్లనున్న యా
పాపనిడగ్గరించి పసి ♦ పాపడ నాచవిగల్గు పాలన
య్యాపమువ్రాం జెలంగయు ♦ రానును వేల్పులబోన మింకపాల్
చేపిదగ్గఁ గొనం దగును ♦ చేకొను జేజేలయుండ బాగముల్. ౧౬౮

క. చిటిపొటిమాటల తనపాది
గిటికిని లే నెత్తివాయి ♦ కిసి చన్నియ్యన్
గుటుకు గుటుక్కని పాలొక
గుటుకను మైవిరచినిల్గి ♦ కుత్తుఁకఁ గుముఁవన్. ౧౬౯

చ. గుటుకు గుటుక్కటంచు నొక ♦ గ్రుక్కెడు పాలనుఁ బీల్చినంతలో
తటతట గుండియున్ వడక ♦ దప్పినగుబ్బలుగల్గు మేనితో
జిటజిటలాడుచుండ గుడి ♦ చెన్ మఱి రెండవ గ్రుక్కయప్పుడ
క్కటకటమై పరాకుగొనఁ ♦ గాపసిబాపడునీడ బోవకే. ౧౭౦

సీ. మూడవగుటు కకు ♦ మురువగు మైనిడి
యిక చాలుచాలని ♦ యొత్తుఁబడిన

విడువక మఱియును విసపుపాల్ గ్రుక్కను
పీల్చిన నసిజెడి ♦ పెంచిరయొడలి
రక్కసిరూపున ♦ రక్కసనపై బడి
యాడఁగ గొల్లెత ♦ లరసియరసి
మాయురేయిది యెంత ♦ మాయఁగాడి యటంచు
మనముద్దుఁబాలని ♦ మనుచుజేజె

గీ. యనుచు వేలుపు బొట్టిడి ♦ యాయశోద
కడకు గొంపోయిదించిరి ♦ కప్పురపడి
గొల్లలందరు గొడ్డంట ♦ గొట్టిదాని
గాలిచిరి పోయెనది మంచి ♦ కలఁకుసకును. ౧౭౧

సీ. మున్నెల్లకుఱ్ఱఁడై ♦ మురయుచు దనకాల
బండిపోకును గూల్చె ♦ గుండెలదర
నీరాఱు నెలలలో ♦ నెగసికసువుసుడి
నల్లఁద్రాప్రడుఁ బట్టి ♦ డుల్లసేసె
పిన్నపాయమునాడె ♦ మన్నుదింటివె యనఁ
దల్లికి నోటిలోఁ ♦ దాతగ్రుడ్డు
లెన్నియో జూపించె ♦ నింతలోఁ దపసియౌ
గర్గునిబిలిపించి ♦ కన్నతండ్రి

గీ. రమణతోఁ బేరుఁబెట్టించెఁ ♦ రామకృష్ణు
లనఁగ పెంపొందియన్నతో ♦ నాడిపాడి
హారుసమిగు రొత్తదామున ♦ ల్లారుముద్దు
తల్లిదండ్రుల కిచ్చుచు ♦ నుల్లసిలిరి. ౧౭౨

శా. ఆలోఁ ద్రేఁతల యిండ్లలోఁ దిరిగిరు ♦ ట్లద్దింపుగా నిడ్డమే
ల్పాలుం బెర్గులువెన్న చట్లపయి కే ♦ ల్లైవన్ దరిఁ లేక తా

ఱోలం బీటలువేసి యెక్కి పసుమా ♦ యుల్ దియ్యలేక న్వడిన్
గోలందూఁ టొనరించి దారకుచెయిం ♦ గుత్తించి ద్రావెన్మసన్.

ఉ. వెన్నుఁడు సేయునేతలకు ♦ వ్రేఁతలు నోర్వఁగలేక పోయిమా
విన్నపమాలకించుమని ♦ వేఁడుచు నీకొమరుండు పెర్గుపా
ల్వెన్నలనక్క నీకయిలు ♦ వీదులదాఁగి నరానకావలిన్
గన్నెలనుంచి బోవకడ ♦ కన్నెసమూతికిదుద్దిపో మెదున్. ౧౭౪

క. మగనాలి నొకతెఁ జేయు
మగనికిసిన్ దెలుపుతీరు ♦ మగపోడుములున్
దగవివరింపఁగ నాకుం
దగుదువటంచని చెలంగుఁ ♦ దమితోలాగెన్. ౧౭౫

క. ఏమనిఁజెప్పుదు నమ్మరో
మామామాయిండ్లకును మెట్టి ♦ మనజవ్వనులన్
వేగారు కన్నుసన్నల
దామగ పనిసేయజొచ్చు ♦ డగవెయశోదా. ౧౭౬

ఆ. నాకొమారుడింట ♦ నమ్మి నిద్దురఁబోన
దూడత్రోక జుట్టు ♦ తోడఁగట్టి
కొట్టినంతనీడ్చె ♦ కోయనియతదేడ్వ
నగుచు చూచెతగవె ♦ తొగలకంటి. ౧౭౭

క. కలవారి కొడుకటంచని
పలువితముల నోర్పుఁ గల్గి ♦ పబలితిమమ్మా
చెలియెట్టులఁ జెప్పెదొబు
ద్దులు పసిపాపండు సేయు ♦ తొడుసులుగావె. ౧౭౮

ఆ. అనుచు దెలిపినవ్రేఁతల ♦ ననిపికొడుకు
నేతలను పాటిబట్టక ♦ చెలఁగి యొక్క

పూఁటపెరయింటి కేగి యిం ♦ పుగను పెరుగు
ద్రచ్చిలించియు దాగెను ♦ బుడుతఁ జూచి ౧౪౯

ఆ. కేలకోలను దూలించి ♦ జాలిమాలి
దుడుకుపనులను జేసితే ♦ దొంగయనుచు
కోలజళిపించ బరుగెత్తి ♦ గుమ్మముదరిఁ
జేరి కంబాలనడుమను ♦ దారుచుండె. ౧౫౦

శా. అమ్మా యెన్నడు సిట్టిచెయ్వులను నే ♦ యంబోనునన్ గొట్టకే
నెమ్మిం జూడుము వ్రేతలాడు నుడుగుల్ ♦ సిగుండెడుం దామనన్
నమ్మంబోకు మటంచు వేడుకొని వి ♦ న్నాణెంపు గందమ్ములన్
ముమ్మారంబుగ నీరుఁ జాఱులలి ♦ మోముం ద్రిప్పి తా నేడ్చినన్.

చ. విడువక యయ్యశోదచెలి ♦ వెన్నునితో సరిదిగ్గి మోమునన్
బుడిబుడిచేఁ జెమర్పనికఁ ♦ బోయసికట్టనుఁ జూపి పట్టఁగా
నెడయయి తల్లికిన్ననను ♦ లెచ్చోనటంచును చేతజిక్కనన్
బుడతసి ప్రూకుటోటికి ♦ బొట్టకుఁ ద్రాటనుఁ గట్టెఁ గట్టినన్. ౧౫౨

గీ. పోరుతపసితిట్టు ♦ పొంగుజక్కుల తే
కొడుకులిరువు రేగి ♦ పుడమిజముల
పొంతజోడు మద్దు ♦ లెంతయునై యున్న
వానికడకుఁ బోయి ♦ వ్రాలె బోల. ౧౫౩

గీ. రక్కసుల చాలబెట్టెడు ♦ రాపిడికిని
నిరివిపేరిఁ బల్లె విడనాడి ♦ బృందయనెడు
కానలోఁ జేరిగొల్లలు ♦ కడకఁ గక్కి
గొలువఁగానుండె సుగములఁ గొనినతారి ౧౫౪

గీ. తేఁగపేరిటి సోకును ♦ లేమిఁ జేసి
కొంగరక్కసుఁ జీలిచి ♦ చెంగుమీర

యఘుడనేఁడు పోఁకునప్పమై ♦ యులరనోటఁ
జొచ్చిమెఁజీల్చి గొల్లల ♦ జోకమునిచె. ౧౮౫

సీ. జమున పొంతను గొల్ల ♦ చట్టముతోఁ నద్దిఁ
గుడుచుచు దూడల ♦ గుంపులొకటఁ
మేయుచునుండఁగ ♦ మిందోవరుల పెద్ద
యేతెంచి లేఁగల ♦ నెత్తుకొనియు
మరుఁగుబడన్ సేయ ♦ మానకకన్నయ్య
దవ్వుగా లేఁగలుఁ దాటెననుచు
మీరలీ సద్దులఁ ♦ మ్రింగుడటంచని
వెతుకఁగా నేగెఁ ♦ వెనుకనెమటి

గీ. నలువవిచ్చేసి గొల్లపి ♦ ల్లలనుఁ గవిని
దాచి తనచోటికరిఁగిన ♦ తలనుకట్టి
నకుఁడు వేంచేసి బమ్మమ ♦ చ్చరముఁ దెలిసి
వేలెఁపిల్లలలేఁగల ♦ వేసమూని. ౧౮౬

క. మేపెడువాడుం దానయి
మేపుచు మలుపుచునుఁ దానె ♦ మేయుచు నిండ్లన్
బాపలు తల్లులు లేఁగలు
జేపెడు నావులనుఁ గలసి ♦ చెలమిగనుండెన్. ౧౮౭

గీ. ఇటుల నాన త్తిఁగలుఁగగ ♦ నింటియుండు
కొనయుండలి చెరలాఁడఁ ♦ గా మఱి పెఱ
వాఁగానావులకు గొల్ల ♦ వారలకును
కొనుపించకఁ దానెమై ♦ గడిపెనేడు. ౧౮౮

ఆ. ఒంటిప్రోఁగొక్క నాఁడుమే ♦ లంటివచ్చి
గొల్లబుడుతల దూఁడల ♦ గుంపులఁగని

తొలిటిచూపులు విడనాఁడి ♦ తుల్లఁదూఁగి
కలిమి చెలితేఁరూపులఁ ♦ గలిఁగెనేమొ. ౧౪౯

గీ. అనుచు కటివేల్పునడుచుచు ♦ న్నంతనలువ
వచ్చి క్రేవుల వ్రేపసిఁ ♦ బాపలెదుర
మొలఁగఁగాగని తనుఁదాఁచు ♦ మలగవికినిఁ
బోయి నిదురించు క్రేవులఁ ♦ బుఱుతలఁగని. ౧౫౦

ఆ. బమ్మగుడ్డులోని ♦ పజలనెల్లను సేయు
నట్టినన్నెదిర్చి ♦ యడరులేకఁ
బుట్టఁజేసె గొల్లఁ ♦ బుడుతలఁదూఁడల
నేమిఁజెప్పవలయు ♦ నితనిపగ్గ. ౧౫౧

మ. అని లోలోనఁదలంచుచున్నఁ దలలో ♦ నయ్యారె కన్నయ్యరూ
పునుఁదప్పన్ జగమేమియుం గనక్రము ♦ బ్బున్గప్పఁదోడ్తోడ మే
ల్కని నేనెంతటిమోసపోతి జగము ♦ ల్గావింప మన్నింపగ్రి
న్నన సోలింపఁగ మన్నియాండితనినే ♦ నాగెల్చియోడించుటల్.

వ. అని తలంచి యుంచుడిగ్గి కేల్ తమ్ముల నెదుటఁగీలించి జోహారు లోనర్చి తనవలన జరిగిననేరంబు సైపుమని యగ్గించి వెండియు.

క. ముమ్మారుహాజ్జఁ దమ్ముల
నెమ్మది తలబోమిడికంబు ♦ నెలరతనపుడాల్
గ్రమ్మఁగ మ్రొక్కిడి పొగడుచు
నిమ్ములకై యతనియాన ♦ నేగెఁగోని మసన్. ౧౫౪

వ. వెండియు.

సీ. ఆవుపేరిటి నల్లఁ ♦ ద్రావుఁడుఁ దెగటార్చి
తనయన్నతోఁ బ్రలం ♦ బునిఁ దునుమఁగ
నేసికాళియుఁ బట్టి ♦ గాసిలఁగావించి
మడుగులో నీటినిమంచిఁచేసి

ఆలమందలు గొల్ల ♦ లార్చుచు కేల్మోడ్ప
కార్చిచ్చుమ్రింగి చో ♦ కృష్ణుఁ గాచి
చెలఁగి వ్రేతలమేలు ♦ చీరెల ముచ్చిలి
తబసులయిల్లాండ్రు ♦ తగిఁ బగిది

గీ. తెచ్చియిచ్చిన మేల్ బువ్వఁ ♦ దినికడంగు
పెద్దగొల్లలు సురతాణి ♦ పేరజరుపు
జన్నమునుమాన్చి గుట్టక ♦ చ్చంపుబత్తి
జేసివిందులొనర్చినఁ ♦ జేజతేఁడు. ౧౯౬.

ఉ. కినుకన్ దొమ్మిదిమబ్బులంగలిపి ప ♦ గ్గెన్ బంపవిచ్చేసియు
ల్లనవ్రేపల్లెను బృందకానఁగురియన్ ♦ లావైన రాల్ జల్లులన్
గనిగొల్లల్మొఱవెట్టి కావుమనఁగా ♦ గట్టాక్క కేల్ గోటితో
డనె లేనెత్తివటారి వ్రేఁతలనువ్రే ♦ లర్క గిల్మిరూల్మందలన్. ౧౯౭

వ. జాకండ తన నెఱజాణతనంబున వినువీఁడు నాయం డేటురాతిరి బవళ్ళు వానఁగురిపించిన సుంతైనఁదూఁటకున్నంత నెవ్వరపడి జుట్టుజట్టునన తెంచి నేలనుఁబ్రోవఁగాఁ బుట్టినముప్పోకలాఁడుఁ గాని మానిసిఁగాడని తెలిసి నజ్జదమ్ములకొంగి యగ్గించి యక్కన్నయ్య యానతింగొనిఁ దన కొంకికిన్ జనియె నంత నొక్కనాఁడు తామరపొక్కిలికైపస్తుండు పూట నొరునాడునందుంచు జమున జలకంబునందానం బాడుచుండ సందరపుఱేని బంటొకండతనింబట్టుకొనిఁబోవఁ కఱివేల్పది విని వాని గొంటికికింజని తగిన మన్ననలం జెంది పితరునిందెచ్చె కావున నాప్రోడగాఁతుగొనియాడ నెవరితరం బిదియుంగాక. ౧౯౮

కం. తత్తరములేక వెన్నుఁడు
కత్తెరపున్నమఁ జెలంగఁ ♦ గల నెలలోనన్

సత్తువఁగనొక్కరేయిన్
బుత్తెఁగగుంపనెడు సన్నఁ ♦ బొందినకానన్. ౧౯౯

మ. మరుగంజోగుల గుండెదామరలు వే ♦ మాఱున్నలారింప సం
దరఫుంగూఁతురు చన్నుబంతులను ని ♦ ద్దాపుల్కలుంబుట్టఁగ
క్కురిమారాల్గరఁగన్ దలిర్పఁ జిగి మో ♦ కల్దీవెలుంజెట్టులే
సరికెందామరక్రేఁగనుందుగలలె ♦ స్సంజూడ్కిసొంపారఁగన్. ౨౦౦

ఉ. పిల్లనఁగ్రోవిబాడినను ♦ ప్రేచెలుతెల్లరు విన్కితోడనే
చల్లనజందమామ వెసఁ ♦ జల్లఁగ రాతిరివచ్చి వల్పుఁజొ
త్తిల్లఁగవట్టువా చనులఁ ♦ దద్దినకస్తురిగందముంజవా
దెల్లనుమేనుసంటచెలు ♦ వెక్కఁగఁగౌఁగిలియిచ్చివెండియున్. ౨౦౧

కం. ప్రేఁతయువెన్నుఁడుమఱియున్
ప్రేఁతయువెన్నుండునిట్లు ♦ వేలకువేలున్
జేతులు బుజముల నిడుకొని
బ్రాఁతిగవట్టువగనిలిచిబాడిఁదిరుఁగుచున్. ౨౦౨

తే. గీ. జోటికలువెన్నుఁడీతెగ ♦ నాటలాడు
హాదనుఁజూడఁగ పడునెని ♦ మిదియుగణుతి
బమ్మపూటలు నొక్కరే ♦ బవలుఁజేసి
హాళిఁజెలువందప్రేఁతల ♦ ట్లాటలాడ. ౨౦౩

తే. గీ. ఇటులప్రేతలతోఁగూడి ♦ యించువిల్తు
దురములోఁగలమేరకుఁ ♦ దొంగలించి
పలువితంబులవారితో ♦ జలకములను
వేడ్క నాటాడిబంచెన ♦ వ్వెలఁదులమఱి. ౨౦౪

కం. అబ్బురమగు చెయ్వులత
బ్బిబ్బేమియులేకఁజేసి ♦ ప్రేముడిమందన్

గుబ్బకొనుతల్లిఁదండ్రుల
నిబ్బరమునుఁజూచి మదిలె ♦ నిండినవేడ్కన్. ౨౦౫

వ. అంత సంతుకొఱకు తోఁటంజేగిన కమలకోమలులు రుసినానసొంది సుగంబుగా నిల్లుంజేరి. ౨౦౬

క. ఉన్నంత కొన్నినాళ్లకు
క్రొన్ననవిలుకాని రంతు ♦ కొనసాఁగఁ మే
లెన్నుచు చెరలాడెనుఁ దల
గ్రన్నన నెల మసలెను బయ ♦ కారమెలర్పన్. ౨౦౭

గీ. కొలఁది నడుకలపసఁ దీఱె ♦ కోర్కెలూరె
చిట్టుముఖి మీఱె, చెక్కుల ♦ చెల్వుఁజాఱె
పెలుచమున్గోరె, మోము వె ♦ ల్వెలుకవాఱె
పొట్టయలరారె చవులనుఁ ♦ బొందగోరె. ౨౦౮

గీ. అసలుఁ బుట్టుగుపైప్రాలు ♦ మిసిమితేటు
లసఁగ నలుపెక్కె చనుమొన ♦ లలరెఁ జెలికి
దపసి కన్నాపవెలుఁగులఁ ♦ దనరుకేలువ
యునఁగ పొక్కిలివిప్పె న ♦ య్యతివకంత. ౨౦౯

క. చీటికి మాటికి మన్నన్
బోటికిఁ దినబుద్ధివొడమె ♦ పోటుకున యులఁతల్
వాటిలె నిట్టూర్పదగెను
నేటుఁగ ముమ్మాసము నెలలు ♦ నిండినయంతన్. ౨౧౦

ఆ. మంచితోయమునను ♦ మగువకు గన్నెక
బుట్టెనమ్మ లక్క ♦ లుట్టిపడఁగ
సంతసంబుతోడ ♦ సలిపిరి పురుటాలి
కి పదిపూటలపుఁగఁ ♦ గేరుచపుడు. ౨౧౧

ఆ. చానలెల్ల జెలికి ♦ సంపెఁగినూనియు
దలకునంటి కమ్మ ♦ నలుఁగుఁబెట్టి
నీటుఁ గుల్కఁ దావి ♦ నీటిని మజ్జన
మాడఁజేసిరపుడు ♦ పోడిమిగొని. ౨౧౨

సీ. పుట్టిన కూఁతును ♦ బాడఁజూచి తండ్రి
ముత్తికిఁ ద్రోవ యీ ♦ ముగుద యనుచు
మువ్వంకలును గాక ♦ మోము కోమలికము
ముజ్జగంబుల చాల మురువుఁజూపు
ననిబెద్ద సంతోస ♦ మును సందరంబులో
నోలలాడుచు నెసఁ ♦ జాలిమాలి
తతిమీరకుండఁగఁ ♦ దగిన చెయ్వులఁ దీర్చి
బిడ్డచే గలిఁగిన ♦ బిరుదమనుచు
గీ. సాగి నందునిపల్లెలో ♦ చదలుకాఁపు
లలర బెనుఁగుచు నున్నట్టి ♦ కలికి నెలఁత
మగఁడు కన్నయ్య యెంతటి ♦ మాసినయనుచు
తెలిసి తెలియని యట్లుండె ♦ తెలివిఁ గలిఁగి. ౨౧౩

ఆ. అప్పు డప్పడాలు ♦ నరిశెలు మండెంగ
లట్లు బుబ్బడములు ♦ పిట్లు మణుఁగు
బూలు దోసెలిడ్డె ♦ నాలు నేవెలుగార
లప్పచులును బుణుఁగు ♦ లొప్పఁజేసి. ౨౧౪

ఆ. తెలుపుఁగలిగి మిగుల ♦ మిలమిల రాలెడు
జోన మణిఁటికాయె ♦ పొందుపరచి
పులుసు పప్పుకూర ♦ పులుగము ల్వేపుళ్లర
వంట లమరఁజేసి వలఁతుఁలపుడు. ౨౧౫

తే. గీ. గొప్పమొకములపులుఁగుల ♦ గొత్తెగముల
దెచ్చి వేర్వేరఁదరఁగియు ♦ వచ్చిమొఱచి
లోన మేలేరికఱుకుట్లు ♦ లూనదలిపఁ
బూని సేసిరినిప్పుకక ♦ లూనిచెలఁగి. ౨౧౬

ఆ. వె. క్రొత్తకుండలందు ♦ కోసినపాలసుల
పులుఁగునంజుడులను ♦ పొందుపరచి
కారముంచినూనెఁ ♦ గట్టాఱికట్టాఱి
పలువితంబులొప్పఁ ♦ బదిలఁబఱచి. ౨౧౭

కం. కొంతనగ్గమ్మనతియ్యన
కొంతన్బుల్లనఁగసేసి ♦ కోర్కెలొదవఁగా
యింతులు మెల్పంతులు సే
మంతులఁ గొప్పులను దుఱిమి ♦ మదిమదిమీరన్. ౨౧౮

కం. సింగారమలర నెలఁతలు
పొంగలిపాలోగిరంబు ♦ పులిహోగిరమున్
ముంగలనిడి దేవరలకు
పొంగిజలకమెదుటఁ వార్చి ♦ పొదలినబగిలిన్. ౨౧౯

కం. ఒకచేకల్లుంగొని వే
రొకచే పొలపంబుఁదీసి ♦ యొకఁడరఁగొనఁగా
సుకము చెలఁగనిచ్చుచు పే
రిమ్మకలుట్టిపడంగ ♦ ద్రావిమేలనియెదలోన్. ౨౨౦

తే. గీ. మింటితెరవర్లబోనము ♦ మించియున్న
వెట్టినీళ్ళనుచేకొని ♦ వేడుకలను
మీరఁద్రావుచు నువ్విళు ♦ లూరపెరసు
లారఁగించిరిలాహిరి ♦ నగ్గలింప. ౨౨౧

కం. కలువందుగలుఁగు గొనములు
నలరారఁగ యూనియూని ♦ కలబందుగులున్
పలుమాఁగు రొదలుఁబెట్టెఁడు
తలయూపనులెల్లమాని ♦ తరలిరి మేటుల్. ౧౧౨

సీ. ఒకఁడు పాటలఁబాడి ♦ కోకిలికి వేసంబు
బూని చిందులుఁద్రొక్కు ♦ బుద్ధిమాని
ఒక్కఁడొక్కనిబట్టి ♦ చక్కఁగఁగౌఁగిట
నొత్తికల్ద్రావించి ♦ నొదుగ సేయు
మొకసక్కెమాడుచు ♦ నొకఁడు చియ్యనునోట
బెట్టిలేదని కేలు ♦ వేయుచుండు
తనచాయదనయట్లఁ ♦ దనరతిగ్గాడిన
బట్టఁబోయితురీనఁ ♦ బడునొకండు
తే. గీ. యిటులక్రైపునువేసట ♦ యొసకరింప
మేనులూఁగఁగనడుకల ♦ మిసిమిఁదొలఁగ
నెఱులు రేగగ కన్నుల ♦ మెఱుపులెడుఁగ
పవ్వళించిరి బడలికఁ ♦ బడి తలంప. ౧౧౩

కం. ఇంతులరతనములందఱి
బంతులుసాగించి బువ్వ ♦ పళ్ళెరములలో
సంతుగబెట్టిన మెసవిరి
వంతుగమిత్తులునుతోడి ♦ బందుగులుఁపజల్. ౧౧౪

ఆ. వె. వెలఁది కూఁతుకొరకు విందులుఁగావించి
మిసిమిగొలుసులలరు పసిఁడితొట్ల
గట్టిబిడ్డనుంచి ♦ బెట్టుఁగ చెలులంత
జోలబాడిరచట ♦ మేలుమీర. ౧౧౫

ఆ. పెద్దలంతఁగూడి ♦ పేరిమిఁదళుకొత్త
కులుచకుబ్జ యనెఁడు ♦ పేరుఁబెట్టి
రేపుఁబెరుగుపాప ♦ బూటఁబెంచిరిపది
యాఁగుగణుతియేడు ♦ లరుగునంత. ౧౨౬

తే. గీ. అప్పుడప్పుడు తలిదండ్రు ♦ లబ్బురంపు
సేతలనుసేయు కన్నయ్య ♦ చెప్పుతెన్ని
మాకొమారైకు మగఁడైన ♦ మంచిదనుచు
బలుకముసిముసి నగవులు ♦ వడఁతిసవ్వ. ౧౨౭

తే. గీ. పుట్టినదిగోలెదురుసుల ♦ పోవడములు
లేకకన్నియలనుఁగూడి ♦ వీఁకనాట
పాటలనుబ్రొద్దుబుచ్చుచు ♦ పలుకువలన
కన్నయగొనాలనెల్ల చ ♦ క్కవనిఁదెల్పు. ౧౨౮

ఉ. మంతయశోదయింటికిని ♦ మాటికిమాటికివచ్చి పోవువా
రందఱు నల్లమేనిదొర ♦ యబ్బురపుమాకతతెల్లఁ జెప్పఁగా
విందుగవీనులన్వినుచు ♦ వేడుకఁజెందుచు మైగగుర్పఁగా
నందయశోదలేమిటి నొ♦నర్చిరొ బాగెముగల్గుచెయ్వులన్. ౧౨౯

వ. ఇట్లు మధుర యను పట్నంబున డెందంబుకొందలబడనీక నంద కొమారుని యడుగుదమ్ములకై జోహారుసలుపుచు కన్నులఁ గన్పడు బాగెంబునకై యెదిరి సూచుచు కంసునిరాణికి పూట పూటకు తావిగలగందంబులిచ్చి వచ్చుచుండెనట. ౧౩౦

క. మగిసుని బసనుండియు ము
జ్జగముల మేలరయఁదలఁచి ♦ నయ్యనవచ్చెన్
జగడాల తిండిరుసిరా
జొగిసేలకు నొక్కనాడు ♦ హాయలుఁ జెలంగన్. ౧౩౧

సీ. మునుమున్నె మధురకుఁ ♦ జను దెంచి కంసుని
చే గారమునుఁ జెంది ♦ చెప్పినప్పు
డేకతంబుననుండి ♦ యీవుల మొదవుకు
సరిఁదూఁగు మొకవుల ♦ చాలువ్రేలు
తలఁపనందుడుయశో ♦ దయు రోహిణియు వసు
దేవుఁడు దేవకి ♦ తెగయదువులు
మొదలుఁ గాఁగలవారు ♦ చదలు కాపులుఁగాని
మానుసులునుఁగారు ♦ మఱియుఁదొల్లి

గీ. కాలనేమివిసీవును ♦ గానపుడమి
గావబుట్టిన కఱివేల్పు ♦ గాని కత్తె
చెలియు చెడుపులుఁజేసిన ♦ చెనఁటిపజను
జంపిపాడిని నిలుపు నీ ♦ జగమునందు ౨౩౨

సీ. మిన్నుబల్కిన పల్కు ♦ లెన్నిబీతునుఁజెంది
పసికూనలనుఁ ♦ జంపపన్నములకు
పల్లెలకీవంపు ♦ బలగము నందఱి
వ్రేపల్లెలోనున్న ♦ వెన్నుఁడకట
తెంపరియైఁ జంపె ♦ దెసయదు నీకది
యనిరుసి చందురు ♦ డరిగెనంత
దేవకి కడుపునఁ ♦ జేవఁగా బుట్టిన
కొడుకుల నార్వురఁ ♦ గూల్చి పిదప

గీ. చెలియలినిఁ బావఁదలిఁదండ్రిఁ ♦ జెరనుబెట్టి
కువలయాపీడమను నేనుఁ ♦ గును నెదురను
ముష్టికునరిష్టు చాణూరు ♦ మొదలుఁగలుఁగు
బిరుదులను రచ్చలోనిల్పి ♦ బెట్టుచెడక. ౨౩౩

గీ. ఎల్లగొల్లలు విచ్చేయ ♦ విల్లుసన్న
జన్నమును సేయు నెపమును ♦ బన్ని చెలులు
మంతురులుఁ దానుతలపోసి ♦ మందనున్న
వారిరప్పింపఁ దలఁచె న ♦ క్రూరుచేత. ౨౩౪

సీ. కంసునియానచే ♦ కదలి యక్రూరుండు
ప్రేపల్లెకేగిన ♦ వేడ్కనొంది
నలమేని దొరయు మ ♦ న్ననసేయ హరుసించి
తనరాకఁ దెలుప నం ♦ దయునుఁగూడి
విలుసన్న జన్నము ♦ వేఁడుకఁజూడఁగ
పన్నుఁగ నన్నతో ♦ బయనమైన
తరువాతి నందుండు ♦ తగు పెద్దగొల్లలు
మిసిమి పాల్పెరుగులు ♦ మేల్దినుసులు

గీ. మొదలుగాఁగల కాన్కల ♦ మొసరిరాఁగ
మధుర కేతెంచు తెరువులో ♦ మరునిగన్న
తండ్రిచూపించె తొల్లింటి ♦ తనదుటూపు
బగితితోఁజూచె నక్రూరు ♦ డొగిజపము వను. ౨౩౫

ఉ. ఎప్పటియట్ల కన్పడిన ♦ యేలిక వెన్నునిజూచి తేరుపై
జప్పున నెక్కి వేనడచి సారగు ♦ పట్నముఁ జేరితోఁటలో
జప్పరమందు నిల్పియు బ ♦ జారున రానొకచాకివల్వలుఁ
గొప్పరమందు నుండఁ దల ♦ గొట్టి వళావళిఁదాల్చి రొప్పుగన్.

వ. అంత బోయిపోయి. ౨౩౬

ఆ. సోగులిచ్చువాని ♦ చోటుకు వేంచేసి
వాడొసంగు సరులు ♦ వరుసదాల్చి
కలుములిచ్చువాని ♦ కలకును విడనాడి
త్రోవవచ్చుచుండ ♦ తొట్రుపడుచు. ౨౩౭

క. ఆతీరుఁ దారినడుచుచు
పూతకునై గంధముఁగొని ♦ ముష్వంకలచే
నాతుకకుబ్జయు రాఁగై
నేతలకాకోరఁ గొనఁగ ♦ చిక్కనివేడ్కన్. ౨౩౯

గీ. కత్తిమనుమడ నేనేమి ♦ కతలుఁజెప్ప
దచటికెదు రేగ ముష్వంక ♦ లలరుచున్న
గుజ్జునా చెలిగంధముఁ ♦ గొనియొకయుని
కియ్యఁగా బోవగనివెన్నుఁ ♦ డిట్టులనియె. ౨౪౦

ఉ. ఎవ్వరిదానవీవు కుల ♦ మెయ్యది నీకిడు పేరదేమొ కో
యివ్వలవున్న గంధముల ♦ నెవ్వరికియ్యఁగ నేగుదానవో
నవ్వడిదెల్పుమున్న హాను ♦ సంబున దెల్పను రాచలైన మీ
మవ్వపుసుద్దికిం బదులు ♦ మాటనుఁ జెప్పఁగ నెంతదాననో. ౨౪౧

సీ. ఐనఁ దెల్పెదమీర ♦ లాలించు డొగికంసు
వాడవుడ నల్లని ♦ వన్నెఁజేజె
హాజ్జదమ్మలఁ బుట్టు ♦ వండినవారి మేల్
కొలము మాయదిపేరు ♦ గుబ్జయండ్రు
పన్నీరుజవ్వాది ♦ బల్ తావికస్తురి
గంధముగల కోర ♦ లందియెపుడు
దేవేరికిచ్చెద ♦ దేవరకొనియెదు
తలఁపున్న చేపట్టఁ ♦ దగుదురహాహా

గీ. తొల్లి మేనునఁ నేజేయు ♦ దురుసుపనుల
దోసమొల్లను నిన్ను కం ♦ దోయిచేత
జూచినంతనె సమసెని ♦ చ్చోటకలప
మొదలఁబూయుము సకులతో ♦ హెచ్చరికను. ౧౪౨

గీ. అనిబలికి గందమిచ్చి యొ ♦ య్యారికేలు
మొగిచినిలిచిన చిన్నెగు ♦ లెగయ మొగము
నిగనిగలు వారికలపము ♦ నెమ్మికాండ్రు
జూడచేకొని బలికె మె ♦ చ్చుగను చెలికి. ౨౮౩

ఉ. పాయమునందు నీకుఁగల ♦ వంకర ముప్పిరివోవునట్లుగా
మేయినిఁ జక్కఁజేయుదని ♦ మేల్కడకంటి నటారిచూపులన్
బాయకఁజూచి చిత్తరము ♦ బాహిరమై వెలుగొందబోరపై
బూయుచు నన్నయుం జెలులు ♦ బూఁతుగనిచ్చెను బూసికండయున్

గీ. పూసియక్కటికముఁ బూసి ♦ పొలఁతి చెక్కు
క్రిందనొకకేలు హజ్జల ♦ యందుహజ్జ
లుంచి యొగఁదీయ చద ♦ లున ముంచునల్ల
మ్రబ్బులో మెఱుపుదీఁగకు ♦ మాద్రిబోలి ౨౮౫

తే. గీ. రంగుమీరంగ పొంగారి ♦ రాణయెసఁగఁ
మంతనంబున వలపోత ♦ కొంతఁ జేసి
చెలియొయారపుఁ జూపుల ♦ చెలిమి వెన్న
దొంగపైఁ గలపసిఁడిచె ♦ ఱఁగుబట్టి. ౨౮౬

ఉ. వాలుగడాలు క్రొన్ననల ♦ వాలునకుం జెలిజంకుగొంది తాం
తాళము,బూని నేర్పుఁగల ♦ తట్టుసమాటల నల్లవేల్పుతో
మాలిమిఁ బుట్టనిట్లనియె ♦ మన్ననసేయు మురంతులోన నీ
జాలము మానుమన్న నగి ♦ చామనమై దొరబల్కె వెండియున్.

క. కనుసన్న నన్నఁజూపుచు
వినుమా చెలిమేమువచ్చు ♦ పీటిపనులు దీ
రినమీద నీదుకోరిక
లనుఁ దీర్చెదనింక నీకఁ ♦ లకునకుఁ జనుమా. ౨౮౮

క. అనిపలుక సమ్మతించి మ
రునిఁగన్నయ యచ్చోటువాయ ♦ ఱేకులుఁ దోలఁగన్
గనుఁబోలఁతి మానికంబును
తనయిల్లునుఁజేర జనియె ♦ తాలిమిగ మురన్. ౨౪౯

తే. గీ. అనిని రాబారి చందురు ♦ డానతీయ
విని పరిక్షిత్తుఁడను రాజు ♦ వెన్నదొంగ
కతను జానుగులలరగ ♦ కఱదలోన
హారుస మిగులొత్త వెండితా ♦ ననియె బెలుచ. ౨౫౦

ఆ. వెన్నుఁడేగినంత ♦ వెలఁది కోరినయట్లు
కుబ్జ మేడఁజేరి ♦ గోనెనోసుగము
దెలియఁ జెప్పుడయ్య ♦ తేట తెల్లంబుగ
వినెద మొసకమొసఁగ ♦ వీనులలర. ౨౫౧

(క ల హం సో త్సా హ వృ త్తం)

విసపుతిండి తిగరుకోతు ♦ వెనుకతేను నెత్తులం
దెసగు బొమ్మిడికపు రవ్వ ♦ లెనయు తేజులొప్పగన్
ముసరిహజ్జదు గలఁగేలు ♦ ముడిచి మ్రొక్కి వేడగా
కసటుఁబాసి యలరనేయు ♦ కఱియమేని వేలుపా. ౨౫౨

(త ర ళ వృ త్త ము)

పసిఁడిసాలువ సెల్లసంద్రుని ♦ పట్టిసట్టెద నీటియి
క్కసరి పేరులు రొమ్మునంగుడి ♦ కైన దాపటికేలునం
దెసఁగు సంకునుబిల్ల వాల్గొని ♦ హెచ్చిపుల్లు హలుమాయిపై
పసిఁగనెక్కి వయాళిసల్పిన ♦ సామిమేల్మలదాలుపా. ౨౫౩

(గద్యం.)

ఇది శ్రీమద్రమాంగనాంగ మందారలతోత్తుంగ స్తన స్తబకస్థగి
శృంగార భృంగాయమానలక్ష్మీ నృసింహకృపాలబ్ధ వాగ్వి
భవ భగవద్భాగవతార్చనాతత్పర చతుర్విధ కవితా
పరిబంధ నిర్మాణచాతుర్యధురీణ ఆంధ్రభాషా
ప్రవీణ హారితసగోత్ర పవిత్ర రంగాచార్య
పుత్ర నల్లంతిఘుల్ చక్రవర్తుల ఠంయాల
లక్ష్మీనృసింహార్య కవినాథ ప్రణీతం
బైన అచ్చతెనుగు కుబ్జాకృష్ణ
విలాసంబను సింగార కబ్బం
బునందు ప్రథ
మాశ్వా
సము

శ్రీ

G.T. 251



శ్రీమతే రామానుజాయ నమః

( శ్రీలక్ష్మీనృసింహ పరబ్రహ్మణేనమః )

శ్రీ విష్వక్సేనాయనమః॥

# అచ్చతెనుఁగు కుబ్జాకృష్ణవిలాసము

( ద్వితీయాశ్వాసము )

క. సిరిచెలిమెద కలపముంతో
గరగరిక న్నొసలివ్రాసి ♦ గవుఁగుసిర మొనా
మెరమెరఁ గలుఁగగ మాలిపిన
మరునికి మరుఁడవగు వేల్పు ♦ మలనరసింగా.

వ. ఆలకింపుము. ౧

తే. గీ. నావిని వలంతిరుసితేని ♦ తోవెలంది
ముచ్చటలఁ దెల్పవినుమని ♦ మురిపెమలర
నట్లు నలమేని దొరతోడి ♦ యాననొంది
చనితనదు తావునకుఁ జేరె ♦ సంతసమున. ౩

తే. గీ. తవరకన్నయ్య చేతముట్టడము వలన
వంకరలుఁబోయి మంచిమ ♦ వ్వంపుతనము
నొందె నావలపూట పూ ♦ టందరువుగ
మమ్మరించెను జవ్వన ♦ మెమ్మెతనము. ౪

క. ఆజవ్వన మంతంతకు
తేజుఁగలిగినంతటికిని ♦ తేరినదా నా
వాజవ్వని ముజ్జగముల
తాఁజుగలుఁగువారి కనులఁ ♦ దగపండువయెన్. ౫

క. దాని మెఱుంగుల యొడలున్
దాని యొయ్యారంపునడలు ♦ తళ్కుగు తొడలున్
దాని నునుకురుల చకచక
లానలువయు గణుతిసేయ ♦ నలవియె దలఁపన్. ౬

ఉ. రంగుమెఱుంగు నిద్దపుహొ ♦ రంగును మీఱెడువాలుఁగంటి లే
మింగల కౌనుఁగాంచియెద ♦ మిక్కిలి నివ్వెఱగంది జంకునఁ
సింగము సత్తినింగొలిచి ♦ చేవగలంపగ వచ్చిచూచి గె
ల్వంగడఁ గానకే చలిమ ♦ లంగవిఁదూఱెను నాటనుండియుఁ. ౭

ఉ. కన్నెకమోము చందురు ప ♦ గంగొన చీకటిగాము మొంచి తా
చెన్నగ చన్నుగట్టులనుఁ ♦ జేరిన నందగలేకఁ గ్రక్కునన్
వెన్నన కేగెనో యనఁగ ♦ వేడుకమీఱఁగ వాలుగంటికిన్
వన్నగ కీలుగంటుగను ♦ వట్టెను కన్నులపండువౌ లలిన్. ౮

సీ. కమ్మదనంబగు ♦ నిమ్మవండులఁజూచి
కత్తికోతలపాలు ♦ గాఁగఁజేయు
గన్నెరుగుత్తుల ♦ చెన్నువఁదొలఁగించి
పెల్లున గోరులఁ ♦ గిల్లఁజేయు
తటిముల పెంపొందు ♦ తరివేల్పు వేలుపు
దాయలచేతులోఁ ♦ దరుఁగనేయు
జక్కవపక్కులు ♦ నిక్కనఁ గనుగొని
జోడువిప్పఁగసేయు ♦ వేడుకలర

సీ. కానరానడుగుల ♦ కానిబాముల నంద
గాఁజేయుఁగాఁ జాలు ♦ కలికిమూరు
నీటిపుట్టుఁగు నెఢ్ఢు ♦ నీటఁబుట్టఁగ నేయు
కోమరారు సొగసైన ♦ కుతికెతీరు
పల్ గొమ్మమొకముల ♦ బల్సిగ్గు నొందించు
నవలమెల్ రతనంపు ♦ నడలదారు
పదియూరు వన్నెల ♦ బంగారు నిప్పుల
నుడికింపగాఁ జేయు ♦ నొడలసౌరు

గీ. పువ్వుముల విల్లుచేవట్టు ♦ పోటుకాని
కిగలవాలును మించున ♦ మ్మగువచూపు
లలరుకెందమ్మిలను ప్రక్క ♦ లలరనేయు
కన్నుఁగవయొప్పె కలికికి ♦ చెన్నుమీర. ౧౯

చ. అనగడమంది లచ్చిచొఅహా యని ♦ బీఁతునుమిత్తి గొంగకై
దవులఁగ యామిటారి మొలఁ ♦ దాగిన మంతిరి తేరుదండు నా
రివిలుల కోపులుం బెదవి ♦ రెప్పపు సుద్దిసౌరంబు ముంగురుల్
దవులుఁగ బొమ్మచూడ్కుల వి ♦ తంబుబునం గొనెబెట్టినమ్ములన్

సీ. అచ్చెలిమేత్నెలు ♦ పొచ్చపుకౌనెంచి
తెలివాయి మొకములుఁ ♦ బొటియదూఱె
కల్కిపల్కుల కులికి ♦ పిల్కచిల్కల పౌజు
లాటతోటల ప్రూకు ♦ లలరఁబాఱె
యక్కల్కికొక్కడై ♦ నిక్కనారిదలంచి
నెట్టనసప్పము ♦ ల్బుట్టఁజేరె
కడువడి చేడియ ♦ నడలకు నెడఁగాక
యంచల నొడలుతె ♦ ల్పాయెనేల

గీ. సంపెగింపు పరిఢ ♦ వింపనా ముక్కును
కెంపు సొంపుపెంపు ♦ నొంపుమోవి
మెఱుపు నొఱపుసేయు ♦ బఱపెడు నెమ్మేను
చందమామ యంద ♦ మొందు మొగము. ౨౦

ఆ. తూలమేలుఁ దూలఁ ♦ జాలుకన్గవతెమ్మి
పూలఁబోలు కేలు ♦ మేలుచీఁకు
వాలుకీలుగంటు ♦ లాలుఁదేలిన మోవి
డాలుపూలగు దేల ♦ నేలుచనులు ౨౧

సీ. తమ్మిలు వ్రక్కలై ♦ తలకుఁబోవిడెకలల్
పొట్టలఁ దాబేళ్ళు ♦ బెట్టుకొనియె
అఱఁటులు గొడ్డంటి ♦ నఱుకుళ్ళఁ బడిపోయె
సింగముల్ గవులలో ♦ జేరిడాగె
పసిఁడి చెంబులు నీట ♦ బల్మారు మునిఁగెను
తావిమంకెన విడి ♦ తఱుచువాడె
కెంపుకంటులు కానఁ ♦ గేరుకొమ్మలఁ జేరె
సప్పము ల్వెసపాప ♦ జగముఁ జొచ్చె

గీ. హజ్జదుగలకు మీగాళ్ల ♦ కలకుతొడల
కరయు నడుమునకును చను ♦ లలరుటకును
కీలుగంటు సొరంబునుఁ ♦ గేరుమోవి
కెలమినోటమి జెందుచు ♦ లలిదొరంగి. ౨౩

చ. చిలుకలు సప్పముల్మెఱుపు ♦ చేపలు నచ్చెలిపల్కు కీలుగం
టులలిని మేనుకన్నులు పొ ♦ టుక్కునఁ గన్గొని గెల్పులేకకొం
మ్మల వెసఁజేరె ♦ బుట్టలను ♦ మాళముమైగొని దూటెబైలునన్
వలనుల మీరెహెచ్చుగరు ♦ వంబునుబోవిడి నీటఁబారెనా. ౨౪

సీ. చిన్నిచీమలఁబారు ♦ చెలిమిన్న నూగారు
మామచెల్వేను మీఱు ♦ మోముదారు
తాఁబేళ్లు మీఁగాళ్లు ♦ తళుక్కుచుక్కలు గోళ్లు
నెఱకలడాళ్లు వ ♦ న్నియనెమళ్లు
వదియాఱువన్నెల ♦ బంగారుమై తీరు
కారుసప్పము జడ ♦ సౌరుగేరు
పలుచాలు ముత్తియం ♦ బులబారు బోదూఱు
పిల్కచిల్కలపల్కు ♦ కల్కిపల్కు

గీ. కమ్మనగుతావి మైఠీవి ♦ కావిమోవి
కళుకుతమ్ములఁ గలహోయి ♦ కన్నుదోయి
నూవుబువ్వుముక్కు నద్దంపు ♦ శేవచెక్కు
లలరు ననచెండ్లు పాలిండ్లు ♦ చెలువకలకు. ౧౬

ఉ. తమ్ములదాయ తేజు తెలి ♦ దమ్ములబాజు తళుక్కుమించుట
ద్దమ్మరువాణముం గలిపి ♦ తగ్గని నిగ్గునుఁదీసి బమ్మతా
నెమ్మనివేల్పు జవ్వనుల ♦ నివ్వటిలంగను సేయునట్టులీ
కొమ్మమొగంబెలర్పమటి ♦ కోల్కొనె చెక్కిలి కన్నులున్నగుల్. ౧౭

క. ఇట్లా చెలికటివేలుపు
మాట్లాడిన మాటలకును ♦ మల్లిఁడిగొని తా
కట్ల విరివిల్తుఁ డొసఁగఁగ
చాట్లకు వెఱగంది మేడ ♦ చక్కికి జేరెన్. ౧౮

క. అట్టితఱుణమున ననకా
రుట్టిపడెఁగ మగలఁజెలుల ♦ హాయలకు బలుకుం
బిట్టలకును రా తెలినెటి
పిట్టలకుం గోయిలలకు ♦ పేరిమిఁబుట్టన్. ౧౯

తే. గీ. వరలు తరియనుచిత్తారు ♦ వ్రాయువాఁడు
విరిహాదనుఁజేని కెదలోన ♦ వేడ్కఁబుట్ట
కెంపురాల్గూర్చి కొలువున ♦ కేరికాన్క
బెట్టెనోయనఁ జిగిరించెఁ ♦ జెట్టులెల్ల. ౨౯

సీ. కొండాట మెదఁగల్గ ♦ గోరువంకలగమి
వంగడంబుల పగ్గ ♦ వరుసదెలుప
చిగురాకు మేవరి తో ♦ గల కోలలవారు
సొరదిసుందర బరా ♦ బకలు నడువ
పులుకాసిఫులుఁగుల ♦ పొదులు దండితనంబు
కుత్తుకలెత్తుచు ♦ కొసరుచుండ
కొదమతుమ్మెద గాణ ♦ లెదనసలారంగ
పసగలపాటలు ♦ బాడుచుండ

గీ. యంచపులుఁగులు చెలరేగి ♦ యాటలాడ
తివియలను కొమలువారతు ♦ ల్దెచ్చిపట్ట
గాలిపడిగాపు వెంబడి ♦ రాలలిఁగను
వచ్చెననకారు కందువ ♦ పాదుసాహి. ౩౦

ఉ. తాలిమిపూల కారనేఁడు ♦ దాది సరాసరి మూగువాణమా
పాలడలందు తియ్యనగు ♦ పాలనుఁగూర్చిన యుగ్గునింపిమే
ల్మేలని తేటిపిల్లలకు ♦ మేకొనివచ్చె ననంగకమ్మనీ
ర్వాలెము నిండిపూవుగమి ♦ బాగుగబూచెను తీఁగెలన్మసన్. ౩౧

క. చిగురులచే నాకులచే
మొగడలచే పలు వితాల ♦ పువ్వులచే చెం
గుగ కాయలపండులచే
దగవెలిగెన్ నిండువిరిహా ♦ దను మేల్మెలై. ౩౨

తే. గీ. అంత నట్టింటిలోఁగడ ♦ నందములర
పడుకగదిలోన బంగారు ♦ పనిచెలఁగిన
గొలుసు తొట్టియప్పై వ్రాల ♦ కుదురుఁబరచు
పాన్పుఁ గనుఁగొని పైకెక్కి ♦ పవ్వళించి. ౩౩

క. నిట్టూర్పులు నిగుడఁగనొక
దిట్టరిఁ గనులారఁజూచి ♦ తిమ్మనలేకే
రట్టడిదేవర నేమని
దిట్టుదునిప్పుడొర చామ ♦ దేవరఁ బాపెన్. ౩౪

క. పిమ్మటను హెచ్చరించియు
కమ్మని విలుకాఁడుత్రుళ్లి ♦ గరకటిలేకే
తమ్మిములుకులను నెదపై
గ్రుమ్మెననుం సొమ్మసిలఁగ ♦ కువ్వాడముతో. ౩౫

ఉ. బెగ్గిలిబేలనై తిసిఁక ♦ బేసిలకోరుల కానితండ్రిమై
నిగ్గులు నాదుకన్నుఁగవ ♦ నిల్చెను చక్కెరబొమ్మ యింకనీ
పగ్గను వానికేదొక నె ♦ పంబిడి నాదగు చెంతఁ జేర్చినన్
నిగ్గదలేకపోయినను ♦ నిచ్చయమిచ్చట మోసపోవుటల్. ౩౬

క. అనిఁ బొరలుచు మైమరచుచు
వినుఁజూచుచుఁ దెసలనెల్ల ♦ వెఱ్ఱిఁగఁ గనుచున్
ననవిల్తునిఁ దూఱుచుఁ గ్రొ
న్ననబోఁడి వితాకునొంది ♦ నసతను మునిఁగెన్. ౩౭

తే. గీ. ఇటుల దమకంబుఁ గొనియెడ్డ ♦ కటకటపడి
మైమరచియున్న చెలియను ♦ మగువలెల్ల
చూచి చలువపనుల్జేసి ♦ సాద్దమైన
మాటలనుఁ జెప్పిరప్పుడు ♦ మంచిగలుఁగ. ౩౮

క. ఓనవల యీ విరాళిం
బూనికుమారిల్లుచుండి ♦ పుయిలోటమిచే
నానఁగొని మాకు నీవ
క్కాణము వినుపింపకిట్టి ♦ కటికము మేలే  ౩౯

క. తగునటవె తామరాకున
మిగులన్వేసమెల్ల బ్రుబ్బ ♦ మేపరివీవన్
దగుఁక కదలినవైపున  ౪౦
మగునామాకలఁ దలదరె ♦ మలికిశ మొప్పన్.

తే. గీ. అయిన యిటువంటి పనులెద ♦ నానుకొన్న
హదనుఁగోలెను ప్రొద్దేగ ♦ హాయిమీర
వరలు వోమనగుంటలు ♦ వలపుఁదీర
నెత్తములనాడ బాగగు ♦ బిత్తరమున.  ౪౧

క. చెలియేరికి కళవలమొక
గలిఁగిన తోయమున చెల్మి ♦ క్రొల్గంటులతో
యెలఁతోఁటలోనఁ ద్రిమ్మరు
టలలిచెలఁగునమ్మ నక్క ♦ టాబోద మొగిన్.  ౪౨

క. అనుచు నొయూరికి నుడివిన
విసితీఁగ యెలుంగుతోడ ♦ వెలఁదియొడలి నె
ల్లనెగాదిగఁ జూచుచు వా
కొనె బంగరుబొమయు మరుని ♦ కొనయగు కొమయున్.  ౪౩

క. ననఁబోఁడి నీమదింగల
పనిసేయుమటన్న చెల్మి ♦ పడఁతుక వేగన్
పసికత్తెల హెగ్గడిక
త్తెను బంపితలంపులెల్లఁ ♦ దెలివిడి సేయన్.  ౪౪

ఉ. వారెకలోనఁ బొంగి చెలు ♦ వంబగు పల్వలుఁ దాల్చి తోఁటలో
మూరఁగ ద్రిమ్మరిల్లుటకు ♦ బుఱ్ఱటకొమ్ములు సొమ్ములెల్ల సొం
పారఁగనంది గుంపులుగ ♦ యూరట మొందెడు కుబ్జచెంతకున్
జేరియలర్పమీరఁ బలు ♦ చిట్టక మొప్పఁగ కేల్మొగిడ్చియున్.

క. హరుసించివారి నందఱి
నరిఁజూచి బిటారమిం ♦ పెసఁగ నిలుడంచున్
సొరదిగ నుత్తరువిడెనో
క్కరినందులఁజేరి బలికె ♦ కమ్మనినుడులన్. ౪౬

క. ఓనవలాయిచ్చోట నిక
తానకమైనను నికంబు ♦ తహతహ లెదలో
బూనుటెలఁ దోఁటఁద్రిమ్మరఁ
గానలఁదివఁ బోవునంచు ♦ కఱఁదదలఁచితిఁగా. ౪౭

క. అననా యొయ్యారులామా
టనువిని చెలితోఁ పునకు వాలు ♦ టాపాలుటిబోవన్
దనుకు విడఁబోవు పిసమా
మనవినిచే కొమ్మకొమ్మ ♦ మంచిదిరమ్మా. ౪౮

ఉ. నావినిరొయ్యక చెల్మిగల ♦ నాతిమెఱుంగు బుజంబుపైనకై
లేవఁగ లిర్పవేసికన ♦ కెంకినివే విడనాడి పూవుబోం
డ్లీవల నావలన్నడువ ♦ సింపగుతోఁటనుఁ దారుచుంటకై
ప్రోవుఁగ తూడుతిండిగమి ♦ పొల్పగు నెన్నడలంజనందగన్. ౪౯

ఆ. వె. పోయిపోయియెదుట ♦ పువ్వుల జొంపము
లలరకమ్మపొదల ♦ చెలులపౌజు
గాంచి యెడలమెచ్చి ♦ కలికి మేటియొకర్తు
కుబ్జచెంతఁ జేరి కూర్మి ♦ బలికె. ౫౦

మత్తకోకిలావృత్తము

కమ్మ రేగుననంటి పాదిరి ♦ కాంచనంబుకచోరముల్
నెమ్మిచండ్రినాసమోదెస ♦ నేలతామర రావి దా
ళిమ్మ వేము తినాసయున్నొమ్మగ ♦ లింగమంకెన మోదువుల్
కొమ్మమానికమారకనుంగొను ♦ కోర్కెలుప్పొంగఖులూరఁగన్. ౫౧

కరిబృంహితవృత్తము

కోరతొలకరి సూడ్లు వలకులు ♦ క్రొంచలిగుగ్గలపుల్గులున్
బైరులును పులుకాసిపులుఁగులు పావురములును లావుకల్
సారెలును జతజుట్టుపులుఁగులు ♦ జక్కవలు నెలత్రావుడుల్
మీఁవలపుల రాయుడురగూన ♦ మేలుగా దిరిగాడెనే. ౫౨

తే. గీ. వెలఁది జాజినివ్వాగురి ♦ వెందజుట్టఁ
దోచెవగకాఁడొకర్తను ♦ తోరమెదను
గలుఁగుచుండఁగ జేసాచి ♦ కౌఁగిలించు
వితముఁగన్పడెఁ జూడుము ♦ వింతఁగలుఁగ. ౫౩

చం. చెలువపుదాఁడినిమ్మలను ♦ చిల్కలుముక్కుల నొక్కుచున్న నా
చెలువటుఁ జూచి జంకెడద ♦ జేరఁగసుత్తల పాటుఁజెందిరా
వలపులతేడు మావివిరి ♦ వాలికతూపులఁగూర్చి రోసముల్
కలుఁగ వెలందిమానికల ♦ గట్టి చనుంగవ నేయుచుండమై. ౫౪

కం. వగదొండపండుపై సొం
పుగ వాలుగడాలుగురము ♦ ముక్కాసిన చో
ప్పాఁగనినఁ దగ మొగఁడొకచెలి
సిగనిగమను మోవినొక్కు ♦ నెఱిగనుపడియెన్. ౫౫

వజ్రహారవృత్తము

తిమ్మఁగలిఁగిచూడవెచెలి ♦ తీవగుంపు చెంగటన్
కొమ్మలోటులేక మొగలగూడియుండె నర్మిలిన్

తిమ్మఁగల్గిచూడకెచెలి తీవెగుంపుచెంగటన్
కొమ్మలోటులేక మొగలఁగూడియుండ్రినర్మిలిన్. ౫౬

కం. పూవులకమ్మని తావులు
తావుల సొగసైనయట్టి ♦ దనముగు పూవుల్
మావుల సొంపగు తీవెలు
తీవెలఁగదు ప్రిదికినసలు ♦ తీరగుక్రొవ్వుల్. ౫౭

చం. నెలఁతుకలెల్లరా మొగము ♦ నీటగుదమ్ములఁజూచి తుమ్మెదల్
వలచి తురీసవచ్చి చెలు ♦ వంబున మూకొని కమ్మనీటికై
మెలఁగుచుముక్కుగాంచి యుత ♦ మిన్గొనసంపెగయంచుసారెకున్
నలకువఁజెంది జంకులెద ♦ నాటఁగ ద్రిమ్మరిలెన్వెలందుకా. ౫౮

కం. ఊరమణముద్దరాలికి
నారెము నంగలుఁగువింత ♦ లయనములొలుకన్
గారహినిఁ జెప్పనువ్విళు
లూరఁగ నొకరొకరుఁగూడి ♦ నువిదెవినంగన్. ౫౯

తే. గీ. ఒక్కపడఁతుకపాటునంబు ♦ పిక్కటిలఁగ
కేకినలుఁగొట్టి పూపొద ♦ రోతుఁజూపు
వ్రేలఁజూపుచు సయ్యాట ♦ వ్రాలి చిలుక
పిల్కపల్కను బల్కెను కులుక్కలొల్క. ౬౦

ఉ. పుష్పాడి దీవులున్ ననుచు ♦ పూవుల తావులు విచ్చుక్రొవ్వులున్
గుప్పనిమావులున్ గమియు ♦ కొమ్మలరేవులుఁగల్గుచున్నవో
పుష్పపుఁబోణులార చెలువుగ ♦ గల నీయెలఁదోఁటలోననీ
టొప్పఁగ నాటలాడుటకు ♦ నొప్పను సోమదొలంగునర్మిలిన్. ౬౧

కం. అని వాక్రుచ్చిన చేడియ
విని మదిలో బాళిఁజెలఁగ ♦ వీఁకను నొకక్రొ

న్ననఁబోఁడి బుజముపై చే
తిని వేసి యొయ్యారమొకవ ♦ తిరుఁగఁగఁజనియెన్. ౬౨

చం. చనికనె బొమ్మరిండ్ల హారు ♦ సంబునలేపెనుబట్టి కాంద్రఁ తెం
చెనుమసతమ్మితూండ్ల పసఁ ♦ జెందఁగఁగట్టెను పూలచెండ్ల నె
మ్మని దినుకమ్మపండ్లకలి ♦ మింగనుగోసెఁ గుత్తిదండ్ల నా
డెసట పసిండిగిండ్లలిఁ ♦ డీకొనఁగా జవరాండ్రగూడియున్. ౬౩

ఉ. కొమ్మలనత్తమిల్లు విరి ♦ గుత్తులగోఁపలఁగిల్లుగేఁకఁగిన్
బొమ్మలనల్లు పొన్ననన ♦ పుప్పొడిచేతులఁ జల్లుతావిపూ
రెమ్మలరిల్లు కందువిగు ♦ రించిన తానెదఁదూపటిల్లు చొ
క్కమ్మడి సొమ్మసిల్లు మది ♦ నోటమిఁగల్గిన పెల్లుపెల్లునన్. ౬౪

ఉ. మొల్లలఁజూచి నిక్కు సుర ♦ పొన్నలసీడలఁదక్కు పంతులన్
కొల్లలుఁగాను మొక్కు పువు ♦ గుత్తులతా సిగలోన జెక్కుమేల్
మల్లెలఁగాంచి సొక్కునన ♦ మావులగన్గొని మొక్కు జేజెకె
య్యుల్లములోన ప్రొక్కుచను ♦ వొప్పఁగ జిక్కుపడంతి దాటుకున్.

కం. ఈపసనుసఁ జెరలాఁడుచు
నాపఁడతుకమిన్న తోట ♦ యతివెలకెల్లన్
బూపొదలఁనిచ్చఁ దిరుఁగం
గావగ్గఁజెలంగయాన ♦ గావించెనొగిన్. ౬౬

తే. గీ. యానవిచ్చినతోడనే ♦ యులరుబోండ్లు
కాలుకారగు పొదలను ♦ దూటిదూటి
యంచలకు సిగ్గుఁగదుర నొ ♦ య్యార మొదవు
నడలనడుచుచు కొండఱు ♦ నవలఁబ్రువు ౬౭

కం. చిల్కలకొల్కి యొకతె పం
డులఁగోసెను క్రొత్తననల ♦ దులిచెనొక కో

యిల కుత్తుక తుమ్మెదచా
యల నెఱుకలఁబోటి త్రావె ♦ నలవడు తేనెన్. ౧౮

ఉ. రవ్వలు కెంపు లుసిరివిఁ ♦ గాజులఁగఁగూర్చిన కోటయోయనన్
మవ్వపుతీవె యిండ్లనడు ♦ మన్నెలగాలనుఁ దీర్చుగద్దెపై
జవ్వని యోర్తుకూరుచొని ♦ సారెకు సారెకుఁ బీనె సారెలన్
నవ్వుచు బిగ్గజేసి వల ♦ నంగడు పాటలఁ బాడె నత్తఱిన్. ౧౯

ఆ. వె. మఱ్ఱియూడ నెక్కి ♦ ముగుదమిన్న యొకర్త
యూగుచుండ బిగువు ♦ నుప్పరంబు
నంటఁబోయి మనను ♦ వంటికెంపుకెం
దమ్మి గవినిగన్న ♦ తమకుఁదోచె. ౨౦

ఉ. తియ్యని మావిపండులనుఁ ♦ ద్రెంపియు కుప్పలుబెట్టి యొక్క మే
ల్త్రొయ్యలిసాటి చేడియ ♦ తోఁదగ గేవఁగి బొమ్మ పేరణం
బొయ్యనఁ జేసి నెయ్యపుమన ♦ హోళిగ పాటలఁ బాడి కొందఱిన్
వియ్యపురాండ్రటంచు మఱి ♦ విందొనరించె నొయార మొప్పగన్.

క. తేటుల ముత్తయి కమ్మని
తేటంగల తేనెఁ ద్రావి ♦ తిరుగఁగఁగ నెమ్మిన్
బోటియొకతెఁ జిలుఁగుముక్కున్
బోటిగఁ జూపించి వాటి ♦ పురి విప్పించెన్. ౨౧

తే. గీ. చెలువలిద్దరు పువ్వుల ♦ చెండులాఁడు
తరి నొకటి నొక్కరిత పైటఁ ♦ దవిలిఁ జిక్క
మూఁడు పాలిండ్లుఁ గలిఁగిన ♦ ముగుద యనుచు
పొలతులందఱు నవ్విరి ♦ పొల్పులెసఁగ. ౨౩

క. కంటుతనంబున తుమ్మెద
కంటుఁవు పువునొక్క వాలు ♦ గంటి కొనుచు వ

ల్పంటి ముకురకును గాదని
పంటవలఁ దిప్పైన మురల ♦ బారఁగ వేసెన్. ౨౮

ఉ. తిండ్లకు కమ్మనై మెసఁగు ♦ తేటులు వాలెఁడు పూలగుత్తి పూ
బోండ్లకు వ్రేలఁజూపి చల ♦ మున్మదిఁబుట్టఁగ జూచి నాడు వా
లిండ్లకు సాటిరావనుచు ♦ లేనగయొక్కర్తుక కెంపుఁగార లేఁ
దూండ్లనుఁబోలు కెల్దుగల ♦ తో విరళించెను హాసుఖూరగన్.

క. నవల రతనంబు లొకయొడ
గవకవలుఁగ యొకరికొకట ♦ కమ్మని నుడుల
న్వివరించిరచటి సొద్దెము
ల వలవులునిమ్మర మొగము ♦ లను నవ్వాలయున్. ౨౯

సీ. అలమావిఁ జేదుగ ♦ లంట నెచ్చెలి యోర్తు
గోరంట కౌఁగిలిఁ ♦ గొనె నొకర్త
పొగడఁగల్లు మివేసి ♦ పూఁబోఁడి యొకరిత
కంగేలిఁదన్ని నొ ♦ క్కరిత నగియె
పొన్న దాపునఁ జేరఁ ♦ బోయి నొకర్తుక
గోగుల మేల్నుడి ♦ కొసరె యొకతి
చెలియోటి వావిలిఁ ♦ జేరి నిట్టూర్పిడి
నొకతెఁ బొట్టుఁగు నక్క ♦ టికముసఁ గని

తే. గీ. ప్రేంకడంబుల నొకసకి ♦ ప్రేముడి వగ
మేలుపాటలఁ బాడియు ♦ మొలఁత యొకతి
సంపెఁగిని పాట మొగమున ♦ సొంపుమీర
పుష్పములఁ గల్గఁజేసిరి ♦ పూనికగను. ౨౨

(ద్విరదగతిరగడ)

కలికి కనుతోఁట సిం ♦ గారముల గారముల
పొలఁతులకుఁ జల్లుగం ♦ బూరలను బూరలను

దట్టించి మొక్కవిరి ♦ తావులను తావులను
మొట్టవే విరివిఁగను ♦ మేవడిని మేవడిని
కూటువుఁగ దూఁకుమనె ♦ కొమ్మలను కొమ్మలను
నీటుఁగా దెమ్మ దా ♦ నిమ్మలను నిమ్మలను
పొలుపొంద యేఱుసుర ♦ పొన్నలను పొన్నలను
గులుకరించెడు నెగ్గు ♦ గున్నలను గున్నలను
నిలచి యూపితివి గ ♦ న్నేరుపూల్ నేరుఫూల్
వెలుఁగ సిగఁజెక్కుకుఁగు ♦ వేగులను వేగులన్
తిరిగి నవ్వాలకేగి ♦ తేనెలను తేనెలను
తిరముగా దిద్దు వలఁ ♦ తీనెలను తీనెలను
చేరుగా గూర్చు మట ♦ జిగురులను జిగురులను
పోరేల మల్లియల ♦ పొగడలను పొగడలను
తఱచిమాఁకుము గినక ♦ త్రాఁడులను త్రాఁడులను
వెఱపేలనిక కుబ్జ ♦ వేఁడగము వేఁడదము. ౭౮

క. ఈరమణ నొకరి కొక్కరు
వేరులతో వారి వారి ♦ బిలుచుచు తమదే
వేగిని వేఁడుచు నచ్చట
కోరికలూరంగ నాఁడు ♦ కొనఁదగు ననుచున్. ౭౯

క. బుజములకై లొడ్డుచు చెలి
పజ లిరువంకలను నిలిచి ♦ పరిఢవ మొప్పన్
గుజగుజ రేకుల నాఁడిరి
గజిబిజి యెడలోన వదిలి ♦ కానను వేడ్కన్. ౮౦

తే. గీ. తీగ యీరములోఁ జేరి ♦ తెఱవమిన్న
లెదల హారుసంబు బెనఁగొన ♦ నదఁటఁ గలిఁగి

కొంతవడికిని నలుగురు ♦ గూడిగూడి
యచ్చనాలాఁడిరచ్చట ♦ యిచ్చదీర. ౮౧

క. ఉప్పచ్చులు ♦ గొబ్బిళ్ళను
కుప్పిలుసుదన్ను బిళ్ళ ♦ గుడిగుడిగుంచా
లుప్పిన బట్టెలు ♦ నిరికి
ల్దప్పకనాఁడిరి మురిపెము ♦ దళుక్కొత్తంగన్. ౮౨

వ. ఇట్లాజోటిమేటి బోటికత్తియల కూటువల కూటమితోయాట తోఁటఁజేరి చెలుకువిలుతు డొరబెఱికిన నిగనిగ మెఱుగులీను విరికఱుకుటమ్ముల నెఱిమీరి నత్తెఱవ కడకంటి చూపుల నెల్ల దెసలఁ బరికింపుచు కమ్మనితమ్ముల కమ్మనీరు నెమ్మినిదిమ్మదీరఁ గ్రావి మమ్మరమ్ము మమ్మరించ జుమ్ముజుమ్మన రొదాళమ్ములు సేయు తుమ్మెదల మొత్తమ్ములు కొమ్మల ముంగురు లొక్క-మ్మడింగని తమకొలమ్మని లేచి గ్రిమ్మరిల్లుచున్న గఱుల చాయ లంజూచి నిబ్బరంబగు గ్రుబ్బులనిగొబ్బున నుబ్బుచు తమతమ పించియమ్ములవిప్పి తుంపెసలాడు పించెపుగుంచె పిట్టలను మెల్లె మెల్లెన కాలియందియలు గల్లుగల్లుమన నదలించుచు గుబ్బకొను గబ్బిగుబ్బల బరువున పిడికెడు మేరఁగల నడుముగడగడ వడుకుచుండ వెడవెడ నడుకలు తడబడగ రాయంచల కొయ్యారంబుఁజూపుచు చల్లని పిల్లగాడ్పులు మెల్లెమెల్లెనవీవ తెల్లని మొగడలు కొల్లఁగ వెల్లివిరియు మల్లియలపొదల నల్లనఁదూఱుచు జారుబండలం జారుచు గొప్పనగుచలువ చప్పరంబులఁదారుచు మెప్పముఁగల యరంటితుప్పల దెప్పలగు కప్పురంబుల తావుల కప్పుడప్పుడు జేరుచు పుప్పుఁ బోడులపై పుప్పొడులఁ గుప్పుచు చిన్నిచిలుకల పలుకులకులికి నిలుకడలేని డెందంబున వానిని రొప్పుచు తనసారంబునకు కోయిల మొత్తంబులీడుగావని బిత్తరంబున తత్తరంబులేని

సారంబుల కూయుచు పువ్వుటీరంబులం డాయుచు జక్కవపక్కులు నిక్కవచ్చిన సొగసుగల తొగలరాయని నిగనిగలదగులు మొగముంజూపి దిగులుఁబడ సేయుచు పూలగురివెంద పందిరులనెక్కుచు తియ్యని మావిపండుల మెక్కుచు నలరుల నేలబడరాల్చి తన యొడలి గందమునకుసరియని తమకంబున యెదజల్లుచు తనయిచ్చ గలతలంపొడఁగూడ సేయుండని కాన వేల్పులకు మ్రొక్కుచు నా సింగారంపుటెలఁదోఁటలో పలువితంబులైన సొద్దెంబులు తద్దయు ముద్దియ సూచుచు గ్రిమ్మరిల్లుచుండెనంత. ౭౩

తే. గీ. ఇటులఁదిరుఁగుచు కుబ్జయు ♦ నింతులపుడు
నలసిసొలసియును స్సర ♦ టంచుచందు
రాఁదొగల్ జెక్కగద్దియ ♦ రానఁగలుఁగ
గూరుచుండిరి ♦ కమ్మని పైరవీవ ౭౪

తే. గీ. చెలుల మొగముల చెమ్మటల్ ♦ చెమ్మరించ
చెఱఁగులను బండుటాకుల ♦ జేతబట్టి
పొసఁగ బడలికఁబోవంగ ♦ విసరుకొనుచు
తియ్యనుడికారమున నొక ♦ తెఱవఁబలికె. ౭౫

తే. గీ. వింటిరేమీకు మరునివా ♦ ల్గంటులార
యిచటఁగూర్చుండ మనకింక ♦ నిజుకుఁగలుఁగు
గానకమ్మని చల్లని ♦ గాలివీచు
కొలఁకులను జేరి నీరాడఁ ♦ గలుఁగులగ్గు. ౭౬

క. అనవిని మంచిదటంచును
ననఁబోఁడులు గుంపుఁగట్టి ♦ నంగుబ్జయుఁదా
జననిచ్చఁబూని తా మె
ల్లనిమాటల సాటిలేమ ♦ లకునిట్లనియెన్. ౭౭

తే. గీ. జుట్టుపిట్టలు పొదరిండ్ల ♦ పట్టుఁజేరె
వెలుఁగు దొరరాల మెలకువ ♦ లొలికెవెచ్చ
వెలుఁగుచే బాటసారుల ♦ పొలుపుఁజారె
పట్టఁబవలాయె నిక్కాన ♦ మిట్టిపడును. ౮౮

క. వడగాలి రేగ నీడలు
కడుపొట్టివి యయ్యె ♦ పులుఁగుగమి చెట్టులపై
విడిదిఁగొనె నాగుబాములు
గొడవము నన్వాడిరోజు ♦ గొనిపవళించెన్. ౮౯

ఉ. పూపొదడెంకియా చెవుల ♦ పోతులు మిక్కిలి వేడియెండచే
దూఁపిలికాలు నాకెపస ♦ దున్నలు నీటిబిడారు పంకిలో
తేపకు తేపకుంబొరలె ♦ తెల్లమెకంబుల కూటువుల్లవిన్
గ్రైవుపగర్పు నొందె, బసఁ ♦ గాగొనెనంచలు తమ్మిజీబులన్. ౯౦

ఆ. కానయిట్టి తరిని ♦ కమ్మని చల్లని
గాలివీచుచుండఁ ♦ గా కొలంకు
జేరి తానమాఁడ ♦ దూరిబోవుసరమ
మంచిబలికితమ్మ ♦ మరునికొమ్మ. ౯౧

క. దిట్టరియీవగఁ బలికిన
కట్టడికిని హరుసమెల్లఁ ♦ గ్రమ్మంగనుబల్
రెట్టింప నవలలందొఱు
నట్టుంగొట్టక యొడఁదల ♦ నాణెము గలుగన్. ౯౨

తే. గీ. ఉండనొక్కతె యందులో ♦ నుండిలేచి
నాల్గుదెసలనుఁ గనుఁగలి ♦ పుల్గుగములు
లేచి వాలెడుచోటుల ♦ లింగసిమజి
పొలఁతుకలనుఁ గనుంగొని ♦ పలుకుఁబలికె. ౯౩

చ. మగువల మిన్నలార విను ♦ మానము నా యొకతమ్మిఁగొల్లును
దుగమనికల్ వెలింగె సెగ ♦ ఘుంకును దాసినిచూచునంత జా
గుఁగొనుటకేల యింక మన ♦ కోయనఁ జేడియలొక్కపెట్టునన్
సుగము సెలంగికమ్మ విను ♦ చూలియువీవఁగ లేచిరందఱున్. ౯౪

ఆ. లేచి వేడ్కతోడ ♦ లేమ మేల్బంతులు
తూడుతిండినడల ♦ తో నొయార
ముప్పమల్లెమొల్ల ♦ తుప్పలఁబొదలచే
తనుఁ జెలంగుఁద్రోవ ♦ దమినినడచి. ౯౫

క. సరివాల్గంటులు నెదుటఁగ
నిరిమెద బాకిన్సెలంగ ♦ నెగడువిరాళిన్
దరఁగల తేటిరవాళిఁ
గెరలఁగ పుల్గులపిసాళి ♦ కేళాకూళిన్. ౯౬

చ. కనుఁగొని వేడ్కతోఁ గలువ ♦ కంటులు తీఁగమెఱుఁగుబోడి వెం
టనుఁ జని కేకిసల్ జరచి ♦ డంబగు వేల్పులవాక నెల్లత
చ్చనమును సేయునంచు నెద ♦ సంబరమొప్పఁగ నొడ్డుపొంటినుం
డునవలతీవె జొంపముల ♦ డొంకుచు నందొకకొమ్మవాకొనెన్.

క. ఈ కెందామరల హారం
గీకలువలరోకు కదుర ♦ రహిన్ విసములసా
రీకమ్మఁగాలి రమణం
బీకొలనునఁగాక నేల ♦ నేకొలనునకొ. ౯౭

(తరళవృత్తము)

మొలను మేల్కొయిదమ్ము లానుచు ♦ ముద్దరాండ్లాయొడ్డునం
నిలచియచ్చోటఁ గలుఁగుచుండిన ♦ నీటిసొద్దెములప్పుడా
చెలువమిన్నకు విన్నవించి ప ♦ సిండియుండెలు గల్మనన్
నెలకలంబని సేయుమెట్లను ♦ నెమ్మిఁగాఁ దిరుఁగాడుచున్. ౯౮

చ. తమతమ నీడలాదరిని ♦ దప్పకచూచుచు సాటివారలం
దు మొగములంజిరాగుఁబలు ♦ జొప్పడఁగచ్చకు కాలుద్రవ్వున
ట్లు మసనుఁగాంచి ముద్దులుపొ ♦ టుక్కునకాలను నేలరాయునా
గమలికవేసు చేడియలు ♦ గన్గొని చిన్నగునవ్వెఁ గ్రత్తిన్. ౧౦౦

తే. గీ. తేటిముత్తెంమ్ము బెలువుచే ♦ సిటుఁదమ్మి
మొగడపై వ్రాలుమసఁదోఁచెఁ ♦ బిగువుఁగలుఁగు
బిత్తరియొకర్తె మగఁడు చ ♦ న్నొత్తులలిని
గనుపడియె కొమ్మవన్నె బం ♦ గారుబొమ్మ. ౧౦౧

తే. గీ. అసలుఁ బుట్టుఁగు మొగడపై ♦ వసఁజెలంగ
జమిలిముక్కాలి వ్రాలిన ♦ చందమొన్న
కొలఁకువలపు మిటారిమే ♦ ల్కులుకు గుబ్బ
దుగలగను పట్టుమొనలనఁ ♦ దోఁచెఁగనవె. ౧౦౨

చ. తొలకరిసూఁడు తెల్లనెద ♦ ద్రుక్కుచు మేలగుతమ్మితూండ్లకై
జలకములాన వ్రాలుచును ♦ సయ్యనలేచుచు సున్నపొల్పులీ
కొలఁకను తీఁగబోఁడికులు ♦ కుల్గల తెల్లని పూలబంతుల
ర్మిలి చెరలాడెనో యనఁదు ♦ మేరకనుంగొన వేనుడంతుకా. ౧౦౩

క. ఇట్టియొయ్యారములనుఁ గని
పెట్టుచు పిననగవులెగయ ♦ ప్రేముడిమదిలో
నట్టిపడ వెలఁదులందఱు
గట్టిన వెలిఁపట్టువలువ ♦ గమివిడచిమసఁగ. ౧౦౪

ఉ. సొమ్ములుఁ దీసిపెట్టిపదు ♦ చుల్మసచందురు కావిపట్టములో
నెమ్మదిఁగట్టి రొమ్ములకు ♦ సందుగ చీరెచెఱంగు సొంపులు
న్నమ్మతిలం బిగించి పలు ♦ మారును కాసెలబూసి యొండొరుల్
తమ్ములఁ బోలుకై నికయి ♦ దంటఁగబూనుచు నొక్కపెట్టునన్.

చ. తిరుగుచు నొడ్డుపైని తమ ♦ తీరఁగు నీడలనీటు నీటిలోఁ
బరువడిఁజూచి చూచియు సె ♦ బానని యీరసఁబూని జట్టునన్
విరివినిగల్గు తంతియుల వీఁకను ♦ డిగ్గుచు సాటిరూపులన్
వెరఁగున మాయమానటు గు ♦ భేల్లని మ్రోఁతలఁ బుట్టదూఁకినన్.

ఉ. దూఁకినతోడనే చెలులు ♦ తొంటితెలంగున మళ్ళిఁదేలిమి
న్వ్రాకను మేల మాడుచు జ ♦ వంబుననట్టిటు లీదువారు నీ
ర్వ్రేకిని లేచువారమఁగుఁ ♦ బట్టఁగ మున్గెడువారు కొల్కుచీఁ
కాఁకుగ నింగినంట జల ♦ కంబులు జల్లెడువారు నీతొగన్. ౧౦౭

క. హల్లాకొల్లారము జో
త్తిల్లఁగ చేడియలుఁ దూఁకఁ ♦ దిరిఁగికొలఁకు బె
గ్గిల్లి ననుసరముఁచెట్టకు
ఝల్లోయని మొరలిడెనన ♦ నొప్పెర వాళుల్. ౧౦౮

ఆ. తమ్మికమ్మనీరుఁ ♦ ద్రావుటచే మన
కాఱుకురులసాటి ♦ గాంచెనంచు
తుమ్మెదలనుఁ జోపు ♦ తొగబడంతులుగుట
తానమాడుచుండ ♦ దరులఁజేరె. ౧౦౯

క. పేరిమి రాయంచలు నొ
య్యారుల నడచక్కదనము ♦ హాయిఁగగని ప
ల్మారుమనను వారలుఁగని
కేరుదురని నింగిఁజేరి ♦ కిసమసఁబడియెన్. ౧౧౦

చ. చెలువలమోము తామరల ♦ చెల్వముతో సరిరాకపోవుటీ
బలిసిన తేంట్లుఁ దేనెఁగొనఁ ♦ బంటులమైతిమి వీటి బాయపెం
పలరెదమంచు వీడిమటి ♦ హాసులఁజూచిన వెల్తియయ్యె నే
లలఁబడులీరు మీటియుల ♦ లందలమున్కలు ద్రావెనూగుచున్.

క. నీరున పొలఁతియొకతియొ
య్యారమున న్మునిఁగికొంత ♦ హాదనునలేవన్
బేరిమినప్పు చెలులన్
జేరిచెలిమి సేయఁబోవు ♦ చెలువుగను పడెన్. ౧౧౨

క. బిత్తరమగు హాయిన్మంజీ
ముత్తియముల చేర్లువ్రేలు ♦ బుర్రటకొమ్ముల్
బిత్తరులుఁదాల్చి యిరుఁదెస
లొత్తుఁగ నీరాఁడిరచట ♦ హొయలుఁ జెలంగన్. ౧౧౩

ఉ. కొట్టముచొప్పు నన్వెలఁది ♦ కూటువులెల్లనుఁగూడి నీరుచ
న్మొట్టులఁ దట్టనిల్చియెడ ♦ మేలని చిమ్మనఁ గ్రోవి కేలునన్
బట్టివిసంబు బీర్చి గరు ♦ వంబును దొట్రిలచిమ్మతుంపరల్
బుట్టఁగనూది జల్లిరట ♦ మోములగుబ్బలపై దలిర్పఁగన్. ౧౧౪

చ. సరగున మోముచందుగని ♦ చాయలు కన్నులకిమ్మ జంటపై
బరిపిన మోసమానుచు ♦ బల్మరుమోమును మూమకల్లటన్
విరివిఁగనీయ బూనెనన ♦ వేఁగనులం జెవులంముకంది బి
త్తరముగమూసి యొక్క చెలి ♦ తమ్మికొలంకున మున్గెగ్రక్కునన్.

క. జలకంబులోన కొందరు
వెలికిలబడి నీదుచుండ ♦ వీఁకనుఁగాళ్ళన్
బలుమరు లేపఁగవేల్పుల
చెలువలపై కాలుద్రవ్వ ♦ చెలువుం దోచెన్. ౧౧౬

చ. వెలికిల నీటనీదగను ♦ వింతగ గుబ్బలుఁదమ్మిమొగ్గలం
చలరుచు నంచకూటువలు ♦ హాయిదలిర్పగ రాగకల్కి వే
దలకుచు బోరఁగిల్లఁబడ ♦ దారగు కావిరి కొప్పు గాంచి పిం
పలరెదుమ్మబ్బు లంచెడఁగ ♦ నర్మిలిఁబోవిడి బారెనద్దెసల్

సీ. ఏనుఁగు నడయొ ర్త్త ♦ యొగపుతనమ్ముల
తులఁదూఁగు తమ్ములఁ ♦ దునిమివేసె
సంపెఁగి గందియు ♦ నింపొందు కొదుమల
తుమ్మెద బారులఁ ♦ ద్రుళ్ళఁజేసె
దోరంపు జిగిమొగు ♦ ల్తురుముగల్గిన నాతి
రాయంచలను బల్ప ♦ రాకువరచె
మామ మోమోర్ధుక ♦ మక్కువఁ బోనాడి
జక్కవపక్కుల ♦ స్రుక్కఁచేసె

గీ. నిత్తెరంగునఁ దిరుగుచు ♦ బిత్తరముగ
తమ్మికంటులు తేటివి ♦ తంపుకురుల
చెలువమిన్నలు నంచయా ♦ నలునుజక్క
వదుగగుబ్బెతలీది ర ♦ బ్రమ్మ దోవ. ౧౧౮

చ. కలుకులు మోముదమ్ములను ♦ కస్తురిపస్నుఁబూసి నీటిలో
వలఁగడుఁ దోఁగితామరల ♦ బల్మపచేతులఁబట్టి యొడ్డునం
దలరుచునేగుఁ దెంచిరియొ ♦ హూరుఖు సంద్రఘగట్టుకై మునుం
గలిమినెలంత దమ్ములను ♦ కైఁగవఁదాలిచి వచ్చుపోలికన్. ౧౧౯

క. అదిగో లెకమ్మఁ గాడుపు
లోదవినమై మెఱుఁగులీన ♦ నవిదలమిన్నల్
ప్రిదులునవతీవె జొంపపు
చదురున పనిసేయు చలువ ♦ చప్రములోనన్. ౧౨౦

క. ఈరూపున చెలులందఱు
జేరినకుబ్జకును పనులుఁ ♦ జేసెను చేడెల్
తోరంపు తొడవులును జ
ల్తారు చెఱఁగుచీరఁదెచ్చి ♦ తాలిమినంతన్. ౧౨౧

తే. గీ. తపసికన్నెపతేవను ♦ దారుమీరు
నిగ్గుఁకలకాఱు జొబ్బిలు ♦ నీటిచాగి
కప్పుకురిసెడు వితమువొ ♦ గఱునఁ జాలి
తడికురులవెంట జలకము ♦ దవిలిఁజారె. ౧౨౨

తే. గీ. కారుమ్రబ్బును నెగ్గాడు ♦ కారుకురుల
నొక్కచెలివచ్చి తడియొత్తి ♦ చిక్కులెడల
దీసిమల్లియుఁగడినూనె ♦ తిరుఁగఁబెట్టి
తొలుతఁదాల్చిన చంద్రకా ♦ వుల సడల్చి. ౧౨౩

క. జలుతారు చెఱఁగుపసజా
బ్బిల తెల్లనిపట్టుచీరె ♦ పిడికెడు మేరం
గలకొనున బలుకుచ్చి
ళ్లలరఁగమైఁ దాల్పఁజేసి ♦ రతివలమన్నల్. ౧౨౪

తే. గీ. గుబ్బలుల మేటినిబ్బర ♦ మబ్బయనెఁడు
గబ్బిగుబ్బల జంటపై ♦ కారుజిలుఁగు
మొగ్గవనిఁజేసి కెంపులఁ ♦ బొసఁగఁగూర్చు
తైకచెలువారఁ జెలువ బి ♦ తానఁ దొడఁగె. ౧౨౫

సీ. చిన్నిచందురు మామ ♦ చెన్నగు మోమున
చేర్చుకక్కఁ బొట్టొగి ♦ చిందులాడ
నెమ్మది చెవులకు ♦ కమ్మపౌఁజులనిగ్గు
చెక్కుటద్దంబుల ♦ చెమ్మఁగిలఁగ
నక్కున రతనాలుఁ ♦ జెక్కిన పతకముల్
వరఁగలించెడు బన్న ♦ సరులుగదుర
తెలివాయ మొకమునుఁ ♦ దెగడు మొల్నడుమున
బిల్లల మొలకట్టు ♦ బిగువుమెరయ

గీ. తళుకు చేకట్లు సందిటి ♦ తాయెతులును
కేలుదమ్ముల డాల్మిగ ♦ రాలముద్దు
టుంగరంబులు బెదివేళ్ళ ♦ నొప్పు కాళ్ళ
గజ్జెలందెలు మట్టెలు ♦ గల్లుమనఁగ. ౧౨౬

తే. గీ. తొమ్మిదివితంబులును గల్గి ♦ తోరమైన
రవలఁ గూరిచి పనిసేయ ♦ రంగులెసఁగు
ముక్కరబులాకి నత్తును ♦ మురిపెమునను
నూవుఁబూఁబోలు ముక్కున ♦ తేవఁబెట్టి. ౧౨౭

క. ఈసారున నాకుబ్జకు
క్రై సేసి యొయ్యారులట్టి ♦ కారున తామ
ట్లానూటిఁ జెలఁగివారల
బోనములుఁ దెసలఁబర్వ ♦ పొలతుఁలు పెలుచన్. ౧౨౮

ఉ. చీటికిమాటికి న్వలపు ♦ చెమ్మగిలందగు గాలివీవ పెం
దోఁటకురాళమందు వసఁ ♦ దొంత్రిల మేటికలున్న గద్దెపై
చీటక మొప్పగ న్రవలఁ జెక్కిన ♦ వన్నె వసిండిసింగవుం
బీటకుదిర్చి పై నిసరవింగడు ♦ గుబ్జపడంతి కూర్చొనెన్. ౧౨౯

క. మలపగతురాణి వేల్పుల
కలుకులుఁ గూర్చున్న కొలువు ♦ గమనికకుబ్జన్
గొలచియు గూర్చొనిరచ్చట
దలిరాకుం బోఁడులెల్ల ♦ దనుకులుఁ దొలఁగన్. ౧౩౦

మ. పిదపన్ గుబ్జపడంతి నివ్వెఱఁగునన్ ♦ బెంపొందు చీకాఁకు నె
ద్దఁదలిర్పం గన్న నవిల్తుడార్చుచును కో ♦ లంగూర్చ మంద్రాడమున్
గుదురై మేనొప్పను కాడ దూపటిలి ♦ స్రుక్కం జెందియు న్బెట్టునుం
వదులంగన్నులవెంట నీర్వరదలై ♦ వారంగనొక్కమ్మడిన్. ౧౩౧

క. ఇరుగడలనున్న సోబతు
గరితలగను రెప్పలార్ప ♦ కనుగన్గొని యీ
విరిహాదనుఁ దోఁటలోఁ ద్రి
మ్మరఁగను వెఱపేఁకిబుట్టె ♦ మఱి నేమగునో. ౧౩౨

క. వలనాటుకొనెనుఁ గడునా
వలనా యాకాఁకనీరు ♦ వామినియీకన్
గలనా నాచేరువనుం
గలనాఁతుక మానికములుఁ ♦ గావరెనన్నుఁగ. ౧౩౩

క. అని తియ్యనిమాటాడన్
గనుసేస్తపు చెలులలోనఁ ♦ గన్నాకగువ
ద్మని నాఁబేరటిచేడియ
వినియూరకయున్న బిలిచి ♦ వివరించె నొగిన్. ౧౩౪

క. తలఁపున కలవరమొల్లం
దులదూఁగెను వెన్నపాల ♦ దొంగకు నాపై
చెలిమిఁ గలుఁగఁజేసియు నా
యిలుఁ జేరందోడితెమ్మ ♦ యేననుమాటల్. ౧౩౫

క. వినుమావిని వైళముగన్
జనుమాజని యల్లవాని ♦ సరిసంగడమున్
గనుమాగని నావేంద్రము
లనుమాయని తోడితెమ్మ ♦ యంకముఁ దొలఁగన్. ౧౩౬.

చ. అని చెలియింక కొన్నిటి రొయి ♦ యారికిఁ జెప్పిసవీనులారఁగా
విని తనబుద్దిలోన బలు ♦ వింతలు సంతసముల్లసిల్లఁగా
దనవినినేయు మాటలవి ♦ తంబునకుం జిరునవ్వు చెక్కు జం
టను హావళింప చక్కెరకు ♦ తావగుమాటలుఁ బల్కెవేడుకన్.

శా. అక్కావిన్ గను రెప్పపాటుఁ దరిలో ♦ నైబోపనుల్గాదెనీ
వికాకఁ గల్గొను టేల నమ్మమది ♦ నిష్ఠేనేగి నీచైదముల్
నిక్కంబెంతటఁదీగ్తు నమ్మికలతో ♦ నీయిల్లు చేరంగఁబో
దక్కింతుర్ గతివేల్పునీకు ననవి ♦ ల్దారింగ వాళింపుచున్. ౧౩౮

క. అక్కరో యాతనిరవలం
జెక్కినమంచమున పూలఁ ♦ జేరుపఁదగు నీ
ప్రక్కపరుండఁగ బెట్టిన
చక్కెరవిలుతుండు ని ♦ న్గొసరి బానిసెయా. ౧౩౯

క. ననతీవెఁ బోఁడిహూ వై
పనియూరడిలంగ బలికి ♦ హాళియెసంగన్
దనుఁబోవ కట్టడంగొని
జనె గరుటామంతు రాతు ♦ చక్కనితలకున్. ౧౪౦

ఉ. నాఁపిసి నేలతేఁకురపు ♦ నాస్మది తామరవిప్పనిట్లనెన్
తీపమెఱుంగుఁ బోఁడిజన ♦ దేవెరి యేమననుండెనోయిలున్
బోవఁగఁదల్చెనో యటకుఁ ♦ బోయిన చేడియవచ్చుదాఁకనా
పూవులఁ దోఁటలోపలకు ♦ బూనెనొకన్నయమీఁది బాళిచే.

క. ఆకతలవితము లెల్లను
జోకలుఁ జెలువారఁజెవుల ♦ జొరఁగనునాకుం
వీఁకఁగొని తేటతెల్లమి
వాకుల వివరింపుమయ్య ♦ వదలనిరాణన్ ౧౪౨

సుగంధివృత్తము

కారునీటి చాగిమంచు ♦ కార్వారంగుచూవరీ
పోరుతిండి మిత్తిగొంగ ♦ ప్రొద్దుచూలిబమ్మలున్
నీరువామిఁజేరి కేలు ♦ నెత్తిఁజేర్చి మ్రొక్కఁగా
గారవించి ప్రోచుమేటి ♦ గట్టుఁదాల్పువేలుపా. ౧౪౩

మ. కుతిసీవీణము జిల్గురింగులనిగల్ ♦ గోరాడమాతాబి సా
ల్వతమింగప్పి పులుంగుజేని బుజలన్ ♦ లావొప్పగూర్చుండితే
క తెగన్ గావఁగముజ్జగంబులు వెలుం ♦ గన్నారి గావించు మే
ల్రతనాల్గూర్చిన వేల్పుగొండ నెలవై ♦ రాణించు కార్వేలుపా.

(గద్య.)

ఇది శ్రీమద్రమాంగనాంగ మందారలతోత్తుంగ స్త న స్తబకస్థిత
శృంగార భృంగాయమానలక్ష్మీ నృసింహకృపాలబ్ధ వాగ్వి
భవ భగవద్భాగవతార్చనాతత్పర చతుర్విధ కవితా
పరిబంధ నిర్మాణచాతుర్యధురీణ ఆంధ్రభాషా
ప్రవీణ హారితసగోత్ర పవిత్ర రంగాచార్య
పుత్ర నల్లంతిఘుల్ చక్రవర్తుల ఠంమ్యాల
లక్ష్మీనృసింహార్య కవినాథ ప్రణీతం
బైన అచ్చతెనుఁగు కుబ్జాకృష్ణ
విలాసంబను సింగార కబ్బం
బునందు ద్వితీయా
శ్వాసము

శ్రీ

శ్రీమతే రామానుజాయ నమః

( శ్రీలక్ష్మీనృసింహ పరబ్రహ్మణేనమః )

శ్రీ విష్వక్సేనాయనమః॥

# అచ్చతెనుఁగు కుబ్జాకృష్ణవిలాసము

( తృతీయాశ్వాసము )

క. సిరిచాన మేనుతీవను
విరియు చనులపూలగుత్తి ♦ విడిమట్టగుతే
టిరహిన్వేలుపు గొండను
మరిగిన రక్కసులగొంగ ♦ మానిసి సింగా. ౧

వ. ఆలకింపుము. ౨

క. అనితపసి కఱ్ఱిమనుమం
డునుఁ బల్కినపల్కులకు పొ ♦ టుక్కున బుద్ధిం
బొనుకాడెడు హరుసంబున
వినిచిఱునగు చెక్కులొత్త ♦ వినుపించె తగన్. ౩

తే. గీ. అటులఁబద్మిని నాచెలి ♦ యలరువిల్తు
డున్నపట్నముఁ జేరంగ ♦ తెన్నునడచె
నంతగాములఱేడు తా ♦ వింతవెనుక
దెసనుఁగల కొండపైబ్రాలె ♦ తిరముగలిఁగి. ౪

ఉ. ఆ మసఁబోయినాక చలి ♦ యూరేము నన్వలవంతమీరి పెన్
బాములనొందుచుండగ నె ♦ బాసని క్రొన్ననవిల్తు దొడ్డగా
నామనిచందమామ సుర ♦ లచ్చటఁగొల్వఁగ గొల్వునుండిగా
రామున బల్గిమందరకు ♦ గ్రమ్మిన నేమనఁజేసె చెయ్వులన్. ౫

ఉ. చేసినతోడనే వెడలె ♦ చెందవవిందును గాలిఁబూదటిన్
వేససిఁగుల్కనుంచి విరి ♦ విల్లునుగేలను దాల్చి వేటకా
వేసముఁబూని క్రమాకులను ♦ వింతగుమాటును బొంచిపొంచి సం
తోసమెలర్ప గన్గొనెను క్రొ ♦ వను బెగ్గిలులేడికంటిఁదాన్. ౬

క. కనుగొని గోర్వంకల వే
గున కన్పిరియొయ్యారమొప్పఁ ♦ గోగిలగమిజా
ట్టును ముట్టనిలిపి నేనా
మనిచాల్పుగనునిచి వేఁడ్క ♦ మదిఁజిల్కతోగన్. ౭

క. ఉసికొలిపి పికపననవి
ల్లైసఁగఁగ పూవాలుఁగూర్చి ♦ యీరేముకూటుం
సిఁగఁగొని చనులనడుమను
కసిదీరఁగ మలయనేసె ♦ కాతాళముగన్. ౮

వ. ఇట్లేసిన కనలి యురువడించిన నబ్బలగంబును. ౯

చ. కనితలపోసి కొంతవడి ♦ కన్నులరెండిటనుండి వచ్చునీ
ర్చనుగవ కొప్రమందు బడి ♦ జారఁగకుందుచు గువ్వగుత్తికన్
వినుఁడు వెలందులార నన ♦ విల్తుఁడునున్నితూపులేసె క్ర
న్ననపులుకాఁసి పుల్గులుక ♦ నారిలిబల్కులు బల్కె వెండియుఁగా.

ఉ. మ్రోసెను తేటిమొత్తములు ♦ ముజ్జగమందున తేజువెన్నెలం
గాసెను చందురుండు చలి ♦ కమ్మనిపయ్యెదతావిముల్కులన్
వేసెను గండుకోయిలలు ♦ విన్దెసలెల్లను నిండునట్లుగా
కూసెనికేగ తిన్మరుల ♦ కున్మదినోరుతు నేమసేయుదున్. ౧౧

క. అనితనను దెప్పరములం
దనుసేసెను తేటిరాము ♦ తమ్మనుగోర్వం
కనుతలిరు మొపరినినిం
పున సమతంబెట్టఁ దలచి ♦ పొలఁతుక యనియెన్. ౧౨

ఉ. తేటిపలంతులార పువుదేనియ ♦ లంగడుఁదాౘివిౘావి మా
తోటిపసందు మీరఁబలుౘోవలఁ ♦ బోవకనొక్క తీరుమా
మాటము లెంచియుండు డది ♦ మంచిది యిప్పుడులేక పోయినన్
జాజిన ముమ్మఁదిర్చినను సంపెఁగి ♦ గందులమంచు మెప్పగన్. ౧౩

చ. పరితములార మీకనుల ♦ బల్కనుకల్ గిలగొట్టుచుండనన్
సరమలఁబెట్టనేల నరు ♦ సంబున మామిడిమోకగుడ్పి చె
చ్చెర నొకకుత్తుకన్ గలసి ♦ చెల్మిని సేయక వాదులాడగన్
సరిపడ దెట్టివారికిని ♦ చక్కగదిగ్గుడు లేమ లెన్నఁగన్. ౧౪

చ. చదువుల పక్కులార మసఁజ ♦ క్కెర తేసియఁ బాలఁౘోలి బె
ట్టిద మొసలార మీ మెఱవ ♦ డిన్వొసఁజూపుచు నుండనేల నే
నెద బెదురింతయైన గొన ♦ నేగుడు నివ్వెఱనొందనాదులక్
చదురులమంచు నిక్కెదరు ♦ చాలఁగ నేర్పడె మీదు నేర్పులున్.

గీ. కొమ్మగమి నెక్కి దిరిఁగాడి ♦ కొమ్మగముల
సరములనుఁ బెట్టనాయమూ ♦ సరవి నెళవు
జెఱుచువార లటంచు నా ♦ నెఱికిఁదెలిసె
నరయజవ్వాది గందిన ♦ టంచుగనుడి. ౧౬

క. అనియెగ్గాడెడు తోయము
ననుగందపు కనుమయుందు ♦ ననుదిరుపుచు చ
ల్లన కమ్మనగొని పయ్యెర
తనమేనట ౘందుకొనగఁ ♦ దరుముచుఁ బలికెన్. ౧౭

క. మునువేల్పు టొడయుఁడును నే
ర్పున నింతటివాడవనుచు ♦ బోసికనునిన్
దునుకలు మూటిని నాల్గిం
టినిఁ జేయుటవలనఁ జగము ♦ శివిగఁబుంజెన్. ౧౮

తే. గీ. క్రమము జవాదికడిని బు ♦ క్కాముదోఁడి
ముంపుచో నిన్ను నేమన్న ♦ బుద్దిని
సంబు గొనవికగాలిపి ♦ సాసియన్న
కైపుసామితనికమిక ♦ గాలిగిలి. ౧౯

తే. గీ. ఔర మును బొమ్మ నీదు పొం ♦ గారఁజూచి
యొకరికొక్కరుఁ గలువక ♦ నుంకునటుల
మూలకును వేసెఁగావున ♦ ముజ్జగంబు
లలరె లేకున్నముంచెద ♦ రక్కటకట. ౨౦

తే. గీ. అంటగిట్టని వేల్పుతో ♦ నరయనే త్త
మాటవల్లను నిక్కువ ♦ మతనిగొనము
పైరనీకబ్బె నాబలా ♦ వలిపిరికిని
నట్టువనుమాటఁ బోనాడ ♦ నాయమేర. ౨౧

ఉ. చట్టనవీనుల న్వినుము ♦ సారెకు సారెకు కన్నెనందులో
దిట్టరిన న్నెముం బునెము ♦ తీరు లెఱుంగను నేనుఁదట్టినన్
వట్టిదిగాదు నానుడువు ♦ వాలఁగునంచు నటమ్మ నమ్మ నీ
బెట్టిదమేల కాఱులను ♦ బ్రేలెద చయ్యనకమ్మ కర్వలీ. ౨౨

మత్తకోకిలావృత్తము

రాకురాకు మటంచు నిన్నప ♦ రాకుఁ జేయుచు వేడినన్
వీఁకగందపుతావి బూనియు ♦ వీచగానిది బాగె మ
న్నోకుఁ గోరనుఁదీయఁబోపని ♦ గొడ్డలింగొన నెందుకో
సోకుదయ్య మటంచుబల్కెడు ♦ జోలినిక్కువ మయ్యెరా. ౨౩

క. విను నిలుకడ గోరంతై
ననులేకయె దిర్వులాడ ♦ నాయంబోరా
పెనుసుళ్ల మునుఁగుదువు నర
యను కనువడనట్టిబూత ♦ మై పోదువురా. ౨౪

తే. గీ. ఎంత వేడినఁ గాని నీ ♦ కింతయైన
కనికరముఁ గల్గదాయె ని ♦ క్కముగ నీదు
క్రొవ్వనణఁగింతుఁ దెలియునే ♦ కొండవంటి
కటికపుంజనుగవగల్గు ♦ కన్నెకనుర. ౨౫

ఉ. గోరము లందజాలనిది ♦ గోకను స్రుక్కితి నూరకుండుమా
పైర బళీయదల్చకుము ♦ బాములు బాములబెట్టి నిన్నుక
డ్వారమెసంగుగాక చెలు ♦ వారెడు నీవడియొప్పు కారుపా
లౌరసరాసరిన్నెరయు ♦ నారడిఁబెట్టక మిన్నకుండురా. ౨౬

క. అనిఝుటుల నాలిగాలిం
గినుకారఁగ దూటి పైడి ♦ కీల్బొమ్మమసఙ్
గొని మరలఁదిరిగి బుద్ధిని
కనికరమారంగ పొగడ ♦ గాఁ జొచ్చెవెసఙ్. ౨౭

తే. గీ. పాపగమితేని గెలిచియు ♦ పసిడికొండ
కొవ్వారము నీరువామిని ♦ కూలదీయు
నట్టిమగటిమిఁ గలుఁగఁగ ♦ నలరిజగము
నిండువయ్యారతమి బెట్ట ♦ కుండు నన్ను. ౨౮

వ. అంత నమ్మగువ వగ నెగడ నెగులున నిగపునట్టువను బొగడుచున్న
తోయంబున. ౨౯

క. చల్లని తెల్లని వెలుఁగుల
నుల్లసమాడగను కలువ ♦ నొడయుఁడు చదలన్

బల్లిదుఁడై తిరుగుచు వెద
జల్లెడు కాఁకలకు నదలి ♦ నయ్యనబలికెన్. ౩౦

తే. గీ. మున్ను తన వెంకిఁ గూలఁగ ♦ నిన్ను బుట్ట
జేసెఁ జేసెను పోఁబొమ్మ ♦ చెనఁటి నుంచ
తగదనచు చంపకమొ నెల్ల ♦ తరుణమందు
బ్రతికియుండఁగ జేసె ♦ నెప్పటికి నకట. ౩౧

శా. బెట్టేకెత్తఁగ వేల్పుటొజ్జ చెలువన్ ♦ వేఁగూడు దోసంబులు
న్గాట్టేనింగడు దయ్యమంచనక పీ ♦ కన్నెత్తి శేర్మాడుగుల్
దొట్టిల్లం జెలువంబు లూడినలుపెం ♦ బోఁబుట్టి నీ డెందముల్
జట్టా త్రిందగ నేయ మేలగునె చా ♦ ల్చాలిట్టి సిగ్గించుమా. ౩౨

క. పులుఁగులు వేల్పులు నీపా
లుల వెసమొసవంగ తునుక ♦ లుం జేసిన నీ
కలిమి సెడి నీల్గవే మొగా
తొలిఁ జేసిన బాగమున నుఁ ♦ దోడి బ్రతికితివా. ౩౩

తే. గీ. కన్నెమిన్నల నే చెడు ♦ కావలంబు
లంటగిట్టని వేల్పుపై ♦ యూరనిన్ను
జేరి కాల్చిన నలుపయ్యె ♦ చెలఁగి పజలు
మట్టియట్టను మాటలు ♦ వెట్టిఁగదుర. ౩౪

తే. గీ. కొసరుతో బుట్టువింటికిఁ ♦ గోడుఁగూర్చు
నటుల గోడును నా యెద ♦ నంటనేయు
చందమామనుమిప్పుడు ♦ చందమామ
తొగలవెత బాపినటుల నా ♦ తొగలఁ బాపు. ౩౫

సీ. నిక్కమాడదప్పదు ♦ నీ యెదమసిఁగాను
నినునింగి సిగబట్టి ♦ నేలఁజరువ

నిన్నుపక్కలగమి ♦ నెఱినెఱితిని పోను
నీపాలు లింతింత ♦ నిచ్చెతరుఁగ
చవితినిన్గను పజ ♦ సంతుల పాల్గాను
పరఁగవున్నసులందు ♦ పాముగరువ
నీమేనయల్లుని నీటుమై ♦ గాలిపోన్
నిన్గన్న కడ్పుబ్బె ♦ నీరుగాను

గీ. ఓరియొజ్జలరాణికోఁ ♦ జేరిమరుని
పోరుఁదీర్చిన నడిదోస ♦ కారి నిన్ను
నంటకావల మెల్లను ♦ నంటుగాన
నేను తలవంచెదను జూడ ♦ నిన్నుమామ. ౩౬

క. అంచీవరుసున కినుకన్
మించగఁ బోనాఁడితాలి ♦ మింగుండియలో
కొంచెముఁ బూనియు పొగడెద
మంచి నుడువుగమిని నంచు ♦ మడఁతి గునుపుఁగన్. ౩౭

ఉ. ముమ్మొనవాలుదారి తల ♦ బొల్పగు బంగరుమేటి కుళ్ళవై
తంమ్ములగొంగవై కలువదాటుల ♦ పెన్వగ బాపుచుండివిన్
దిమ్మరులున్నబొసనఁగ ♦ దిర్వుచు ముజ్జగముల్వెలుంగు చో
మమ్మతిలంగ గాచియును ♦ మమ్ముల దిమ్మట బెట్టకుండుమా.

క. అనిఁబొగడు చుండుతఱిలో
ననవిల్తుఁడు కేరివింట ♦ ననలల కోరుల్
బెనువడఁగూరిచి చెలియ
కుక్కనకును కను ♦ జూపులలరఁ గొనకొని వేయన్. ౩౮

ఉ. వేసిన వేటుతోడ వెర ♦ వేఁకియొడం గడుబుట్టుచుండ తా
గాసిలి రొక్కచేడె చనుఁ ♦ గట్టులపట్టు నవేఁ బరుండి సె

భాసుర తొల్లి కాటిదొర ♦ పాలిట నీజవ యేడఁ దాగె ని
ట్టీసుల ముద్దరాలివయి ♦ నేయఁగ నాయమయించువిల్తుడా. ౪౦

తే. గీ. నీలకొరులవలపులు ♦ నిలువలేక
బమ్మకతెవేల్పు క్రాఁచు ♦ తిమ్మగలుఁగ
నోటమొద మేన తమతమ ♦ బోటిరతన
ములనుదాల్చిరి మే మెంత ♦ పోటుకాఁడ. ౪౧

చ. దుగినుడు నీదు బెట్టిదపు ♦ క్రోవలుఁ బోకడఁజూచి యోటి నా
లుగవియు పూవులైన యెద ♦ లోబడకన్ గసువంబెసంగఁగా
నెగులు కొనంగఁ జేసితివి ♦ నీకవిగాటపు తూపులిచ్చినన్
జగములఁ గాల్పవే వలపు ♦ సామిసతంబు తలంపుసేసినన్. ౪౨

క. ఓరీ నీవలెబంటులు
లేరో నీవాకడవాక్కా ♦ లేకున్నను విల్
దారిలి యిటు మిడిసిపడక
మేరటరా చెలుల నాయ ♦ మేరా నేచక. ౪౩

ఉ. నెయ్యపుఁదేఁడ నీకు జత ♦ నెవ్వరి పోటరికాఁడు లేడటం
చొయ్యన బెట్టిదంబుఁ గొన ♦ నోర్తురె పెద్దలు నేర్పకైన మేల్
చెయ్యఁగ మంచిదంచు మఱి ♦ జెప్పిరి వెన్నఁడి మాముఁగూడి యీ
కయ్యముఁ జేయవచ్చెదవు ♦ గాయిలుఁ జేరగ బొమ్ము జఱ్రునన్. ౪౪

చ. చిలుకహుమాయి ♦ చక్కెరల సింగిడి తేటులనారి కమ్మపు
వ్వులు ములుకుల్దలంపగను ♦ పూదటి కమ్మనిగాలి సిందు వె
న్నెలదొర వెంబడింపవల ♦ నెయ్యుడ నీయెడగూడి తుల్వలై
కలువరమందఁ జేసిరి వ ♦ కావకలుంగలుగంగ నిత్తరిన్. ౪౫

సీ. అక్కన తెల్లని ♦ యులరు సోగులుఁగావు
సొరది సప్పంబుల ♦ సోగులివిర

తళుకైనమేన గం ♦ దపుపూఁత యిదిగాదు
వలుమారుఁ బూసిన ♦ బసుమమిదిర
కస్తురికుత్తుకఁ ♦ గైసేయు టిదిగాదు
విరివిగ రేకెత్తు ♦ విసముఁగదుర
తనరునొాదలను గే ♦ దఁగిరేకి దియుఁగాఁదు
వరఁగలించెడు నెల ♦ వంక యిదిర

గీ. ఔర నేకన్నెనవి చాల ♦ గోరములను
బెట్టెదవుగాని యౌా బళా ♦ గట్టువిల్తుఁ
డనుచుఁ దెలియుము నీమది ♦ క్రబమెసఁగు
నేతలను నేయఁజెల్లునా ♦ చిలుకరాఁత. ౪౬

శా. వీఁ కన్నెల్దుగనె త్తనీరసమునన్ ♦ విల్గండ్రడలై కూలు చీ
కాఁకౌ గుఱ్ఱము సుద్దులాడినను వే ♦ గ౯ టెక్కెమున్స్రుక్కునా
జోకౌ చూడక్కని చూడ దండులెడయౌా ♦ సాద్దెంబుగా బివ్వనా
రాకయ్యానకు కాలుద్రవ్వఁ గలవా ♦ రాజిల్కపై నెక్కియు౯.

తే. గీ. మూడుకన్నులవానితో ♦ మొనసి గెల్పు
లేని పోటరికాడవు ♦ లేమ లార
డములనొంకఁగ నేయుగ ♦ డాకబంటు
మానసులఁజేయ నీకేటి ♦ మగటిమొరయు. ౪౭

తే. గీ. ఎలమి టెక్కెము సిడెము రెం ♦ డేటఁగలువ
నీదు మావుచికాకంది ♦ నేలఁబుట్టు
గులనువేఁజేర నీకైదు ♦ వులు సతంబు
వడిఁ దొలంగుచుఁ బుడమిపై వాడిఁగూల. ౪౮

తే. గీ. నాదు ముకూర్పునను నీదు ♦ నారివిప్పి
బెదరి వాపోవఁజేసెద ♦ బింకముడుఁగు

నాదుజడఁజూపి నీమోము ♦ నక్కు నీ ద
ణాయఁడగు గాలి విసుఁజేరు ♦ నాచనుఁగన. ౫౦

క. ఎన్నెన్నొ నుడివినను నీ
కున్నన రెద నేలబుట్టు ♦ కుంకు టదేమో
కన్నెనుఁ దిట్టినఁ దప్పదు
వన్నియ నీమేను నీరు ♦ వలె నారోరీ. ౫౧

వ. అని యిట్లు కినుకాఁదూఱి యక్కటికమూని చొక్కుఁ(పు)మాటల వక్కాణింపుచు నిట్లనియె. ౫౨

క. జగముఁ గలిగించు బొమ్మకు
నొగి తమ్ముఁడవయ్యు నల్ల ♦ యొడలిదొరకు మే
లగు కొడుకవయ్యు నీ ము
జ్జగముల వలవందఁజేయు ♦ జాణవుఁగద రా. ౫౩

తే. గీ. అన్నిటుల బొగడినఁ గాని ♦ యంతకంత
కలరి వలపులరాయఁడు ♦ కలువతేఁడు
కాఁకులనుఁ బెట్ట వెఱగంది ♦ కనికరమున
చెంతనుండెడినేస్తపు ♦ చెలికి ననియె. ౫౪

ఉ. వాలుగడాలు ఢాకకును ♦ వాలెము నాదిడు తేటి మూకకున్
వేలుపు బువ్వ కాఁకకును ♦ వీవలిరాకకు సారె రేకకున్
బూలబిడారు జోకకును ♦ పొల్పుఁగు జిల్కల నాకుకూకకెం
తోలలిమించి కాఁక తులఁదూఁగెను నే నెటులోర్తు నే యిటన్.

క. హెచ్చరికఁ గాలి వీచెను
నచ్చలమున మరుఁడు నేచె. ♦ నాకసమున చం
దెచ్చి చెలరేఁగె గాము
చ్చిచ్చొగినిటఁ గూడెనేమి ♦ నేయుదు చెలువా. ౫౬

వ. ఇట్లు మత్కరి వేల్పురూపు తన కనుంగవకుఁ దోఁచి మఱియు చెలువ
కిట్లనియె. ౫౭

క. నిక్క చనుదంటలుబ్బ ప
టక్కున లలితైకపికిలె ♦ తవతవరింగుల్
స్రుక్కనల కొప్పుఁజారెను
గ్రక్కసమున పోకముడి బి ♦ రానను వీడెన్. ౫౮

ఆ. వె అఱచు కల్కియుల్కి ♦ వినఁబల్కె చెలికి తా
తావిపూవులలరు ♦ తీవెయింట
పట్టుపాన్పుపైన ♦ పట్టుదప్పిన కీలు
బొమ్మవగిది వ్రాలె ♦ పోంకముడిగి. ౫౯

ఉ. వ్రాలినతోడనే చెలులు ♦ వారనిప్రేముడి మేరటిల్లఁగా
వూఁసురంటి వీచుచును ♦ పువ్వులు కస్తురి కప్పురంబు మే
ల్గాలిలు జవాదిమైనలంది ♦ క్రన్నన గొంతనుఁ బోనఁజేయు మేల్
నీలిసిగల్ మునన్వలప ♦ నింగడుసేసిన కుబ్జచేడెయున్. ౬౦

క. కనుగవ విప్పుచు నల్గడ
లనుగన్గొని మైవడంక ♦ లంపటమున మో
మున చెమట చెమ్మరింపఁగ
దనసఖులనుఁ జీరి మఱి వి ♦ తాకునుఁ జెందెన్. ౬౧

వ. జెందిన నమ్మలక్కలొక్క చక్కటి కేతెంచి చిక్కుబడియున్న
యక్కొమ్మం జూచి చెక్కుచెదరి యొక్కరొక్క రొక్కరొక్కరి
మొగంబులు జూచుచున్నంత నొక్క టక్కులాడి యక్కలికి
గ్రక్కతిల్ల మొక్కచెడిన తోడిజోటులతో నామాట పాటించు
డని యిట్లనియె. ౬౨

ఆ. వె. అలమటించనేల ♦ యతివలు వినుడి యీ
చెలువ చెలువ మలరు లలరుఁదోఁట

లోఁన ద్రిమ్మరిల్లఁ ♦ గా నింతఁ గల్గెపో
దీని కేమి వితము ♦ తెలియఁగలరో. ౮౩

వ. అనిన నొక్క మచ్చకంటి నెచ్చెలులతో నిట్లనియె. ౮౪

క. ఓసకియలార యడవిపి
సాసి చెలియమేను సోకె ♦ సరికన్నయ్యన్
వేసదివి బొట్టుఁ బెట్టిద
నాఁ సరియన నిచ్చపడిరి ♦ నాతిరతనముల్. ౮౫

వ. ఈతీరునఁ బొట్టుఁబెట్టి తెలివిడిసేసిన లేవకున్న నొక్కచాన జాణ
గాన జాణలగు లతకూనల కందఱి కిట్లనియె. ౮౬

క. వుం డొకటి యున్న మం దొక
టిండాలుగఁ బెట్టినన్న ♦ లేవను నవలా
కుండు వెత రొకటి మన మిట
నిండారఁగఁజేయు టొకటి ♦ నీతకములచే. ౮౭

ఉ. హెగ్గడికత్తె లప్డు వల ♦ హెచ్చిన కుబ్జనుఁ జూచి జంకునన్
దిగ్గనలేచి మంతనము ♦ తెల్పెడికైమఱి లేవ నెత్తుచున్
బిగ్గఁగ కౌఁగిలించి విరి ♦ వింగల చెక్కుల చేత నంటి నీ
యెగ్గతమూడువక్కణము ♦ లేమొయొయూరియొయూర మొప్పఁగ ౮౮.

తే. గీ. తెలుపు దెలిపిన నీవగ ♦ దీకునమ్మ
దలఁచియుండిన దాని చే ♦ తనుఁకు గఁలుఁగు
నమ్మ లోలోన కుముల నా ♦ యమ్మ కొమ్మ
కతనుఁ జెప్పుము వన్నెబం ♦ గారుబొమ్మ. ౮౯

తే. గీ. పసిఁడికిని సరదుఁగలమేయి ♦ వసలుఁ జారె
పసితనంబున కెదలోన వినుకుఁ గదిరె
తొగలవిందును బోలిన ♦ మొగమువాడె
తొగలనొందకఁ జెప్పుమా ♦ తొగలకంటి. ౯౦

సీ. దొండకెమ్మోవి నీ ♦ దండకు చిలుకలు
జేర మేల్చదువులఁ ♦ జెప్పవేల
నలమ్రుబ్బు కీల్గంటు ♦ నమిలి పులుంగుల
జేరి చిందులుద్రొక్క ♦ జెప్పవేల
యసలుపుట్టుఁగుకంటి ♦ వెసతెలిపిట్టల
జీరి మేల్నడకలఁ ♦ జెప్పవేల
చిగురాకుబోడి నె ♦ చ్చెలిమి కోగిలగుంపు
జీరి మేల్సొరములఁ ♦ జెప్పవేల

గీ. విరియఁబారిన పిరజాది ♦ విరుల పొగడ
పొన్నగేదఁగిమల్లియ ♦ మొల్ల జిలుఁగు
గన్నెరులపూల సోగుల ♦ కారుకొరు
మొగుల కీడఁగు కీల్జడ ♦ ముడువవేల. ౬౧

సీ. రంగుమేలిమి మేన ♦ బంగరుసొమ్ములు
బెట్టుక నీ విట ♦ బెదరనేల
చిన్నిమొగంబున ♦ వన్నెకస్తురిఁబొట్టు
దిద్దక నీ విట్లు ♦ త్రిక్కుటేల
కుతుకసారంబున ♦ కుతికెలఁ బడవీనె
సారెలగీటవు ♦ సరమదేల
తియ్యన కమ్మనఁ ♦ దేరిన నుడువుల
మాతోడ నుడువక ♦ మసలనేల

గీ. గందమును వచ్చకప్పుర ♦ మందముగను
చేయు దమ్ముల నక్కున ♦ జేర్పవేల
లేచి పూపొదరిండ్లలో ♦ లేను తొగల
మేలుగా గూడి నడువవి ♦ దేలఁ గోల. ౬౨

ఓరుచు కొమ్మగోడు లెద ♦ నొయ్యన పూవులమాలె లక్కునన్
చేరుచు కొమ్మలో దలఁపు ♦ చెల్వపుచేడెల కెల్లఁ దెల్పెడిన్
దారిచి పూలవిల్తునకు ♦ దక్కువకారులఁ జెప్పి నిల్వఁగా
నేరుపు జాలకున్న విను ♦ నెవ్వగలు న్మది నుండునో చెలీ. ౯౩

ఇటువంటి గుట్టు లున్నను
కటకట మాతోడఁ జెప్ప ♦ కను నీ విపుడే
చ్చటనైన నుండుదానవొ
తటుకున వివరింపవమ్మ ♦ తళుకులబొమ్మా. ౯౪

గీ. అనిన తా విని తలవంచు ♦ కొని యొయారి
కాలు చిటికెనవేల్ గోర ♦ నేల వ్రాయు
చును కనుఁగవను కన్నీరు ♦ చనులదంట
కొప్పరంబులఁ బడఁగ వా ♦ కొనె ముదుంగు. ౯౫

చక్కెరవింటివాని పెలుచ ♦ న్గెలువన్ దగు గట్టుఁ దాల్పరిన్
జొక్కులుమీరునట్టి నుడి ♦ చొప్పులఁ జెప్పి బిరాన వాని నా
చక్కికి వచ్చునట్లుఁ గను ♦ సయ్యన జేసెదనంచు నేగిరా
దక్కెను తుంటవిల్తు బలు ♦ దాడికి గుందితి నెట్టులో చెలీ. ౯౬

గీ. అందలేనట్టి ప్రమానుపం ♦ డందజోపు
మాడ్కి కలుముల పడఁతికి ♦ మగఁ డనంగ
వెలయు ముప్పోకలానినే ♦ విరిలకోరు
కాని పోరున గవయుఁగఁ ♦ బూనుకొంటి. ౯౭

గీ. ఎవరు నాకోర్కి దీర్ప మ ♦ జేఁగగలరు
ఎవరివేడుదు నిచ్చట ♦ నేలికైన
చెలిమి చేడియ యిన్నగు ♦ చెలువ పద్మ
నియుటఁ గలిఁగిన నాకును నెమ్మ పొసఁగు. ౯౮

వ. ఇట్లు నెచ్చెలియలతోఁ గుబ్జ వాగ్నుచున్నంత కలికి గొంసంబులు
గలుఁగు చంద్రముఖి యను మెలఁత యిట్లనియె.

ఉ. సాటివలంతులీ వలపు ♦ సాగిన బెంగను బెట్టు కుందురే
తోఁటను బ్రిమ్మరిల్లుతరి ♦ తొందరలుం బకువారలుందురే
మాటికి మాటికిన్మరుని ♦ మామను పుల్గులఁ గాడ్పుఁ జూచి యా
రాటము జెందమందిడవ ♦ రాకిది గల్గకఁ బోవుటెట్టులన్. ౧౦౦

శా. బోనే యెంతలుఁ దెచ్చుకొంటివిక నా ♦ హా యేమనన్వచ్చు నీ
కీనేలన్ జతయైన జవ్వనులులే ♦ రే వారలీ వింతలో
వైనంబు న్వినవిన్న నవ్వెదరుతే ♦ వన్వేగిరంబుం గొనన్
గానాయంబునుఁ గాదు నూరుకొనుమా ♦ కన్నయ్యతోఁ దెంచెదన్.

ఆ. వె. అనుచు వలపుమీఱు ♦ నతివెకు మేలైన
నుడులు కొన్ని నుడివి ♦ యుడుకు డోలఁగ
జేసి మెలఁగిరంచట ♦ చెలఁగి కన్నయ్యకై
తరలిపోవు నవల ♦ తారుఁదాక. ౧౦౨

వ. నట్లు ముగుదలు వినిపించిన పూదోఁటలోఁ గన్నయ్య వలపులం బడి
దిరుగుచుండె. నచ్చోట దేవకికొడుకు కుబ్జ మువ్వంక లెగయఁ జేసి
కమ్మచ్చు పోసినబంగారు తీఁగమాద్రి నలరారు కన్నెక నెగాదిగ
కన్నుల పండుగుగాకనుం గొనునది మొదలు జగము తండిరండెం
దంబు తామరపాకున జలకంబు లాకునంటక చెదరాడువగ కమ్మ
విలుకాని పువ్వటమ్ములకు సొమ్మసిల్లి యుల్లంబు తల్లడిల్ల నన్న
తోనున్న సకులతోఁ రాచదారిం బోయిపోయి విలుగీముఁదరి
యంజొచ్చి నుగ తాణివింటికై పడి పెద్దదియై బీరముగల మగలకు
దాల్పుటకు బ్రేకయై యలరారుచున్న సింగాణికి యచ్చటిపజలు
వలదువలదనంగ నారిమోపెట్టి ఖణిల్ ఖణిల్ మనునాదు నలుదె
నలఁ జెలరేఁగ రెండుగంట్రికలుఁ గావించె. అత్తుండంబు లన్న దమ్మ

లుచేకొని నచ్చోటి కావరిపజలు వజీరులు గరువించి చుట్టుముట్టిన మట్టుఁబెట్టి రాచకొలువునకు జనుచుండఁ ద్రోవ కువలయాపీత మను నేనుంగును యశోదకుఱ్ఱనిఁ బరిమార్చుటకై నిలువ నయ్యాదిమస్తి గలిగి మావంతునంకియకు నిలిచె నంతకుముందు కనకతప్పెట గుమ్మెటకై ముడి నగరతుడుము మొదలగు చప్పుడులచే మ్రోగు చుండునదియు చాణూరుఁడును ముష్టికుండు నరిష్టుఁడు మొదలు మల్లడించెడుకొలంబుచేతఁ దిండ్రించునదియును కప్పురముపునుఁగు జవ్వాదిమలాక పూనీరుకలిపి దుమారము లేవకుండునట్లు చేసి నదియు బోడిపిరాళ్లు వ్రయ్యలు మిఱ్ఱుపల్లంబులు పుట్టలుగోలె తే కుండునట్లు కోమలికంబుగా నుంచినదియు పడగజెండాలు పువ్వుల మాలెలతో బురణింపనేసినదియు నేలవేలుపుఁలు రాచలు కోమ టులు నాలవకొలంబువారు నన్నికొలంబుల వారితో మ్రోగు చున్న నొంటియడుగు కత్తెరనేలకుం వెన్నుండన్నతో నరుఁగు చుండ రాచమిత్తలు పురికొల్ప మదపుటేనుఁగు బరి కాని యానచే నెదురించిన వెన్నుం డిట్లనియె. ౧౦౩

తే. గీ. ఓరియేనుఁగు గాచెడు ♦ కారుచడుగ
మాదెసకు నేగుదెంచుట ♦ మంచిదటర
మరలఁగాఁజేసి బ్రతుకుము ♦ మరలవేని
తప్పదిక చావునీకు పె ♦ త్తనముచేత. ౧౦౪

చ. అనవిని మావటీఁడు మురు ♦ వారఁగమీఁదికి ద్రోలినం గనుం
గొని మొలపూన్నకాసె నల ♦ కొప్పును బిగ్గఁగఁజేర్చి వెన్నుడున్
గనలుచు తొండమంది నుడి ♦ కారము నొప్పఁపజల్ వినంగనం
దులిమొగ పల్లవన్ బెరికి ♦ తోడ్పడువాడు బలారెయంచనన్. ౧౦౫

వ. ఇట్లు గజ్జేనుఁగునుం బరిమార్చి దాని నిడుదలై తెల్లనై యలరారు రెండుపళ్లను బెరికి చేపట్టి రాముండును కృష్ణుండును మావటిని

బీరముఁగల పజలను రాచవారిదండును మట్టుబెట్టి వచ్చుచుండ తోఁటిరాచ లిరుప్రక్కలం గూరిచుండి పలువితంబుల మాటలాడు చుండనొక్క పెద్దమాచెయుంవలి తళతళమను మాతాబిఁగూర్చిన పట్టుతివాసి యందుపైన జల్లేడదూది చెనుఖు మాయలుదిండ్ల యెత్తుగా మెత్తదలకై నతికించిన దానియందు బసనేసి మంతిరిగమి పుడమిజేడు లొనరించిన తప్పొప్పులెల్లఁ జెప్పి వాటితగిన మంచి చెడ్డలు వినుపించుచుండ నందు ముష్టికుండరిష్టుండు చాణూరుఁడు మొదలగువారున్న యెడ మురువు పరువునేలను కుప్పించి పెనువెల్లి తెరిని మల్లజగంబుల చెండు చెండాడనిలిచిన మిత్తిమిత్తి గొంగల తెరంగున నప్పళింతసేయుచు తాటికి నెత్తువచ్చు గూపులతో నెత్తు రుగ్రక్కగను గవలతో నన్నెల నడ్డపాటులేకుండ పచేరంబుసేయు చున్నవారిం దరిఁజుం జొచ్చి గట్టు గట్టుపోలిక కోల్పులి కోల్పుల మాఁపరి యేనుగు నేనుంగు చందంబున సింగంబు సింగంబుతీరు రెట్ట బలిమగల బలిమికాండ్రఁబట్టి మిట్టిపడుట పట్టుదలయేయవి కేలున కేలుగీలించి కాలుకాళులం జొనిపి పడదిగిచి పేర్చియార్చిన నయ్యె ద్దరు గ్రద్దనపిరుతివక పిడికిటి బొడుపులకున్ జెదరని యెడదగలిఁగి యొరసారించి తెరలక మరల పొరలఁద్రొబ్బిన వెన్నుండు తనయే నుగు తొండంబులబోలు కేలుదంటసాచి మగరాలవలె కటికెతనం బుగలదాయ నొడలి పిడికిట విడువక పొడుచుచు నడుగులం బట్టి నాయంబు దప్పక నడుగిడుచు నడుగులం బట్టి ముమ్మారుఁ ద్రిప్పి నేలపై జరిచిన మోములనుండి నెత్తురుల గ్రక్కుచు జేజెల పట్టుం జేరం జనిరి. నర్తం రోహిణికొడుకు నట్లె యొనర్చిన జగంబులెల్ల గొనియాడ నందుడు మొదలుకొలువువారందఱు కంసుని సరసనఁ గూరుచొని చూచుచుండిరి తరువాత నిదురించి యా కటితో లేచి కొండసారంగంబు పీడిన సింగంబు చందంబున కఱటిపజలను తెగ

టార్చి కన్నయ్య సింగంపుపీటపై మల్లులు తనను కారియబెట్టక నికరంబువదిలి నూచుచున్న కంసునిగాంచి యుబ్బబ్బా యీదుష్ట గీఁడు నా కొఱకు నా తల్లితండ్రుల కారంజేర్చి రాచలచ్చిమి పెను ప్రేఁకను దాల్చుటకై తండిరియగు నుగ్రసేనుని చెరసాలనుంచి తన యిచ్చతీఁనట్లు దిరిఁగెనని దాపుంజేరి బొమిడికంబుపై కేలు దమ్మిఁ జేర్చితిగిచిదలవెంట్రుకలంబట్టి నేలకీడ్చిన వాడంతకు ముందె కన్నయ్య రూపునుగాంచినంత బిత్తివలెదోచి మోము డంబంబుదప్పి తేజులేకనుండెడు సమయ ముట్టినంతనె నసువులవీఁడి వినువీఁడు సుగంబు జూడంబోయె వానికమ్ములును జరాసంధుడు పల్లాకి పజల నైదుకొని కాలయవనుడను తురుక యేతెంచి ముట్టడించిన కయ్యంబున తీసుపాటుగావించి మధురనువదిలి సందరంబులో ద్వారకయను పేరిటితో రాచనగరు గావించి నందు సుగంబున్న భోజకొలంబునకు ఫులియగు నుగ్రసేనునికి మరలి రాచలచ్చిమిని కట్టించె తన తల్లిదండ్రుల చెరవిడిపించి సుగంబుండ నొక్కనాడంతిపురిని మెత్తని సెజ్జపై బరుండి కుబ్జ చేడియ కనుదమ్ములఁ గట్టినట్లైన కన్నయ్య. ౧౦౬

సీ. క్రొల్గంటి మేటి సిం ♦ గారంబు దలపోయు
జవరాలు రూపు న ♦ చ్చముగ నిలుపు
చిలుకలకొల్కి మ ♦ చ్చిగ మాటలో నెన్ను
కన్నియ కోమలి ♦ కము దలంచు
తెలిగంటి వగటు నొ ♦ ద్దికతోడఁ దూఁకొను
కప్పురగంది చ ♦ క్కదనమెంచు
వలఁతి మేన్వాలపుల ♦ వఱుసనుఁ గొనియాడు
సోఁగకన్నుల మది సొక్కుదలఁచి

గీ. మగువ తిన్నని మోము తా ♦ మర మిటార
మునకు మెచ్చును మాటల ♦ పొంతనమున
కెడద సంతోసమందు విం ♦ దేర్పడంగ
లచ్చి మొగడిట్లు తలఁపు త ♦ లంచియుండె. ౧౦౭

క. తొలఁగున్నడబకు లెచ్చె
మెలఁగున్నడు చందిరికను ♦ మేల్ మేలనుచున్
కలగున్మరుని తలంపున
కలగు న్మెన్నడక జేర్చి ♦ యలసట నొందున్. ౧౦౮

వ. చెఱుకువిల్తుండొఱ బెతికి గఱకతిగాక కఱుకు మెఱుఁగు గొరకల కఱఁద దూరనాటినఁ బసచెడి దనయింటి చేరువకుఁ వేరువడక సారువలుఁగల పూఁదోఁటలో సారెసారెకు దిరిగాఁడు మరుని వారువముల పారువముల గొరువంకలతో రాగిల్లు పూవులకోవుల మావుల తీవియలనుఁ జూచి కళవళించుచు నొక రాయబారి నంపుటకు తలంపుసేయు నంతలో కుబ్జవెలందితో యాననొంది యేతెంచిన పద్మిని రాణివాసంబున కాసంతైన కన్నయ్య జాడ లెరుంగక తోడి ప్రోడలకు వీడియంబులొసంగి పొడిఁగల వేకు కల నాడుచు తెరువెఱంగె. ౧౦౯

తే. గీ. అంత పద్మిని నాచెలి ♦ యలరువిల్తు
తండ్రికడ కేగుదెంచి వి ♦ తాకునొందు
చెలువ వక్కాణమంతయుఁ ♦ జెప్పుటకును
కేలుమోడిచి యిట్లు న ♦ గ్గించె బగిది. ౧౧౦

(కందగీత గర్భ చంపకమాలా వృత్తము)

కడు॥ కతివేలుపా। గవురు। కన్నఱ। కొసలగాలిమి త్తన
ల్గడ। దవురా। మసన్మొగులు గచ్చునికొమియి మువ్వకాడప్రే।

మూఁడి। నెఱితో। నెదందలఁతు। ముప్పిరిపోకల తారువాడ పాల్।
కడలి బసా। జగా గొనము। గైకొని బ్రోవుము కోర్కెలూరఁగన్॥

క. కఱివేలుపాగవురుక
న్నఱకానల గాలిమిత్త ♦ నల్గడనవురా
నెఱితో నెదం దలఁతు ము
ప్పఱిపోకల తారువాడ ♦ పాల్కడలి బసా. ౧౧౨

గీ. గవురుకన్నఱ కానల ♦ గాలిమిత్త
మొగులు గచ్చుని కామె యి ♦ ముర్వకాడ
దలఁతు ముప్పిరిపోకల ♦ తారువాడ
గొనము గైకొని బ్రోవుము ♦ కోర్కెలూర. ౧౧౩

(చతుర్విధకందగర్భ ప్రమితాక్షరవృత్తము)
నెలప్రొద్దుకన్నుఁగవ ♦ నిగ్గులమై
కొలమ్రుబ్బుపైరగురి ♦ గొట్టెలమిన్
గలనీరు వామియులు ♦ గల్గు లలీ
నలవేల్పనే గొలుతు ♦ నాకలిమిన్. ౧౧౪

(ఇందు ప్రతిచరణమాదిగా చతుర్విధకందములు జనించు)

గ. ప్ర. కం. నెలప్రొద్దు కన్నుఁగవ ని
గ్గులమై కొలమ్రుబ్బుపైర ♦ గుఱిగొట్టెలమిన్
గలనీరు వామియులు గ
ల్గు లలీనలవేల్పనే గొ ♦ లుతు నాకలిమిన్. ౧౧౫

గ. ద్వి. కం. కొలమ్రుబ్బు పైరగురి గొ
ట్టెలమింగలనీరు వామి ♦ యులుగల్గు లలీ
నలవేల్పనే దలఁతు నా
కలిమిన్నెల ప్రొద్దుకన్నుఁ ♦ గవ నిగ్గులమై. ౧౧౬

౩. తృ. కం. గలనీరు వామియులుగ
ల్గు లలీనలవేల్పనే గో ♦ లుతు నాకలిమిన్
నెలప్రొద్దు కన్నుఁగవ ని
గ్గులమై కొలఁమ్బుబ్బ పైర ♦ గురిగొట్టెలమిఙ్. ౧౧౭

౩. చ. కం. నలవేల్పనే గొలుతు నా
కలిమిన్నెల ప్రొద్దు కన్నుఁ ♦ గవ నిగ్గులమై
కొలఁమ్బుబ్బ పైర గురిగొ
ట్టెలమింగల నీరువామి ♦ యులు గల్గులలీ. ౧౧౮

(చతుర్విధకందం)

౪. ప్ర. కం. వరుసమనిచితివి వెసదే
వరలను రుసిగమిని బ్రోచి ♦ వాడిమి నెసగన్
బెరసుపజజదిపి యెలమిని
విరివిసి నసిబుడమి కిచ్చి ♦ వెలఁగితివి సరిన్. ౧౧౯

౪. ద్వి. కం రుసిగమిని బ్రోచి వాడిమి
నెసఁగన్ బెరసుపజజదిపి ♦ యెలమిని విరివిన్
నసిఁ బుడమి కిచ్చి వెలఁగితి
విసరిన్ వరుస మనిచితివి ♦ వెసదేవరలన్. ౧౨౦

౪. తృ. కం. బెరసు పజజదిపి యెలమిని
విరివిని నసిబుడమి కిచ్చి ♦ వెలఁగితి విసరిన్
వరుసమనిచితివి వెసదే
వరలను రుసిగమిని బ్రోచి వాడిమి నెసఁగన్. ౧౨౧

౪. చ. కం. నసిబుడమి కిచ్చి వెలగితి
విసరిన్ వరుసమనిచితివి ♦ వెసదేవరలన్
రుసిగమిని బ్రోచి వాడిమి
నెసగను బెరసుపజజదిపి ♦ యెలమిని విరివిఙ్. ౧౨౨

(మత్స్యబంధము, భద్రికావృత్తము)

రార కన్నయ మాటిమాటికీ
కోరిఁ జేరితిని మేరగా
గారవించి కొలఁద్రోలఁగా
మేరయారయెద నెంతురా. ౧౨౩

(ఖడ్గబంధం, సుగంధివృత్తము)

ఏటిబోటి మేటిలోన ♦ నిక్కనిక్క చక్కఁగా
గాటమైన నీటిబండు ♦ గట్టుదారి యేలికా
కాటితేఁకుబమ్మఁ గొల్వ ♦ కల్మి నిచ్చి బ్రోవఁగా
గాట మిచ్చు నీటిచాగి ♦ కాహళారంగుమైచొకా. ౧౨౪

(మర్దళబంధము, మావకణవృత్తము)

మేలుగడించుదు సాఁకున్
గ్రాలగ పక్కిమాఱుఱాయిన్
మేలుగ నెక్కి మాసారిన్
చాలగ బ్రోచెదుమా-రా. ౧౨౫

(కూర్మబంధము జలదవృత్తము)

కారడి మేల్ మెఱుంగు మెయి ♦ కన్నయ సిం
గారపు హారొంన్నుకోక పర ♦ గన్నొనుకన్
దారవెదాయల న్మెదుప ♦ దాఉుజగా
మేరలుపాముకన్దపులి ♦ మెల్పుకుకో. ౧౨౬

(కుండలిబంధం, ఉత్పలమాలావృత్తము)

బంగరునక్కుసాలు వలె ♦ వాటు తటుక్కున వెల్గుసామి లె
న్నంగలవారు బత్తిమద ♦ సంతసమై లలితారుచు న్మసన్
రంగ నినుం దలంచిరి స ♦ రాసరి గచ్చగుసున్న చిన్నిటెం
కింగొన బ్రోవుమయ్య గిడి ♦ గిఱ్ఱుకిలార్చిన తేఁకుచేగమై. ౧౨౭

## దండకము

సీరామవేల్పా బయల్జేజెఁలుం బమ్మముక్కంటియుం దుగ్గికుఱ్ఱ-
ల్మొదల్గా జగంబంత నిన్నెన్నఁగాఁజాలరే కాఁరుసిసీతలుం బత్తులున్మె
చ్చఁగా నీయుదెల్లిన్న తొల్బ్రూఁపుమేన్మినులో పిన్నవై చాలఁబ్రాగబ్బ
ముందోఁచు ప్రావేల్పునుం బట్టి వాలారుముక్కంటు కోఁపున్మొందగన్గ్రిమ్మ
యాఁబొమ్మకున్మేలు నోఁడంగ వేసేసితో వేల్పుఁలుం రక్కసుల్గూడి
పాల్వెల్లినింద్రచ్చుచో నీటు తామేటిలో మేటివై కవ్వపుంగుబ్బలిన్వీపు
నం దాల్చి జేజేలబువ్వ న్వెసన్దిసియుస్బంచితో, జాళువాకంటిరాకాసి,
నేలన్వడిన్జుట్టి సంద్రంబులోవైవఁగా జన్నపుంబందవై వాని మూఁరా
ముగుర్తించి మన్నిందొలంగించి నీకోరచే నేలలేనెత్తితో, కుఱ్ఱసింబట్టి
చెడ్పాటుగావింపకంబంబు నన్మదిమై సింగమై, క్రిందు పాల్మాసనింబోలి
బొమందితోల్వేలుపుం బట్టియుం డొక్కనుంజీల్చి రోసంబు పెల్లారఁగా
రాబ మొప్పంగ దేవళ్ళనుంగాచితో, గోఁచిబావండవై మూఁడుపాజల్బ
లిన్వేడి, నీ నేర్పునుంజూపఁగా బొమ్మగ్రుడ్డుంగదున్నిండి మూఁడజ్జలం
జూపితో చేతిగొడ్డంటముయ్యేడుమాఱుల్ సెటిక్రన్నియలంగొట్టి యానె
త్తురుం దండ్రికిన్ బిండలినెవ్రచి, రాయాఁదలల్ గూర్చి జేజేల మెల్చక్కి
కిన్ దంతియుల్గట్టి పెంపందితో, చాలుగాఁ తెలుఁరు న్వెల్గు పేరింటి రాతేనికిం
బుట్టి రాకాసిసింజెండి, జన్నంబునుంగాచి మేల్వాజ్జలంబుట్టు దుబ్బన్గలు
న్నాతిగాఁజేసి యున్నేలచూలిం గదుంబెండ్లియైమించి రాదారిలో కా
వరంగల్గుపాఱున్ గరాళించియున్రొబ్బలునుం జేరి తాసయ్యయానన్వడిన్
లంకలోఁజేర సన్నాసులుం బొమ్మచారుల్ నిరాబారులుంగొల్వఁగా
నాకుపాకన్ దగంగొన్ని నాళ్ళుండి యచ్చోటునుం బాసియుం సీతఁగో
ల్పోయి తోఁబుట్టువుం దోడురా రుష్యమూకంబుకుం జేరి రేకంటుమేపు
ట్టువుంజూచి నెయ్యంబు వాటించి మ్రానిమ్మరుల్గొల్వ సంద్రంబుపై
వంతెనంగట్టి రెండైదు లెక్కన్దలల్గల్గు రాకాసిసిం జంపి వేవానిపై దో

దునుక తేనిగావించి యున్నెలచూలిన్వెసంగూడియుం బువ్వుకంబెక్కి-
దమ్ముల్మందునుం గొల్వగా పీటకై వచ్చి సంతోసమున్ ముమ్మతిల్లంగ
చుట్టుందురా రాయలుం గప్పములొవ్వట్ట, పెంపొందియుం బత్తులంబ్రోచి
తౌ, నల్లవల్వన్ మొలందాల్చియుం బైడిచూలాలిబన్వక దొలంగిం
పరాకాసి పాలక దగంబుట్టు రారాజులం గొంతిమేపుట్టుకల్ బాసటం
గల్గగాగ్రుంచి నేలన్ సతంబెచ్చగాదిగ్గకన్నయ్య వైచాలక్రొల్గంటులం
న్నెలవా చాలవాబ్రోవంగా, నీవు మేల్మేలుగా బుద్ధరూపుంగడుందాల్చి
సర్దాంలొ మేటివై దాయలంబోరు సందారుసంగొల్వంగా రావిమ్రా
లొన్నిసిలోదూటి ప్రావేల్పుయోమూరలం గొప్పంగాదప్పులుం లేని
మేల్నోములునోన్చంగాం జేసి యున్వారిబన్నంబులం బెట్టి మువ్వేటిపే
రింటితో ల్వేల్పులం ద్రుంపగా ద్రెంపంగా జిల్వరాదాల్పుకై బాసటన్
జూపితౌ, తేజిపై నెక్కి యుండా మీరంగ చెన్నంటులౌ తేసులం జీల్చి
నాయంబులం బంటవూంబోడిపై నాల్గుహజ్జల్ వడిన్నిల్పితౌ, నీకడిందై
నచెయ్యుల్ దలంపక సురన్మత్తికై గ్రాలు నిన్నున్మతిన్గొందరున్ వేడ
గున్నేరకన్ దొడ్డుగా బిడ్డలన్గొడ్డులన్, మేడలన్మాడలన్గొడలన్జెడెలన్,
కుఱ్ఱలంబఱ్ఱలం గుఱ్ఱముల్ గల్గు కల్మిల్ తిరంబించు వేసమ్మి ము త్తింగొనం
లేక నేలన్మతింబుట్టి చావొప్పంగా వెండితాబుట్టుచున్ జచ్చుచున్ దుం
తరాతుండుపట్నంబుకున్ నేలకుంపిర్గగా లేక సన్నెఫ్లుజోగుల్ తలంపొ
ప్ప జేజేలుతో ల్వేల్పు వేగంటి చొంగంటి రేకంటి మేపుట్టు వాకోసనా
యందు నీర్వామిరాయుండు మేల్లేటి బాబాయు కాసెద్దడింగాచు విన్దిరి
మ్మరీడున్ మొదల్గల్గువారెల్ల విన్కెంపుజాబిల్లియున్ జక్కటుల్పక్కి
ముల్పుందెలున్గందు పుల్కారులున్విద్దెలు ద్రొబ్బుదులున్మన్కులు న్గబ్బము
ల్గోలె నాబమ్మగ్రుడ్డంత నీవంచు వేగుండి యున్నమ్మి నీతావునుంజూచి
వేతారుచుండంగ మొల్నాటికై మేటివై యుండు కన్నయ్య నిన్నెఫ్డు నీ
చిన్నెలన్దప్పకన్నంచు నాకన్నకున్నీదు చెన్నుందగన్జూపి కావంగదె
లచ్చిఱేడా, జగాపక్కిగోడా జొహారుల్ జొహారుల్జొహారుల్జొహారుల్.

చ. సిరిచెలిమించుగా బొమలు ♦ సింగిడిగా బలులోతు సుద్దులో
యురుములుగాఁ జెలంగి జెలు ♦ వొప్పెడిసల్లని మేనుమ్ర
బ్బుని బరికపుసోనలం గురియ ♦ బల్మరుచేడియవానకోయిలన్
హాఱువుఁగ జేరఁబోవుము జొ ♦ హారులు వేలకొలంది సేసెదన్.

వ. అనిసంబరంబున నక్కఱటివేల్పుం జేవగా నగ్గించి తన దేవెరి సుద్దివినం
జెప్పఁ జిలుకపలుకులకు సరుడుఁగల సుదువుల సిట్లనియె. ౧౩౦

సీ. వలవంతకారగ్గి ♦ వలన బుట్టిసరోజు
వదలిన కెమ్మోవి ♦ పట్టవార
కాటుక నెరయుంగ ♦ కన్గవజలకంబు
కాలువలగుచు చ ♦ న్గవను బాఱ
చెక్కిటఁ జేర్చిన చేదమ్మి ♦ కాఁకచే
మోముదామర నీటు ♦ మునుఁగువడఁగ
పలుమారు ననపల్కుఁ ♦ డలరుతూపులఁ గ్రుమ్మ
కదలనిగుండె చీ ♦ కాఁకుఁగాక

ఆ. వె. సవతిమీఱ మోము ♦ నను చెమ్మటలు వాఱ
తలఁపులోన నిన్నుఁ ♦ దలఁచి తలఁచి
గువ్వగుత్తి కొదవ ♦ కొన్ని మెల్నుడువుల
నిన్నుగూర్చి చెప్పి ♦ సన్నుబంచె. ౧౩౧

సీ. ఇగిరించులే మావి ♦ చిగురులచే సొక్కు
కోయిలఁ జేరునే ♦ కొడిశలకును
మిన్నేటి నీటిలో ♦ మేలుగా దరివెదు
యంచలు చేరునే ♦ వెంచలకును
చందురుమామ మేల్ ♦ చంచరి కనుదిను
యేగునే నెలత్రావుఁ ♦ డివములకును

నీటిఁబుట్టుఁగు కమ్మ ♦ నీరుఁద్రావుచు చొక్కు-
తుమ్మెదలేగునే ♦ తుమకి గమికి

గీ. నీదు బాగైన యడుగుల ♦ నీరుపుట్టు
వులను నీనవ్వు నీపాట ♦ లలరురూపు
లందె నాబుద్ధినిలిచె నా ♦ కన్నులవయి
నాసఁజేరదు నీయందె ♦ నచ్చియుండె. ౧౩౨

తే. గీ. మున్ను కలఁగన్నల ప్రోయాలు ♦ చిన్నిబోర
నిలచి మనవుము నన్నని ♦ నిన్ను వేడి
మరల నీ యంజదమ్ముల ♦ మగునకెలమి
కొసరి యంజలి బుక్కాళ్ళము ♦ గోరెగాదె. ౧౩౩

తే. గీ. వేలుపుల గాచుదేవర ♦ వితను నీవు
నిబ్బరంబున నీకేలు ♦ గబ్బిగుబ్బ
దుగలఁ దలపైని బెట్టినఁ ♦ దొగల బాసి
నేను మనియెదనేల బి ♦ రానరమ్మ. ౧౩౪

క. నినుఁజూచు కనులతో చ
క్కని వెయ్యవియైనఁ గాని ♦ కననోడును గ
న్నన నీకని పెంచిన మే
యిసి నోరులం జేర్పనొల్ల ♦ దెల్లెడనైనన్. ౧౩౫

ఉ. సింగముఁబోలు నెన్నడుము ♦ చెందొవరాయనిమించు మోము మే
లుంగడకంటి చూడ్కుల ♦ లో జగమంతయు నంకె జేయుచున్
బంగరు దుప్పటంబువలె ♦ వాటుగ వేసిహారంగుమీర నా
తుంగనుబడ్డ రూపుకులు ♦ కున్నతిఁ గాంచగ నిచ్చజేసితిన్. ౧౩౬

సీ. మొల్ల మొగ్గలసాటి పెల్లగు పల్చాలు
బలుకెంపు మోవిపై ♦ బరుపకున్న

వెడలుపుగల బోర ♦ విడి గుబ్బలంటగా
నింపుమై వే కౌఁగిలింపకున్న
నీటి పుట్టుఁగుబోలు ♦ నీ కేలుదుగలను
చెల్వైన కౌవ్వునఁ జేర్పకున్న
నిబ్బరికపుచూపులుబ్బఁగ వెల్లనా
నెమ్మోముదమ్మిపై ♦ నిలుపకున్న

గీ. నోర్వఁగాలేను నాయందు ♦ మురువమీర
రమ్మురావేని యిట నీవి ♦ రాళియగ్గి
చేత నీరైన నిన్వేడ్క ♦ జేసి నీదు
నడుగుదమ్ములకడఁ జేరి ♦ యుండఁగోందు. ౧౩౭

వ. అని యిట్లు కొన్ని నుడికారంబులగు పొలుపొందు తియ్యని నుడులచే వాక్రుచ్చి యక్కటికివేల్పుం జూచి వెండియు నప్పద్మిని యిట్లనియె. ౧౩౮

క. తొయ్యలి వలపులు హెచ్చిన
కుయ్యిడుచున్నంత మరుఁడు ♦ కుసిగుంపులుఁగా
తియ్యని విల్లందియుఁ వేఁ
కయ్యానికి కాలుద్రవ్వెఁ ♦ గా కటివేల్పా. ౧౩౯

చ. నరవిఁగ వెన్నెలంగనిన ♦ జక్కవతీఁకుకడిందిమబ్బు పెం
పరసిన తూఁడుతిండిపరి ♦ నక్కట బెబ్బులిఁగన్న లేఁడిమా
దిరి కడి పూలసెజ్జపయి ♦ తీఁగయొలుఁగున కాఁకునొందెనా
విరిహాదనందు దొట్రిలెను ♦ వెచ్చల కాకల నోర్వలేమిచేన్. ౧౪౦

క. దక్కినపుఁ గాలి వీఁవఁగ
పక్కులు వగఁగలుఁగ గూయ ♦ వలదొర నెలలుఁ
స్రుక్కఁగనేసిరి చీమచి
టుక్కనిసన్ నీవటంచు డొంకుచుఁ జూచున్. ౧౪౧

మ. అనలుం బుట్టుగునం బరుండె నెల చె ♦ ల్వారంబో గల్గిక్కడా
ల్పన తెల్మొత్తెపుచాలుమై కళుకు మేల్ ♦ బంగారుతీవేమొ తె
ల్పెసలారెన్ సకలెల్ల దమ్మి మొగమో ♦ యిం దాకగా స్రుక్కె నీ
మనవల్పందిన గాదె పోవడాల వే ♦ మారుం బడెన్గన్నయా. ౧౨౨

క. అని పలాయలుగ నచ్చెలి ను
ద్దినివినగాఁ బలుక నల్లఁ ♦ దేపర యెలమిన్
బెనగొనగ చెలువతో వా
న్నఁగల నుడికారమది ♦ నంబలికె మసన్. ౧౨౩

ఉ. మాపటి ప్రొద్దుగ్రుంకవిను ♦ మా చెలికానినిఁ గూడి నేడు నే
నా పి బిడారుజేరముగ ♦ వారఁగ వచ్చెదనంచు దెల్పుమా
చూపరి పూలవిల్తునకు ♦ స్రుక్కక గట్టితనంబు బూని తా
దూపిలియున్న నద్దమున ♦ తోయ్యలి మేల్రతనమ్ము గద్దనన్.

క. అని పలికి పోవఁబనిచిన
ననఁబోణికయి నొమ్మగిడ్చె ♦ నలమేన్దొరకై
గునపు నగిడి గిల్లిడి గ
ద్దన చెల్మి పడంతియున్న ♦ తావలమునకై. ౧౨౫

ఉ. వన్నె యొయారివచ్చి ♦ చెలువంగని ముందటనున్న తీరులే
కన్న విలాసనొంది చెలి ♦ గొందియు కన్నుల తెప్పవాల్పకే
కన్నియనెల్లఁ జూచి సర ♦ గన్నరసంగల ముద్దుగుమ్మలన్
బెన్నుడి వర్ణించుమని ♦ వేసుఱుఁజేరిన నందబాలకై. ౧౨౬

తే. గీ. వరుస వాగొనిరప్పుడు ♦ వఱఁటిమిన్న
కరయుఁ జిగురాకు బాకువా ♦ డనేడుఁ బూది
పోక నెడలోన నెకనేరి ♦ స్రుక్కి గోడ
గములపాలయి యడిగోలె ♦ కన్నెమిన్న. ౧౨౭

చ. కుడువదు వంటకంబు నెఱి ♦ కొప్పునఁ దావుల పూవుసోఁగల
న్ముడువదు రామతమ్ములటు ♦ మ్రోలనుఁ జేరిన నౌరు సుద్దుల
న్నుడువదు పూఁపుఁబోఁపునకు ♦ నుం జెలిమూకలఁ గూడియాడఁగా
నడువదు గొప్ప యబ్బముఁలో ♦ నచ్చిన నవ్వది కేమి సేతుమో.

ఉ. విప్పదు లోవలం గలుఁగు ♦ వేసట నెమ్మొలకెల్ల చిందులన్
జెప్పదు మోముఁ దమ్మికయిఁ ♦ జేరఁగవచ్చిన తేటి మొత్తము
న్నొప్పదు నీకునుం గొనదు ♦ రోయును కోయిలపౌజుకుం గను
ల్దిప్పదు నల్లమేనుఁగల ♦ దేవర వచ్చెడు త్రోవఁజూచుటల్. ౧౨౯

క. ఈ రమణ నిదురలేకయె
సారెకు నిటురట్టుసేయు ♦ సాగెనుఁ బలుకన్
మారాడదు మముఁజూడదు
పేరిమితో నెపుడునిన్ను ♦ బేర్కొను పడఁతీ. ౧౩౦

క. అని పసఁగఁ జేయు చెలియలు
వినుచు నుడులనాలకించి ♦ పెనుతోయముగాఁ
గనుమారాడక దనపే
రును వినఁబలికినను వీడె ♦ ప్రోయాలు వెఱఁకె. ౧౩౧

తే. గీ. కన్నుఁదమ్ములఁ దెఱచిన ♦ ల్గడలమిన్న
నెల్లఁబరికించి యెడ్డలో ♦ నల్లటంబు
నివ్వటిల్లఁగ నచ్చటి ♦ నేస్తపుఁజెలి
మానికంబునుఁ గనుఁగొని ♦ మాటఁబలికె. ౧౩౨

చ. కటకటనన్ను నిట్లుపల ♦ కాఁకను సందరమందు ముంచినీ
వెటకుమిటారి యేగితివె ♦ యెక్కుగణిక్ మరులుం దొలంగునె
చ్చటఁజొరుదు న్చిరాననను ♦ సారెకు కౌఁగిలి నీయవెన్నఁడె
న్నటి తరివచ్చునమ్మ విన ♦ నాదగుగంగఁ జెలంగనెల్తుకా. ౧౩౩

ఉ. వెన్నుని చెంతనాకుఁగల ♦ విన్నదనంబును విన్నవించితో
క్రన్నన నిన్ను సేయుమనుచుఁగ ♦ న్వాని పల్కక మోన పోతివో
విన్నది కన్నయట్లు వినుపిం ♦ చితొ నీదగు రాయబారమో
యన్నులమిన్నఁ జెప్పఁదగు ♦ నచ్చొటఁగల్గిన వింతయేర్పడన్.

సీ. అని కలివేల్పు పోం ♦ దున కయివెతలకు
పాద్ధైన కుబ్జనాఁ ♦ బడఁతిఁ జూచి
బద్మిని యిట్లనిఁ బలికె ♦ కన్నీరుము
న్నీరుఁగాఁ జేసియు ♦ నిటు కాటు
కనుఁగడుఁగఁగ నేల ♦ కను వేడియూర్పుల
వలన పూపోగులు ♦ వాడె సెజ్జ
బోరలఁగా నేరని ♦ పోడిమి విడనాడి
గబ్బిగుబ్బలఁ బూయు ♦ గందములును

గీ. చెదరిపోడిఁ బ్రాలఁ ♦ జెక్కుటఁ జేయిఁ జేర్చి
మోముఁ దామరవన్నెలు ♦ మొఱకవడక
చెఱఁగు ముసికిడినిట్టూర్పుల ♦ చెల్వు కాని
కొఱకు కుందంగ నేటికే ♦ కొమ్మమిన్న. ౧౩౫

క. అని తానుఁ బోయికన్న
య్యనుఁ గన్గొని ముచ్చటాడి ♦ యానతిఁగొనివ
చ్చిన ముచ్చటంత చెలివా
కొని నెలఁతకుఁ దెలిపెఁ బూస ♦ గూర్చిన మాడ్కిన్. ౧౩౬

వ. అంతమచ్చకంటితో నిచ్చగా కొన్ని ముచ్చటల నచ్చికగా ముచ్చ
టించి మఱియు. ౧౩౭

చ. తెలిసితిఁ గాని నీవలపు ♦ తెమ్మరవీఁవ మగండుకిన్కతో
నలరుల కోరుతేయు చెలు ♦ వారగ కోయిలజిల్క సాకెపె

ల్లలమటఁ నొందగా రొదలు ♦ వాళికసల్పగ సైపలేవునీ
చెలువలఁగూడి మేడకిక ♦ జేరఁగబొమ్ము పరాకువొల్లనో. ౧౩౭

తే. గీ. ఇటుల నేస్తపుచెలిబల్కు ♦ యింతి మిన్న
చెల్మిపడఁతుక చేదమ్మి ♦ చేయుదమ్మి
నిచ్చిపయ్యెట సవరించి ♦ యెలమిమీఱ
నంచనడకల కొయ్యారి ♦ మించనడచి. ౧౩౯

ఉ. మేడకుఁ జేరఁబోయి చెలి ♦ మిన్నలతోఁ గొలువుండు నంతలో
వేడుకకాఁడు నల్లమెయి ♦ వేలుపుకొండొక చేడెఁజేరి తా
వేడిమిఁ గొన్న కుబ్జకును ♦ వేళముగాని దె రేయివత్తు నం
చాడినఁ గోలె నంతిపురి ♦ నాయమ వీడియు మిత్తిమించఁగన్. ౧౪౦

ఆ. వె. వెన్నదొంగ యాన ♦ వినివచ్చి కొలువున్న
చెలువకత్తెఁను బుట్ట ♦ చెలిమిగలుఁగ
వేల్పుఁ బ్రోడఁజెప్పు ♦ వివరము కారును
దెలియఁజేసి యేగె ♦ తెఱవమిన్న. ౧౪౧

వ. ఇట్లుఁ దెలియునంత నావగలాడి వగకాసక్తై, మిగుల వగలఁబొగిలి తనలోన. ౧౪౨

ఆ. వె. ఎపుడుఁ బ్రొద్దుగూకు ♦ నెఱచి మేపరిగొంగ
నెపుడుజూతు వలపు ♦ లెపుడు దీర్చు
నెపుడు చందమామ ♦ యేతెంచునో కద
యనుచు పలువితాల ♦ నరయుచుండె. ౧౪౩

వ. అట్టి తఱియంబున. ౧౪౪

(సూర్యాస్తమయ వర్ణనము)

తే. గీ. వెనుకదెస సీమ మేడపై ♦ వేడ్కమీఱ
రేవెలందుక మెచ్చుతు ♦ రీన పసిఁడి

కుండసేసియు క్రొవ్వపు ♦ కొనలనుంచె
నోయనంగను చీకటి ♦ దాయ వెలిఁగె. ౧౪౫

క. పడమర కెలఁకుపడంతికి
కడువడితటి బోజుగుకాఁడు ♦ తలిరుల కెంపుల్
విడివిడిఁ గూర్చిన బంతిని
తడయకఁబంపెనన కలువ ♦ దాయుఁడుఁ గ్రుంకెన్. ౧౪౬

చ. నంకులు నెత్తవాతె చెలు ♦ వంబులు తామరలందుఁ దీరె పు
ల్గులుగమి చెట్టుజేరె నెల ♦ కూటిపుఁగుంగుల నీడఁదేరె బల్
కంబువలరోకు మీఱె నెల ♦ కల్లులదాటుల నీరులూరె చు
క్కల తెగగేరె కమ్మవిలు ♦ కాడులకోరులనూరె నత్తరిన్. ౧౪౭

ఉ. పేరిమితమ్మితేని వల ♦ పింపగ వెన్దెనయస్వేలంతి సొం
పారినఁ జీరఁదాలిచి యొ ♦ య్యారపుఁ జేటురువారు కెంపులన్
గూర్చుచు సొమ్ముఁబెట్టుకొని ♦ క్రొత్తసిజాజుల కొప్పుబెట్టినో
నారహిమీర నేలయెఱ ♦ నై నెఱసందె వెలింగి జొబ్బిలెన్. ౧౪౮

తే. గీ. తుంటవిల్తుండు బోజుగుల ♦ తుటుముగరువ
మణపనన విల్లునెత్తిన ♦ యలరు బెళుకొ
తేరునకుఁ గట్టుచిలుకల ♦ తేటుముక్కు
నీటుచాయల నగనొప్పె ♦ నీరుకాళ్లు. ౧౪౯

చ. కలువబోజుంగునా తెలిమె ♦ కంబుల రాయఁడు వేడ్కఁ బుట్టుగు
బ్బలిగ వినుండిలేచి తన ♦ వాడివెలుంగగు చేతిగోరులన్
నిలువక చీఁకటేనుఁగును నెత్తినఁ ♦ గొట్టిన క్రెళ్లి రాలుని
గ్గులుగల ముత్తియంబులను ♦ కోపునచుక్కలు వెల్గె తళ్కునన్.

చ. విరిపిడిఁ బాఱి గుబ్బలిగ ♦ విన్నెఱితావులఁ దూఱియుండి బి
త్తరమునుఁగల్గు ప్రొద్దుతురి ♦ తంబున గ్రుంకుడు మెట్టుఁజేరిన

న్వారిపురివెచ్చ గాండ్రకును ♦ గ్రుచ్చులకాసలుఁ బుట్టఁదట్టగా
నిసిలట నిక్కిపిక్కటిలె నేప్పడ ♦ నేరకవ్రంత మిట్టుఁబున్. ౧౫౧

మ. వెలియింత్తైనను లేక ముజ్జగములుం ♦ పెంజీకటుల్గ్రమ్మ న
త్తిలలోకన్ గొమరాండ్రు గిన్నెగలతో ♦ దారాఁకణఁగా పూలసె
జ్జలపై గూడి పరుండ సేసి మసహో ♦ చట్టన్ మిండలం జేరి గ్రం
తిలహోయున్నరు చెయ్యువలన్నెలఁగియుం ♦ తం బో యు రిల్ జేరఁగన్.

సీ. మరుఁడు దెరవరుల ♦ మది కొనలం గాల్ప
కుప్పఁగా సిల్పిన ♦ నిప్పులనఁగ
విటకాండ్రపై దాడి ♦ వెడలెను వెడరాఁయు
గ్రొల్లెనపై హరొన్ను ♦ కుండయునఁగ
వలపుకాండ్రను మొక ♦ ములపైన వేఁటాడ
దెచ్చిన ననసెల్లు ♦ దీమమనఁగ
వలజేఁడు వలఁగల ♦ వారిగాఁ తనుతీఁగి
యలఁ ద్రెంపనెత్తిన ♦ యలరుగుడుసు

గీ. పాలనఁగ యెఱ్ఱదనమయి ♦ పన్నెనుప్పు
వరలి తేజులఁగలదియై ♦ వట్రువయయి
పొడుపుగుబ్బలి కొప్పుపై ♦ బొడిచెసంతు
బాజు లలరిన చందురు ♦ డోజఁగలిగి. ౧౫౩

ఆ. వె. చందమామ యాక ♦ సము నెక్కఁ దెసలను
వెల్లఁదనముఁ గలుఁగు ♦ వెలుఁగు లేరు
పడియె నలువగ్రుడ్డు ♦ పడిగ నిండినకవ్వా
రంబు క్రోవిపస గ ♦ నంబడియెను. ౧౫౪

వ. మఱియు నప్పొడుపుకొండనుండి కొమారుండుఁ బుట్టిన వేఁడుకను నాకసము నొరయు తరఁగలచే మున్మితిల్లు పాలసందరంబు వెల్లి వొడిచి పుడమి కడువడి యొల్లెడల నల్లుకొసియొనన నంతకంతకు

లెక్కలేనివియై యెనిమిదికడల నలుముఁబడి మిన్నేటి సెలయే
రులనుండి పైఁడిమూఁగాలి వలంతికిం దిగ్గురాయుంచల సోఁగుల
మూఁదిగ తగ్గులేని పుటపుటనవిచ్చిన తెల్లఁగలువల ప్రోఁగులుం గల
కేళాకూళులం జెంగటను పొదలాడుచు తెలగామువామి యును
గవియుఁను జొబ్బట యబ్బెసంబునుంబోలె మేడలనాఁపు సుర
తాణి తనంపు గుంద్రని కిటికీలం [illegible] చీఁకటి క్రొక్కారు
తుద యగుటవలన తెల్లు పెంపారి ప్రాఁచెనోయన విరివిఁగల
వెల్లువల నొడ్డులం గ్రాలుచు ననలచాలుల పోలిక నేలపుట్టుఁగుల
తీవియల యాకులం దళతళరువాణంబుల వెలయుచు గొందమునిం
గపు కూనలతీరున క్రొందళ్ళ్రంబులెక్కుచు మనఁజెలంగ జల
కంబునం దేలియాడు వాలుఁగల మేలగు బెళుకులంబోలి సోయ
గంబున నందంబుగల పెన్నిటితరగల చెలువారి యలచందిరిక
మిక్కిలి గరగరగల తెల్లని చెన్నుగలదియై వెన్నెలపులుంగుల
నోట నెరయుచు చంద్రమామసీమలోఁ గల తేటివాయినుండి
నెమరు వేయఁగ జారిన మిక్కిలి మమ్మతిల్లు నురుగుపుంజిక వరుస
నేర్పాటుగల పువ్వుటీరంబులపయిం దిగువులాడుచు కమ్మనితావి
వెదజల్లెడుననుచు మల్లెపూగుత్తుల సంతోసంబు రెట్టింప నిట్టట్టు
తొలుదొల్త కూడికచే నలసి వలపుకాండ్రను సీసడించు పైకూ
టమి నెఱుపుతెఱవలఁ సుగి[illegible]జాలమా స్నరువాణంబుల తెఱం
గునన్ కురంగట కరంగి తొరంగు నె[illegible]కల కట్టడంపు నేల జలజలం
జాఱుచుండు వెల్లఁదనంపుఁటి తళుక్కులం గలసి కూడుకొనుచు
రింగున న్నగసి వినుదారికంగారు నేల కొడుకుగాముపగడంపు
రిక్కలు గోలెగాములు [illegible]క్కలింగంబులని గుటుకు గుటుక్కన
మ్రింగ గడంగుతటి పెద్దగా గుదియుమనుచు వెల్లువ వరుస నీటి
దారకు నింపుగా గుంపులై యాకసంబున కుత్తుకకొలఁది ద్రావి

క్రిక్కిరియున్నాయిం బట్టి యొక్కటి కొక్కటి కందిచ్చుచు
విచ్చలవిడిన మచ్చికలం గలయు వెల్లతావుల నొయ్యారంబును
నాలుమగలు పటికపుఁకోరల నొమ్మనలుంచిన నారికడను కల్లనా
సచే బుచ్చుకొని దాని రిమ్మవలన గలుముకొన్న సంతోసంబు
సంగడింప వినువారి వీనుల కింపగునటుల బాడు నెక్కువతక్కువ
పాటలచేత దబ్బాటునాటల నక్కజంబు పొందించు నాటలచే
వంకరలగు రూపుసేతల నలించు వైనములేని చిరునవ్వులం
జెలంగి మెలంగుచు తెలివంది పదాకు వదిలి మగలుఁజెంది నొకరి
కొకరు ప్రేముడిసేయుచు రతనపుటందియలు మ్రోఁతమ్రోఁయఁగా
పుప్పవు పెద్దకుప్పలకుం బోయి తోటనుండు కమ్మతెమ్మెరలు
వీఁచి, కుతినీపమ్మెదలు దోలంగింపకయున్న జారిపోవ న్నసుపు
పచ్చని సమ్మకాయలనమపునం బొంగారు లేకులుకుగుబ్బ గవలం
దళతళలాడునట్లు గాన్పించు సొగసైనపొడ లుబ్బుకొనం దబ్బిబ్బు
లెడలం దబ్బున కౌగిలించు మెఱుఁగుఁబోడుల కన్గవలకొనల గద
లుచున్న మెఱుంగులు రాణించు సింగారపు సేతలకు సంతసించు
ప్రేముఁడి మగలతో పెనుగులాఁడి వలువితంబుల కూటములన్
గల నేస్తులతో చేరి ముసునిదురంబున సయ్యాటలాడి తారు
చుండు నవ్వును సోయగంబుచే తళతళక్కుమని గ్రాలెడు మగ
రాలదుద్దుల పాపెటఁ బొట్టు చకచకలతో చెలిమిసేయుచు నిట్లు
తగ్గులేని తెల్లని చాయను నించుకొని మెండుగా పండువెన్నెలలు
గాయుచుండ మరుండు కరంబుగా విరికఱుకుటమ్ముల దురమ్ము
సేయ కినుకారదాయమై కమ్మతెమ్మెరలుదాయ నుల్లంబు జల్లు
జల్లుమని తల్లడిల్ల సిద్ధుగనొందక మిగుల మొత్తని జిగురుపాన్పు
నుండి డిగి చెరలాడు పెనుగాలిచే దూలి పూపతీఁగియమాదిరి
సోలుచు కుబ్జకన్నె కరతినంబు సతంబు మంతనంబున తలంపు

సేయు సిరిపెనిమిటియగు కన్నయ్య యొడలి సింగారంబు కన్నులఁ గట్టినట్లైనఁ జూడిలి చూచితని జఱుసలేచి బయలం గౌఁగిలించుచు నది నట్టిదియైన కళవళించుచు నక్కటక్కటా మాల దైవంబు కట్టడియయ్యె నేనేమి సేయుదుననుచు కన్నుంగవనుండి జాఱుచున్న నీరు పెల్లయై యులర గడగడ వడంకుచున్నంతలోన.

ఉ. అప్పుడు నల్లమేనిదొర ♦ యూరట మొందెఁ కుబ్జచెంతకున్
దెప్పునఁబోవఁగాఁ దలఁచి ♦ తీరగుసొమ్ములుఁ దాల్చి మేననీ
టొప్పఁగ యుద్ధవుండనెఁడు ♦ నొక్క నిమిత్తనిఁ గూడిచేడమే
లుప్పరిగంబుత్రోవచెలు ♦ వొందగ నాతఁడుఁదీయుచుండగన్. ౧౪౬

క. చనిచని కట్టెమురంగను
గొనెమరునిం గన్నతండ్రి ♦ కోల్కొను సొరము
ల్దనలారు పినెవిద్దెన్
జిగిరవల వెలుంగుగద్దె ♦ చెలువఁగు మిద్దెన్. ౧౪౭

వ. కనితోఁ గిలికింజనిన నచ్చేడియ యెమరుఁగా నడచి హారుసంబు బుద్దిలో బెనంగొన నక్కటివేల్పునంజదమ్ములపన్నీటి జలకంబు నంగడిగి సన్నని దువ్వాలువచే దడియొత్తి నిద్దాబంగరు రతనాల గద్దియపైఁ గూరుచుండబెట్టి వెంబడించివచ్చిన యుద్ధవుండనెఁడు నేస్తకానికిఁ దగిన పూజలొనరించి దురబండులు మొదలగు మేలోగిరంబుల సాపడంబెట్టి నెచ్చెలులతో నచ్చెలువ యారగించి మరియు, ౧౪౮

క. జవ్వాది కప్పురపుకడి
నివ్వటిలం జెమ్మలందు ♦ నెఱిదివ్వెలతో

మవ్వముఁగల పడుకఁగదిన్
జివ్వన కరివేల్పుతోడఁ ♦ జేరెఁ జెలువయున్. ౧౫౯

వ. ఇట్లు నవ్వుడుకఁగది (ప్రోలకరిగి వెండియు, ౧౬౦

చ. పగడపుఁగోళ్ల మంచమును ♦ బఱ్ఱెటి సీపనిమించు పాన్పుపై
నిగనిగలాడు దోమతెర ♦ నిక్కఁగ చక్కని నిల్వుటద్దము
ల్సొగసగు మెత్తలుఁ ద్వరుల ♦ సూదినిచందువ ముత్తియంపుచే
ర్లుఁగలిగి తేజునొందు నలి ♦ లోఁగిలికిఁ జని చూచిరప్పుడుఁ. ౧౬౧

సీ. మంచిగందపుఁగోర ♦ మరిజాలవల్లిక
వట్టివేళ్లసురంటి ♦ వన్నెగదుర
జవ్వాదివక్కణి ♦ సంపెంగినూనె గిం
డులుఁ బిల్లిగడ్డలు ♦ తళతళమను
సిరిమించు రతనాల ♦ చిలుకల దివ్వెకం
బంబులు క్రపవుఁ ♦ బరణివచ్చి
కస్తురిపెట్టియు ♦ కాళంజి కడిగల
వన్నెఁటిక్రోవియు పసిఁడివీణె

గీ. బలితమగు నేస్గు వలుతోటి ♦ పనిదనర్చు
దువ్వెనక డాని చెంబులు ♦ నివ్వటిలిన
పసుకటిలుఁ జూచి కన్నుల ♦ పండువైన
వచ్చరా మెట్లుఁగలవూల ♦ పాన్పుఁ జేరి. ౧౬౨

శా. దయ్యంబాఁకఁజివేల్పు కుబ్జమెదనే ♦ దందీర కేల్దమ్మితో
నొయ్యారంబున కౌఁగిలించి తమితో ♦ నోజన్నునుం బల్కులన్

వెయ్యార్లాడుచు సోబియంబు గులుఁక ♦ న్వేఁడి చుయ్యవిల్దారిమేల్
కయ్యంబున్వివరింప మెచ్చుకొనియె ♦ న్గాదారి మాఁదారిలోన్.

క. పొక్కిలిచన్నవ కుత్తుక
చెక్కిలికెమ్మోవి కనులఁ ♦ జెల్వపుమోమున్
నిక్కువముగ ముద్దులుఁగొని
చక్కగ తమయిచ్చనుగముఁ ♦ జరిపెను తలలో. ౧౬౪

చ. సరివయికూటమిం జెలువ ♦ సల్పుచునుండఁగ వింతవేలుపుం
దెరవసియూడె చుక్కలాగి ♦ తిన్ననవీడ్వడి చిక్కులొందె నం
బరమున గట్టులున్వడికె ♦ బల్మరుచందురుఁగప్పె మబ్బుల
చ్చెరువుగనీరుబొట్లువడి ♦ సెన్మతిమించులుమించెనాడుచున్. ౧౬౫

తే. గీ. ఇటుల పలువితాల ♦ హెచ్చుగ వలపుల
కలయికలనుఁ దేలి ♦ కలికికతిచు
మేనివేల్పుతోడ ♦ మెత్తని నడువుల
చెంగనాలుదాను ♦ జేసిపలికె. ౧౬౬

తే. గీ. నీదుచిట్టంటువుల చేత ♦ నీదుమేని
వలపులకు నాదుడెందంబు ♦ వరగలించె
నన్నికోరికలీయ క ♦ న్నయ్య తగును
వేరువేలుపు లిట్లుగా ♦ వింపఁగలరె. ౧౬౭

మ. లలియా నీయొడలిం దలంచి సిరివా ♦ లాయంబు నిన్వేడు చెం
దులకో నే నియమసంబు నిన్నువిడువన్ ♦ తోరంపు పూవిల్తు విం
దులలోనిండిన వేడ్కఁజూపి వలపు ♦ ల్దోఁయంగ నీకల్మికిన్
దులలేదే వివరింపగా నలనియో ♦ వోడ్పోడ నీసత్తువన్. ౧౬౮

తే. గీ. కానవేఁ గోరుకోర్కులఁ ♦ గలుఁగఁ జేసి
మనువుమని వేడుకొనెనన ♦ మారుపాటు
నొందియడిగిన కుబ్జను ♦ డెందమందు
కఱ్ఱిమనుమఁడు రసికి న ♦ క్కజముఁగననె. ౧౬౯

ఆ. వె. పోరతిండి తపసి ♦ మొదలుగాగల రసు
లెదనుఁదలఁచి చూడ ♦ కుదురులేని
వేల్పు నెట్లుగోరె ♦ వెలఁదుక విరివిల్తు
పోరఁగవయు నట్టు ♦ లోరుసిలలి. ౧౭౦

క. దొరకఁడు సిరికౌఁగిటిలో
దొరకండలఁ జోగికలువ ♦ దొరలకు నెపుడున్
దొరకఁడు వేల్పులక్కైనను
దొరికెన్వలరాయు తండ్రి ♦ తొయ్యలికి నొగిన్ ౧౭౧

క. తొలిచదువుల కందసియా
తొలిమాససి జేజెజేజె ♦ దొరకిన యంతన్
దెలివిఁగల ముగితిఁగోరక
నలరాచ పనిన్మెలంగ ♦ వలెనని గోరెన్. ౧౭౨

ఆ. వె. పిల్లతనములోన ♦ పెంచిన తల్లిచే
కట్లుబడిన యట్లు ♦ కనికరమున
కేమకౌఁగిలింత ♦ లోమిన్నయైఁ జిక్కె
నేమిపునెమొ తొల్లి ♦ నోములేనొ. ౧౭౩

ఆ. వె. ముజ్జగంబులేలు ♦ ముప్పొకలానిని
కోరుకున్న చెలికి ♦ కోర్కెలిచ్చి

గాచుకొనెనో లేక ♦ కసటుననుంచెనో
తెలియఁబలుకు మనిసఁ ♦ దిరిగియడిగె. ౧౭౪

ఉ. నీ వనుమాటలన్నియును నిక్కము ♦ బత్తులబత్తి నెడ్డలో
గావఁగ నీవెయుంచనెదు ♦ కర్నమునిచ్చిన నంతలోవలన్
జోవకయుంతునే యుతని ♦ బుద్ధికిఁగల్గిన కోర్కెలీయకే
దేవరయుండు నేమనకు ♦ తెల్లముగావల వేల్పు చెయ్దముల్. ౧౭౫

ఆ. వె. ఔరవాని చెట్ట ♦ సమరఁగఁ జట్టిన
గొల్లకన్నెకలునుఁ ♦ గొనిరి మఁగిడి
యతఁడు కేలబట్టి ♦ సతముఁ బ్రోచెను వారి
కరయు కలుసమున్న ♦ నలసుఁగలడె. ౧౭౬

ఆ. వె. చుట్టమయ్యెఁగాని ♦ నూడు చేతనుగాని
కలఁతనైనఁగాని ♦ కలసిఁగాని
బగితినైనఁగాని ♦ బల్మారువానితో
పొందుసేయఁగలుఁగు ♦ ముంచు మఁగితి. ౧౭౭

క. మునుకలపమియ్యా తనుదా
ల్చిన ప్రేముడిపెను కులాడ ♦ చినిమగపనిలో
తనిసననుండు మటంచని
వినిపించిన సంతసించి ♦ వెన్నుడు వేడ్కన్. ౧౭౮

ఉ. కోరినకోర్కె లిత్తునని ♦ కుబ్జకు వెన్నుఁడు నిండువేడ్కపెం
పారఁగ బల్సుగంబులను ♦ హాళిసెలంగఁగ గబ్బిగుబ్బలన్
బోరున నంటకౌఁగిలిడి ♦ పూవిలుకాని దురంబునైనయున్
మేరలచాలఁ దెల్పి చెలి ♦ మిన్ననఁగూడి పరుండె నంతటన్. ౧౭౯

చ. కలువలు మోముమూసె కడ ♦ గండ్లకుతావగు చందమామపు
ల్గులమదిరోసె, జక్కవల ♦ గోడులఁబోవిడి గ్రేణిసేసె చు
క్కలగమిమాసె, తామరలు ♦ క్రన్నఱఁబాసె, బిరానకోడిగుం
పుఁజుఁ దమిఁగూసె పక్కులట ♦ పోఁకిమి చెట్లనుఁబాసె నంతటన్.

మ. కులుకున్నిద్దపు చెక్కులన్మొనయు ♦ నొక్కుల్ వేసలిన్రాచిత
మ్ముల్మలముల్తాపుకిలించి బోకముదులం ♦ బొంకంబుగా గట్టిని
చ్చలు పొంపొందఁగ ముంగురుల్నిమిరియు ♦ చ్చన్లంకియుం గోరన
త్తలబీతిన్వరి పాన్పులండిగిరి తేం ♦ డ్లంచాలులేయుంచోగిన్. ౧౮౨

తే. గీ. పాయమును గల్గుకొమ్మమే ♦ ల్రాయుని మది
మెచ్చరే రాజువినుచెలి ♦ మిన్నముదుక
డనుచు గ్రిందుగ బడద్రొబ్బి ♦ నట్లుమామ
వ్రాలెపడమటి కొండపై ♦ బాజులెడలి. ౧౮౩

క. గందపు మలనెత్తమ్మల
కందువమేల్తీవముండ్ల ♦ కడివిరిపాన్పున్
జెంది నుగించిన చెంచుల
యందపుచన్గవ జవాది ♦ యంది సురలోగిన్. ౧౮౪

క. తారాడుచుండ పజలను
కూరుకు విడనాడి మేలు ♦ కొనుటకు తానే
కోరికలేపెడు వాడన
తూరుపుఁదెస వేఁగుజుక్క ♦ తురుతునఁ బొడిచెన్. ౧౮౫

తే. గీ. బమ్మచారులు మొదలైన ♦ బాపలెల్ల
మేలుకాంచి నతంబును ♦ మెలఁగదగిన

నేతలను తానమాడియు ♦ నేమములర
నందెగిడిగిళ్లు సలిపిరి ♦ సరిఁగబగితి. ౧౫౫

తే. గీ. చెలియకుబ్జను కన్నయ్య ♦ చేరిమరుని
రాతులనుదెల్పి నిమురించె ♦ రానఁజెలఁగ
మేఁకొలుపఁగఁ దగునని ♦ మించివచ్చి
కొక్కొరకొయంచు కోళ్లటఁ ♦ కూసె పెలుచ. ౧౫౬

ఆ. వె. వినుతకొడుకుఁ గలఁగ ♦ వెలసిన యరదము
తోడసిరివెలుంగ ♦ తొడరు బాయ
నందితూర్పుకొండ ♦ నలరె ముప్పొకల
తారుచున్న వేల్పు ♦ తళుకులెసఁగ. ౧౫౭

ఆ. వె. ప్రొద్దుఁబొడువ తమ్మి ♦ పొక్కిలి మేల్కొని
తానమాడుపనుల ♦ తమకమునను
దీర్చి సుగముగదుర ♦ తిరుగుచు లేకల
గమినిఁ బ్రోచుచుండె ♦ గారవమున. ౧౫౮

చ. కుమరితయైన కుబ్జయెదఁ ♦ గోరినయట్టుల వెన్నఁదొంగ వ
చ్చి మరులుమాన్పి యింటఁబసఁ ♦ జేసినకోమలు డెంతొపెద్దవే
డ్కమది జెలంగ బత్తిమెయి ♦ కారును గద్దుచు సంతసించియుం
డె మరుని గన్నతండిరి క ♦ డిందగు పేరులనెంచి నెమ్మిగన్. ౧౫౯

మ. ననకుండు న్మొదలైన జోగులెదలో ♦ సంతోసముంజెంది చూ
చినఁ గానంబడనట్టి వేల్పునకుఁ దా ♦ చేదమ్మిలం గల్గుచ
క్కని గందంబుల నిచ్చినందులకు వే ♦ గన్వచ్చి మన్నించె క్రొ
న్ననవిల్దారిగలంచి నెల్తుకనురా ♦ నం గొన్నినాళ్ళుండియున్. ౧౬౦

చ. ఇటువలె కుబ్జవెన్ననకు ♦ నేత్తెఁబానిసె చెయ్వులెల్లయూ
రటఁగొనకే యొనర్చుచుత ♦ రల్పగ సత్తువలేని బాగముల్

బటువుగనొంది పాటలర ♦ వాళులు హెచ్చఁగ సెజ్జగీములో
చిటిపొటిమాట లన్మొగని ♦ చిక్కనిరంతులఁ జిక్కియుండఁగన్.

క. ఏ వేసట లేకుండఁగ
పూవిల్తుని పోరులోనఁ ♦ బూవిల్తుసకున్
బూవిల్తుఁడైన కన్నయ
తో వేఁకనుండె కొడుకు ♦ తొరలుట కొరకై. ౧౯౨

సీ. కన్నయ్యనిబ్బరి ♦ కప్పుఁజూపులో కుబ్జ
పడఁతికి దనయొక్క ♦ పాలువలన
మంచికారున నెల ♦ మసలెనుగొంతికి
మోమున తెలుపెక్కె ♦ ముదుతవిప్పె
బొజ్జను తడఁబడె ♦ బుడిబుడి నడుకలు
కోర్కులు మెండయ్యె ♦ కులుకులెడలె
బోనముపై యిచ్చ ♦ బొత్తిఁగ లేదయ్యె
చిట్టుముల్బలిసెను ♦ చిట్టుకముఁగ

గీ. వంగడము నిల్పుటకు నయి ♦ వరలుచున్న
కొమరితనుఁ జూచి కమలియు ♦ కోమలుండు
సంతసంబును సంద్రము ♦ నొంతొనోల
లాడిరి నెలంతవేవిళ్ల ♦ తోడ మెలఁగె. ౧౯౩

వ. ఇట్లు తొమ్మిది నెలలు జరుగునంత నొక్కసోబన మూరుతమ్మున గాములు తమతమ సొంతపుతావులను మూడానువదనకొండ వతానకంబుల కొందరుండ నొక్కకొమారుండుఁ గలిగె నతనికి పెద్దల నొడబాటుచే నువశ్లోకుండను పేరుతో నలరారె వాడుఁ దన తండిరియైన కన్నయ్య యడుగుఁదమ్ములఁ గొలుచుచు నా ర్వేరపురుసిచందురునకుఁ జట్టై బానిసముఁ గావించుచు మిక్కిలి

యక్కజంబుగాఁ దెలియందగిన తెలివినిఁ దెలిసి యతం డాఁడు వారిని నాలవకొలంబువారిని బానిసె మొదలగు పజలకుఁ జక్కఁ జేయఁదగినదియై మిక్కిలి తలంచినంతనే ముగిలిం గలుఁగనేయు నట్టి (సాత్వతతంత్రంబను వైష్ణవస్మృతి) యనెడు పొత్తముఁగలి గించె. నది మొదలు నేటివరకు కన్నయ్య బగిలిఁగలవారికి విడువ రాని పాడియై నలరారె. కావున నీ కతరతనము నేరికై ననుడివిన నుడువగవినిన చెప్పించిన బాగెముఁగలవారికి వెన్నుండున్న మెల్నాడు గలుగును. ౧౯౪

ఆ. వె. అనుచు శుకుడుకఱ్ఱి ♦ మనుమనికిని కుబ్జ
కతను నునువులైన ♦ కమ్మనైన
నుడువులదరఁజెప్పె ♦ కడు పరిక్షింత్తుండు
చెవులు చవులునొంద చెలఁగి దెలిసె. ౧౯౫

క. సోబనములు నరసింగా
సోబనములు వేల్పుగొండ ♦ సుద్దిగలబసా
సోబనము లచ్చితేడా
సోబనములు వేల్పుపెద్ద ♦ చూలిపొగడ్తా. ౧౯౬

చ. అడుగులజాలుకుందనపు ♦ టందపుసాలుకతింది ముత్తికిం
బొడవగుప్రోలుతమ్మినెల ♦ వుంగలనెత్తుకయాలుఁబత్తులం
గడువడిఁబ్రోచు కేలుబరి ♦ గండడగించెడు చుట్టువాలుపై
బెడగుల ప్రమబ్బుడాలు గల ♦ ప్రెగ్గడరక్కసిమాత్తి సింగమా. ౧౯౭

(తోటక వృత్తము)

తొగకంటువు కం ♦ దుడు దేవరలు
న్బొగడ నరితనం ♦ బుల తోఁణిమనం
దగువేలువు గొం ♦ డను తానకమై
మిగుల న్వొలిఁజిమ్మ ♦ న మేల్బిరుదా. ౧౯౮

(౧౯౬.౯ విక్రమార్క-శకం)

క. కననవమణ్ణ వశశిసం
ఖ్యనిగుడఁగల విక్రమార్క ♦ హాయనమున సా
గెనుకీలకమాఖ సితచతు
ర్థిఁ నినీకవితను ముగించి ♦ తిని మెచ్చ బుధుల్. ౧౯౯

(గద్యం)

ఇది శ్రీమద్రమాంగనాంగ మందారలతోత్తుంగ స్త న స్తబకస్థిత
శృంగార భృంగాయమానలక్ష్మీ నృసింహాకృపాలబ్ధ వాగ్వి
భవ భగవద్భాగవతార్చనాతత్పర చతుర్విధ కవితా
పరిబంధ నిర్మాణచాతుర్యధురీణ ఆంధ్రభాషా
ప్రవీణ హారితసగోత్ర పవిత్ర రంగాచార్య
పుత్ర నల్లంతిఘల్ చక్రవర్తుల రంయ్యాల
లక్ష్మీనృసింహార్య కవినాధ ప్రణీతంబైన
అచ్చ తెనుఁగు కుబ్జాకృష్ణవిలాసం
బను సింగారకబ్బంబు నందు
తృతీయాశ్వాసము సర్వం
సంపూర్ణం శ్రీకృష్ణ।
పరబ్రహ్మణేనమః
శ్రీమతేరా
మానుజా
యన
మః
శ్రీ